బహిరంగ చర్చకు సిద్ధమా?

- విశాఖ ఉక్కుపై మాధవ్‌కు సిహెచ్ నర్సింగరావు సవాల్

2

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 138 | విజయవాడ, సోమవారం 22 డిసెంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Monday 22 December 2025 | Rs

యాషెస్ ఆసీస్‌దే!

- మూడో టెస్టులో 82 పరుగులతో గెలుపు
- 3-0తో సిరీస్ విజయం సొంతం

8

రైల్వే బాదుడు

- రూ.600 కోట్ల అదనపు భారం
- 26 నుంచి టికెట్ ఛార్జీల పెంపు
- ఎసితో సమానంగా స్లీపర్ క్లాస్‌పైనా వడ్డన

న్యూఢిల్లీ : దేశ ప్రజలపై కేంద్రంలోని మోడీ సర్కారు మరో భారం మోపింది. ఈ ఏడాది జులైలో ఒకసారి ఛార్జీలు పెంచిన భారతీయ రైల్వే మరోసారి ఛార్జీలను పెంచుతున్నట్లు ఆదివారం ప్రకటించింది. సాధారణంగా సామాన్యులు దూర ప్రాంతాలకు వెళ్లాలంటే తొలుత రైల్వేనే ఎంపిక చేసుకుంటారు. వారినే లక్ష్యంగా చేసుకుని ఛార్జీలను పెంచడం గమనార్హం. జనరల్ క్లాస్‌లో 215 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరాలకు కిలోమీటరుకు ఒక పైసా చొప్పున పెంచాలని నిర్ణయించింది. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఎయిర్ కండిషన్డ్ లేని (నాన్ ఎసి) కోచ్‌ల్లో ప్రయాణాలకు కిలోమీటరుకు 2 పైసలు పెంచింది. ఎయిర్ కండిషన్డ్ (ఎసి) కోచ్‌లలో ప్రయాణ ఖర్చు కూడా కిలోమీటరుకు 2 పైసలు పెరిగింది. ఫస్ట్ క్లాస్ ఎసిలో ప్రయాణించే ధనవంతులతో సమానంగా స్లీపర్ బోగీలో ప్రయాణించే సాధారణ ప్రయాణికుడిపై భారం మోపడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. నాన్ ఎసి, ఎసి కోచ్‌ల్లో ప్రయాణాలకు ప్రతి 500 కిలోమీటర్ల దూరానికి ఇప్పుడున్న టికెట్ రేటుపై రూ.10 అదనంగా చెల్లించాల్సి ఉంది. పెరిగిన కొత్త ఛార్జీలు ఈ నెల 26 నుంచి అమలులోకి వస్తాయని రైల్వే తెలిపింది. సబర్బన్ రైలు ప్రయాణ ఛార్జీలను రైల్వే పెంచలేదు. 215 కిలోమీటర్ల దూరం వరకు జనరల్ క్లాస్ రైలు టికెట్ల రేట్లలో ఎలాంటి మార్పు లేదు. ఛార్జీల పెంపు వల్ల రైల్వే ఆదాయం ఏటా రూ.600 కోట్లు పెరుగుతుందని రైల్వే బోర్డు పేర్కొన్నా వాస్తవంలో అది ఇంకా ఎక్కువగానే వుంటుందని పరిశీలకుల భావన. ఈ ఏడాది జులైలో ఛార్జీలను పెంచిన రైల్వే... ఆరు నెలలు కూడా పూర్తి కాకుండానే రెండోసారి పెంచడం గమనార్హం.

ఇప్పటికే ద్రవ్యోల్బణం ప్రభావంతో దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు తీవ్రమవుతున్నాయి. దీంతో సామాన్యుడి ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పుడు రైల్వే ఛార్జీల బాదుడుతో జనం జేబులకు చిల్లులు పడనున్నాయి. నిరుద్యోగం, అమలులో లేని కనీస వేతనాలు, వేతనాలు పెరగకపోవడం వంటి పరిస్థితులతో కష్టాలను ఎదుర్కొంటున్న ప్రజలు.. తాజాగా మోడీ సర్కారు తీసుకున్న నిర్ణయంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జనరల్ బోగీల సంఖ్య పెంచకపోగా, స్లీపర్ బోగీలను తగ్గించి, ఎసి బోగీలను పెంచడంతో బెర్తులు దొరక్క సామాన్యుడు నానా అవస్థలు పడుతున్నాడు. ఇప్పుడు ఫస్ట్ క్లాస్ ఎసి సహా అన్ని తరగతులతో సమానంగా స్లీపర్ క్లాస్‌కు పెంచేయడం దారుణమని జనం ఆగ్రహంగా వున్నారు.

తదుపరి ఎస్ఐఆర్ తెలంగాణలోనే

- సిఇసి జ్ఞానేష్‌కుమార్

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఇప్పటికే దేశంలోని 13 రాష్ట్రాల్లో పూర్తి చేశామని, తదుపరి ఈ ప్రక్రియ తెలంగాణ రాష్ట్రంలో త్వరలో అమలు చేస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్‌కుమార్ వెల్లడించారు. ఎస్ఐఆర్ నిరంతర ప్రక్రియ అని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణలోని బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఒ)లతో ఆయన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జ్ఞానేష్‌కుమార్ మాట్లాడుతూ భారత ఎన్నికల వ్యవస్థలో బిఎల్ఒలదే కీలకపాత్ర అని చెప్పారు. ఓటర్ కార్డులకు ఆధార్ లింక్ చేయాలనే వాదనను ఆయన తోసిపుచ్చారు. ఆధార్ కార్డు కేవలం గుర్తింపు కార్డు అని, సిటిజన్‌షిప్ కార్డు కాదని పేర్కొన్నారు. దాన్ని ఓటర్ కార్డుకు లింక్ చేయడం కుదరదని చెప్పారు. భారత ఎన్నికల వ్యవస్థకు బిఎల్ఒలే వెన్నెముకని, వారి నిబద్ధత, కృషిపైనే ఓటర్ల జాబితా శుద్ధి విజయం ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ విస్తీర్ణం కెనడా కంటే పెద్దదని, ఇంత పెద్ద సంఖ్యలో ఓటర్లు ఉన్న రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా ఉండటానికి పట్టణ ఓటర్ల నిరాసక్తతే ప్రధాన కారణమని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల ఓటర్లు ఉత్సాహంగా క్యూల్లో నిలబడి ఓటు హక్కును వినియోగిస్తూ దేశానికి దారి చూపుతున్నారని వ్యాఖ్యానించారు. దేశంలో 28 రాష్ట్రాలు, ఎనిమిది కేంద్ర పాలిత ప్రాంతాల్లో కలిపి 90 కోట్లకుపైగా ఓటర్లు ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ సభలో మాట్లాడుతున్న బివి.రాఘవులు, వేదికపై వి.శ్రీనివాసరావు, బండారు రవికుమార్, హైమావతి తదితరులు

అటవీ చట్టాల రద్దుకు కేంద్రం కుట్ర

ప్రజల కోసం పోరాడిన నిజమైన విప్లవకారులు మార్క్సిస్టులే

- అమరవీరుల సంస్మరణ సభలో బివి.రాఘవులు
- 'పోలవరం' అక్రమాలపై న్యాయ విచారణ : వి.శ్రీనివాసరావు డిమాండ్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి, చింతూరు

ప్రజల తరుపున పోరాడిన నిజమైన విప్లవకారులు మార్క్సిస్టులని, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అనుసరించిన కమ్యూనిస్టులేనని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఈ మేరకైనా విద్య, వైద్యం, మౌలిక వసతులు కల్పించబడ్డాయంటే అది సిపిఎం పోరాట ఫలితమేనని అన్నారు. ఆ పోరాటాలను రాబోయే రోజుల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అమరవీరుల స్ఫూర్తితో యువత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అటవీ హక్కుల చట్టాన్ని రద్దు చేసే కుట్ర జరుగుతోందని, పీసా, 1/70 వంటి చట్టాలకు మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని విమర్శించారు. సిపిఎం అమరవీరుల సంస్మరణ సభ చింతూరులోని పాత ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో ఆదివారం జరిగింది. పార్టీ ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా బత్తుల భీష్మారావు భార్య హైమావతి రచించిన పుస్తకాన్ని వేదికపై ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన రాఘవులు మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్న తమ పార్టీ నేతలైన బత్తుల భీష్మారావు, బండారు చందర్రావులను 40 సంవత్సరాల క్రితం మావోయిస్టులు పొట్టన పెట్టుకున్నారని గుర్తు చేశారు. అక్కడి నుంచి మొదలై శ్యామల వెంకటరెడ్డి, పులిరామయ్య, పత్రా ముత్యం వంటి వారిని కూడా హత్య చేశారని వివరించారు. కుంజా బొజ్జి, సున్నం రాజయ్య వంటి సుమారు 30 మంది నాయకులు ఓవైపు పాలకుల, మరోవైపు మావోయిస్టుల నిర్బంధాలను ఎదుర్కొని గిరిజన ప్రజలకు అండగా నిలబడి అనేక సేవలందించారని గుర్తుచేశారు. అటువంటి వారందరినీ స్మరించుకునేందుకే ఈ సంస్మరణ సభ అని తెలిపారు. తుపాకులతో విప్లవం రాదని, విప్లవాన్ని ప్రజలు తీసుకొస్తారని ఆనాడే పుచ్చలపల్లి సుందరయ్య తదితర నేతలు సైద్ధాంతికంగా వివరించారని, తమ పార్టీ అనుసరించిన సిద్ధాంతం గొప్పదని రాఘవులు అన్నారు. ప్రస్తుతం పాము తన పిల్లలను చంపుకు తిన్నట్టుగా మావోయిస్టు పార్టీ ముఖ్య నేతలు కొందరు బిజెపి పంచన చేరి వ్యవహరిస్తున్న తీరును వివరించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆపరేషన్ కగార్‌ను, హిడ్మాలాంటి అనేకమంది మావోయిస్టులపై జరిగిన అక్రమ ఎన్‌కౌంటర్లను సిపిఎం ఖండించిందన్నారు. ఖూనీ చేసిన వారిని సైతం రక్షించాలని కోరడం కమ్యూనిస్టుల లక్షణమని తెలిపారు. ఇప్పటికైనా మించి పోయింది లేదని ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించే పోరాటాలలో కలిసి వచ్చి వామపక్ష మిగతా 7లో

చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

54 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్రంలో 54 లక్షల మందికి పైగా పిల్లలకు ఆదివారం పోలియో చుక్కలు వేస్తున్నట్టు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఆదివారం కాకినాడ జిల్లా కేంద్రంలోని రామారావుపేటలో పల్స్ పోలియో కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాకినాడ సిటీ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు, కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ, ఇతర అధికారులతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు. అన్ని జిల్లాల్లో 98,99,300 డోస్‌లు అందుబాటులో ఉంచామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 38,267 బూత్‌లలో పోలియో చుక్కలు వేసేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు అన్ని జిల్లాలకూ నోడల్ ఆఫీసర్లను నియమించామని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 1,140 మొబైల్ బూత్‌లను ఏర్పాటు చేసినట్టు మంత్రి తెలిపారు.

గ్రామీణ వికాసానికి ముప్పే

- మౌలిక సదుపాయాల కల్పనపై తీవ్ర ప్రభావం
- విబి జిఆర్ఎఎంజితో రాష్ట్రాలపైనా భారం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వికసిత భారత్ - గ్రామీణ ఉపాధి, జీవనోపాదుల హామీ పథకం (విబి జిఆర్ఎఎంజి) బిల్లు కారణంగా గ్రామీణ వికాసానికి కూడా ముప్పు వాటిల్లుతుందన్న విమర్శలు వస్తున్నాయి. వాస్తవానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) కారణంగా పేదలకు ఉపాధి దక్కడంతో పాటు దేశవ్యాప్తంగా గ్రామాల్లో అనేక రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. పల్లె సీమల విసానికి ఉపాధి చట్టం ఒక భరోసగా నిలిచింది. అయితే కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిననాటి నుంచి ఈ చట్టంపై కుట్రలు మొదలయ్యాయి. నిధులు తగ్గించడం, ఆంక్షలు పెంచుతూ రావడంతో క్రమంగా అణగారిన తరగతులు ఈ చట్టం కింద అమల్జేస్తున్న ఉపాధి పథకాలకు దూరం అవుతూవచ్చారు. ఇప్పుడు ఈ చట్టాన్ని పూర్తిగా ఎత్తివేస్తూ విబి జిఆర్ఎఎంజి బిల్లును తీసుకొచ్చారు. ఇది అమల్లోకి వస్తే పేదలకు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా తమిళనాడులోని ఒక గ్రామంలో చెత్త డంపింగ్ కేంద్ర నిర్మాణ పనుల్లో నిమగ్నమైన కార్మికులు..'విబి జి ఆర్ఎఎం జి' అమల్లోకి వస్తే ఆంక్షల కారణంగా ఇలాంటి మౌలిక సదుపాయాల నిర్మాణాలకు ఆస్కారం లేకుండా పోతుంది.

ఉపాధి దక్కడం గగనంగా మారుతుంది. దీంతో పాటు గ్రామీణ వికాసానికి తీవ్ర అవరోధంగా మారనుంది. ప్రస్తుతం ఉపాధి హామీ చట్టంలో మెటీరియల్ కాంపోనెంట్ కింద గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం నుంచి అంగన్వాడీ, పంచాయతీ భవనాలు, పశువులకు నీటి తొట్టెలు, షెడ్డులు వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులను లక్షల్లో చేపడుతున్నారు. ఈ పథకం కింద చేపట్టే పనులు ప్రతియేటా 14 లక్షల నుంచి 17 లక్షల వరకూ ఉన్నాయి. సన్నా, చిన్నకారు రైతులు ఉద్యాన పంటలు సాగుచేసుకునేందుకు ఉపాధి హామీ చట్టంలో భాగంగా మొక్కలు నాటుకోవడానికి అవసరమైన సాయం అందిస్తున్నారు. పండ్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. వాటిని నాటేందుకు గుంతలు తవ్వడం, కర్రలు పాతడం వంటి పనులను వేతనదారులతో చేయించి ఈ పథకం కింద కూలీ చెల్లిస్తూ రైతులకు భారం లేకుండా పండ్ల మొక్కలను నాటడంతో మిగతా 7లో

విబి జి ఆర్ఎఎంజి బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పేరు మారుస్తూ కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన విబి జి ఆర్ఎఎం జి బిల్లు 2025కు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ) బిల్లుపై ఆదివారం ద్రౌపది ముర్ము సంతకం చేశారు. దాంతో.. దాదాపు ఇరవై ఏళ్లుగా కరువు పనిగా కొనసాగుతున్న ఎంజిఎన్ఆర్ఇజిఎ కనుమరుగవ్వనుంది. గ్రామీణ పేదలకు జీవనాడిగా ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ చట్టాన్ని మార్చివేసింది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు వంద రోజులు ఉపాధి కల్పిస్తూ వామపక్షాల ఒత్తిడి నేపథ్యంలో నాటి యుపిఎ ప్రభుత్వం 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది. మోడీ ప్రభుత్వం ఈ చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడంతోపాటు గ్రామీణ ఉపాధి రంగాన్ని కుదిస్తూ, రాష్ట్రాలపై భారాలు మోపుతూ కొత్త చట్టం తెచ్చింది.

యథేచ్ఛగా నార్కోటిక్స్

- ఎగుమతి, దిగుమతి కేంద్రాలుగా రాష్ట్రంలోని ప్రముఖ కేంద్రాలు
- ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్‌లు కంటితుడుపు చర్యలు
- అవేర్‌నెస్ క్యాంపులు పెంచాలంటున్న సామాన్యులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నార్కోటిక్స్ అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ప్రభుత్వం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటికీ గంజాయి, డ్రగ్స్, లిక్విడ్, చాక్‌లెట్లు రూపేణా రవాణా వాహనాలు, రైళ్ల ద్వారా పెద్దయెత్తున నిల్వలు చేరుతున్నాయి. ఫలితంగా యువత, విద్యార్థులు, టీనేజర్లు పక్కదారి పడుతున్నారనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. అంతేకాకుండా గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడిన వ్యక్తులు ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తుండటంతో పాటు దాడులు, మెడలోని బంగారు ఆభరణాలు లాక్కెళ్లడం వంటి సంఘటనలు నిత్యం ఏదో ఒక ప్రాంతంలో జరుగుతూనే ఉన్నాయి. ఈగల్ టీమ్ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో గంజాయిని అరికట్టడంలో కొంతమేర సఫలీకృతులైనప్పటికీ, ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్రానికి గంజాయి, మాదక ద్రవ్యాలు దిగుమతికి అడ్డుకట్ట పడలేదు. ఇందుకు తాజా ఉదాహరణగా ప్రకాశం జిల్లాలో బొకారో ఎక్స్‌ప్రెస్‌లో అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని ఒడిశాకు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. బొకారో ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ఆ జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శనివారం అర్ధరాత్రి తర్వాత టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఈగల్ బృందం రైలులో శింగరాయకొండ వద్ద సోదాలు చేశారు. ఒడిశా రాష్ట్రం నుంచి చెన్నైకు నాలుగు ప్యాకెట్లలో తరలిస్తున్న 6,700 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం వారిలో ఒడిశాకు చెందిన గౌరవ్ కుమార్, చౌరం లాల్‌ను నిందితులుగా నిర్ధారించి అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని ఒంగోలు జిఆర్‌పి పోలీసులకు అప్పగించారు. గంజాయి, మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ అమ్మకాలు అత్యధిక శాతం యూనివర్సిటీలు, కళాశాలలు ఉండే ప్రాంతాలను స్థావరంగా చేసుకుని జోరుగా సాగుతున్నాయి. గంజాయి అమ్మకాలపై కళాశాలల్లో విద్యార్థులకు అవేర్‌నెస్ క్యాంపులను ప్రభుత్వం అడపా దడపా నిర్వహిస్తున్నప్పటికీ నిర్మూలించే స్థాయిలో వాటిని నిర్వహించలేదనే విమర్శలు వినవస్తున్నాయి. రాష్ట్రంలో అత్యధికంగా ఉమ్మడి విశాఖ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో గంజాయి అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నట్లు చర్చలు జరుగుతున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణగా నెల్లూరు నగరంలో డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరుస్తున్న ప్రజా కళాకారుడు, మిగతా 7లో

శాస్త్రీయత లేకపోవడమే మూఢనమ్మకానికి పునాది

- రాష్ట్ర చెకుముకి సైన్స్ సంబరాల్లో వక్తలు

2

బాలికపై సామూహిక అత్యాచారం

- నలుగురు నిందితుల అరెస్టు

2

యువత పెరుగుతున్నా... ఉద్యోగాలే కరువు

- ఎన్‌సిఎఇఆర్ నివేదిక వెల్లడి

7

దక్షిణాఫ్రికాలోని బెక్కర్స్‌డాల్‌లో ఒక మద్యం దుకాణం వద్ద కాల్పుల ఘటన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న భద్రతా సిబ్బంది. చుట్టూ గుమిగూడిన స్థానికులు

దక్షిణాఫ్రికాలో కాల్పుల కలకలం

9 మంది మృతి, 10 మందికి తీవ్ర గాయాలు

జోహన్స్‌బర్గ్ : దక్షిణాఫ్రికా సమీపంలోని బెకర్స్‌డాల్ టౌన్ షిప్‌లో ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగుల కాల్పుల్లో తొమ్మిదిమంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారు. 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. గుర్తు తెలియని దుండగులు సామూహికంగా కాల్పులు జరిపారని, క్షతగాత్రులను సమీపంలోని హాస్పిటల్‌కు తరలించామని, కొందరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసు అధికారులు ప్రకటించారు. కాల్పులకు కారణం తెలియరాలేదని, నిందితుల కోసం గాలిస్తున్నామని, వేగంగా దర్యాప్తు చేస్తున్నామని వారు మీడియాకు తెలిపారు. బంగారు గనులకు సమీపంలో ఉన్న ప్రాంతం బెకర్స్‌డాల్‌లో పేదలు నివసిస్తున్నారు. బంగారం తవ్వకాలు తగ్గిపోవడంతో నిరుద్యోగం పెరిగిపోయింది. అయితే కాల్పుల సమయంలో అక్కడి వారు ప్రాణ భయంతో పరుగులు తీశారు. కాల్పులు జరిపిన ఆగంతకులు 12 మంది ఉన్నారని, వారు తెల్లటి మినీ బస్సులో పారిపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆఫ్రికా దేశాల్లో అత్యంత నేరాల రేటు ఉన్న దేశం దక్షిణాఫ్రికా. రోజుకు సగటున 60 హత్యలు జరుగుతున్నాయని నివేదికలు తెలుపుతున్నాయి.

హ్యాకథాన్ విజేతలకు పైలట్ ప్రాజెక్టులు

- సిఇఇటి ఫలితాలు వెల్లడి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర విద్యుత్ రంగ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన 'ఎలక్ట్రాన్ వైబ్-హ్యాక్ ఎపి హ్యాకథాన్' ఫలితాలను ప్రకటించాయి. అమ్నాట్, ఐ సెన్సెస్, ఎరోవ్యాం, స్మార్ట్ గ్రిడ్, వొల్ట్‌వైస్ సంస్థలు వరుస స్థానాల్లో విజేతలుగా నిలిచినట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నాయి. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (సిఇఇటి), క్లీన్ క్లైమేట్ ఫౌండేషన్ (సిసిఎఫ్) ఆధ్వర్యాన ఈ హ్యాకథాన్‌ను ఎపిఇపిడిసిఎల్, ఎపిసిపిడిసిఎల్, ఎపిఎస్‌పిడిసిఎల్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి. విజేతలకు ట్రాన్స్‌కో జెఎమ్‌డి ఐ సూర్యసాయి ప్రవీణ్ చంద్, ఎస్‌పిడిసిఎల్ సిఎమ్‌డి శివశంకర్ టి, ఇపిడిసిఎల్ సిఎమ్‌డి ఐ పృథ్వీతేజ్ బహుమతులు అందజేశారు. సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలు, డేటా, ఎఐ ఆధారిత పరిష్కారాల అభివృద్ధికి వేదికగా హ్యాకథా న్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిద్వారా సంస్థల మధ్య పోటీ భావనతో పాటు సృజనాత్మక ఆవిష్కరణలను ప్రోత్సహించడం, స్టార్టప్ సంస్థల ను బలోపేతం చేయడంతోపాటు వీరికి విద్యుత్ సంస్థల్లో పైలట్ ప్రాజెక్టులను కేటాయిస్తామని పేర్కొన్నారు. తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు.

విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ స్టాఫ్ గౌరవాధ్యక్షులుగా బొప్పరాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపిపిటిడి విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ స్టాఫ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా ఎపి జెఎసి అమరావతి అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. విజయవాడ లెనిన్ సెంటర్ రెవెన్యూ భవన్‌లో ఆదివారం ఎపిపిటిడి విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియే షన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎపిపిటిడి విజిలెన్స్ ఉద్యోగుల సమస్యలు గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఎపిపిటిడి రాష్ట్ర అధ్యక్షులు డి అంకినీడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి వెంకటేశ్వరరావు, ఎపి పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

బాలికపై సామూహిక అత్యాచారం

- నలుగురు నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

13 ఏళ్ల బాలికపై నలుగురు దుండగులు సామూహిక అత్యాచారానికి తెగబడ్డారు. ఆదివారం వెలుగులోకి వచ్చిన ఈ దారుణ ఘటన గుంటూరు జిల్లా మంగళగిరిలో చోటుచేసుకుంది. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిందరినీ డాన్‌బాస్కో వద్ద పోలీసులు అరెస్టు చేశారు. డిఎస్‌పి మురళీకృష్ణ కథనం ప్రకారం... శుక్రవారం సాయంత్రం మంగళగిరి రైల్వేస్టేషన్‌కు వచ్చిన బాలిక ఒంటరిగా ఉండటం గమనించిన నలుగురు దుండగులు మాయ మాటలు చెప్పి ఆటోలో ఎక్కించుకొని వేరే ప్రదేశానికి తీసుకువెళ్లి అత్యాచారం చేశారు. మూడో ముద్దాయి షేక్ రబ్బాని ఆ బాలికను మరలా ఆటోలో ఎక్కించుకొని తీసుకెళ్తుండగా బాలిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి బాలికను రక్షించారు. ఇంటికి వచ్చిన బాలిక జరిగిన విషయాన్ని తల్లికి చెప్పగా ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి, షేక్ ఖాదర్ బాషా, షేక్ సలీం, షేక్ రబ్బాని, షేక్ కవాబ్ సాహెబ్‌లను అరెస్టు చేశారు. సిఐ కె.వీరస్వామి ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు జరుగుతోంది.

సముద్రంలో విద్యార్థి మృతి

ప్రజాశక్తి - కొత్తపట్నం (ప్రకాశం జిల్లా)

సముద్రంలో ఈతకొడుతూ అలల తాకిడికి నీట మునిగి ఇంజనీరింగ్ విద్యార్థి మృతి చెందిన ఘటన ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం మడనూరు బీచ్ వద్ద ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... ఒంగోలు పేస్ కాలేజీకి చెందిన తొమ్మిది మంది విద్యార్థులు మడనూరు సముద్ర తీరానికి వెళ్లారు. వీరిలో ఆరుగురు విద్యార్థులు సముద్రంలో స్నానానికి దిగారు. నెల్లూరు జిల్లాకు చెందిన బిటెక్ విద్యార్థి కె.హర్షసాయి (18) అలల తాకిడికి మృతి చెందారు. మరో విద్యార్థి రాధాకృష్ణ నీరు ఎక్కువగా మింగడం వల్ల పరిస్థితి విషమంగా ఉంది. కొత్తపట్నం ఎస్ఐ వేముల సుధాకర్ ఘటనా స్థలానికి చేరుకొని ఈ సంఘటనపై విచారణ చేపట్టారు. హర్షసాయి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శాస్త్రీయత లేకపోవడమే మూఢనమ్మకానికి పునాది

- రాష్ట్ర చెకుముకి సైన్స్ సంబరాల్లో వక్తలు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

శాస్త్రీయ కోణంలో ఆలోచించకపోవడమే మూఢనమ్మకానికి పునాది అని సిసిఎంబి సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ వేగేశ్న రాధ అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు కాకినాడ జిల్లా కేంద్రంలోని జెఎన్‌టియుకెలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సంబరాల ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా డాక్టర్ వేగేశ్న రాధ హాజరై మాట్లాడారు. జీవజాతిలో మానవజాతి మాత్రమే ఆసక్తితో ఉంటుందని, ప్రతి విషయాన్ని పరిశీలించడం, ప్రయోగించడం ద్వారా సమాజాన్ని ముందుకు తీసుకుపోగలుగుతామని తెలిపారు. సమాజంలో సైంటిస్టులు మాత్రమే విభిన్న కోణాల్లో ఆలోచించగలరని తెలిపారు. కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ జెవివి గత 35 సంవత్సరాలుగా చెకుముకి సైన్ సంబరాలను నిర్వహిస్తోందని, విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేందుకు, సైన్స్ పట్ల ప్రయోగాలపై ఆసక్తి పెంచేందుకు ఈ సంబరాల ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంబరాలు ఒక పరీక్షలా కాక విద్యార్థులకు సాంస్కృతిక, సామాజిక స్పృహ, పరిశీలన శక్తి పెంపొందించేలా ఉంటాయని వివరించారు. ఎన్‌ఎస్‌టిఎల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ యు.ఉర్బన్ కుమార్ మాట్లాడుతూ విశ్వ సత్యాలను బట్టి వెళ్లాలిగాని ఇతరుల ప్రభావంతో కాదని అన్నారు. చరిత్రలో పుస్తకాలు రాసిన వారే ఎక్కువ మందికి గుర్తున్నారని, తమ ప్రయోగాలను పుస్తక రూపంలో తీసుకొచ్చిన సైంటిస్టులు మాత్రమే జనాల హృదయాల్లో నిలిచిపోయారని, రచనా నైపుణ్యాలు పెంపుందించుకునేందుకు రాయడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. జెవివి సీనియర్ నాయకులు, ఎన్ఐటి వరంగల్ రిటైర్ ప్రొఫెసర్ ఎ.రామచంద్రయ్య మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ఫలితంగా నోబెల్ ప్రైజ్ అందుకున్న సర్ సివి రామన్ ప్రభావం జన విజ్ఞాన వేదిక ఆవిర్భావంలో ఉందని, మూఢనమ్మకాల నిర్మూలన, శాస్త్రీయ దృక్పథం పెంపుదల జన విజ్ఞాన వేదిక లక్ష్యాలుగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు పరిశీలనా, పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. శాస్త్ర -సాంకేతిక పరిజ్ఞానం, సైన్సు, సామాజిక అంశాలపై విద్యార్థుల అవగాహనను పరీక్షించే నిమిత్తం ఎన్ఐటి రిటైర్డ్ ప్రొఫెసర్ ఎ.రామచంద్రయ్య ఆధ్వర్యంలో విజువల్ రౌండ్ నిర్వహించారు. రాష్ట్ర చెకుముకి సైన్స్ సంబరాల ఆహ్వాన సంఘ అధ్యక్షులు ఎం.మురళీధర్, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, చెకుముకి రాష్ట్ర కన్వీనర్ కెఎంఎంఆర్.ప్రసాద్, సిఎండి ఐఎం షరీఫ్, కాదా వెంకటరమణ, జి.శ్యామ్, డాక్టర్ టివి.గోపీనాథ్, ఆలపాటి శ్రీనివాస్, డాక్టర్ చల్లా రవికుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణరావు

రాజ్యసభ రేస్‌లో నాగబాబు, లింగమనేని !

- జనసేన శ్రేణుల్లో ఆసక్తికర చర్చ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజ్యసభలో జనసేనకు వచ్చే ఏడాది ప్రాతినిధ్యం దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సీటు కోసం ప్రముఖ పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్, పవన్‌కల్యాణ్ సోదరుడు నాగబాబు ఆశిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. రాష్ట్రం నుంచి 2026లో నాలుగు స్థానాలకు ఖాళీలు వస్తుండటంతో పొత్తులో భాగంగా జనసేనకు ఒక స్థానం దక్కుతుందంటున్నారు. జనసేనకు ఇప్పటి వరకు శాసనసభ, శాసనమండలి, పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం ఉండగా, రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. కొణిదెల నాగబాబుకు ఎమ్మెల్సీగా ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర మంత్రి వర్గంలో తీసుకుంటామని వెల్లడించినప్పటికీ కారణాలేమైనప్పటికీ నేటికీ ఆయనను మంత్రివర్గంలోకి తీసుకోలేదు. దీంతో ఆయన కొంత స్తబ్దుగా ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన రాజ్యసభ స్థానాన్ని ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. జనసేనకు కేటాయించే సీటు కోసం పవన్‌కల్యాణ్, చంద్రబాబు నాయుడుకు అత్యంత దగ్గరగా ఉండే పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ కూడా ఆశిస్తున్నట్లు తెలిసింది. వీరిద్దరిలో ఎవరికి అదృష్టం వరిస్తుందో వేచి చూడాల్సిందే. ఇది ఇలా ఉంటే.. ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు రాయలసీమలో పట్టు సాధించేందుకు జనసేన అధిష్టానం వ్యూహరచన చేస్తోంది. ఉత్తరాంధ్రలో గత ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పట్టు సాధించేందుకు కలిసొచ్చే ప్రతి అంశాన్ని ఉపయోగించుకోవాలనే ఆ ఆలోచనలో ఆ పార్టీ అధిష్టానం ఉన్నట్లు సమాచారం. వివిధ రంగాల్లో పనిచేస్తున్న యువతను పెద్దయెత్తున ఆకర్షించే దిశగా పార్టీ రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా గత రెండు రోజులుగా పార్టీ ఎమ్మెల్యేలతో వన్‌టు వన్ నిర్వహిస్తున్న పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ ఈ నెల 22న మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జనసేన 'పదవి' - 'బాధ్యత' సమావేశం పేరుతో మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్రస్థాయిలో వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లాస్థాయి పదవులు పొందిన నేతలు, ఎఎంసి, నీటి సంఘాల్లో నామినేటెడ్ పదవులు పొందిన వారితో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్.. కూటమి ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టడంతోపాటు రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాలపై ఫోకస్ పెట్టినట్లు పార్టీ వర్గాల సమాచారం. వైసిపికి చెక్ పెట్టేందుకు ఒంగోలుకు చెందిన మాజీ మంత్రి, వైఎస్ కుటుంబానికి సమీప బంధువైన బాలినేని శ్రీనివాసరెడ్డికి పార్టీలో కీలక బాధ్యతలు కట్టబెట్టే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలిసింది. 2024 శాసనసభ ఎన్నికల అనంతరం వైసిపి ఓటమి పాలవడం, ఆయన జనసేనలో చేరడం పాఠకులకు విదితమే. అప్పటి నుంచి నేటి వరకు ఆయనకు పార్టీలో ఎటువంటి కీలక బాధ్యతలు అప్పజెప్పని అధిష్టానం ఆ ప్రాంతంలో కీలక బాధ్యతలు అప్పజెప్పే యోచనలో ఉన్నట్లు సమాచారం. నాగబాబు రాజ్యసభకు వెళితే ఆయన స్థానంలో ఎమ్మెల్సీగా బాలినేనిని మంత్రివర్గంలోకి తీసుకోవాలనే ఆలోచనలో పవన్‌కల్యాణ్ ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- ఎపిఎన్‌జిఒ అధ్యక్షులు ఎ విద్యాసాగర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ విభాగాల్లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు సమాన పనికి సమాన వేతనం విధానాన్ని అమలు చేసే అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సంఘటిత కార్యాచరణ చేయాల్సిన అవసరం ఉందని ఎపిఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు ఎ విద్యాసాగర్ తెలిపారు. విజయవాడలోని ఎన్‌జిఒ హోమ్‌లో ఆదివారం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కల్పించాల్సిన సౌకర్యాలపై సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్న అంశాలను ప్రభుత్వం యథాతథంగా అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. గత పదేళ్ళుగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితుల్లో ఎటువంటి మార్పులు రాలేదన్నారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వమే వీరందరికీ జిఓ నెంబరు 151 ద్వారా 50 శాతం పెంచిందని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా బడ్జెట్‌తో సంబంధం లేకుండా ఒకటో తేదీన జీతాలు వచ్చే ఏర్పాటును 2017లో చేసిందని, ఇందులో ఎపిఎన్‌జిఒ కృషి ఉందన్నారు. సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాన్ని చాటిన కళారూపాలు

- సిఐటియు మహాసభ సందర్భంగా పలుచోట్ల పోటీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

విశాఖలో జరగనున్న సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో కళా ప్రదర్శనలు, పోటీలు ఆదివారం కూడా కొనసాగాయి. శ్రమ జీవులపైనా, ప్రజలపైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సాగిస్తున్న అప్రజాస్వామిక దాడులను, లేబర్ కోడ్‌ల వంటి దుర్మార్గపు విధానాలను కళ్లకు కట్టాయి. కార్మిక వర్గ పోరాటాలకు దర్పణం పడుతూ.. విశాఖ నగర వ్యాప్తంగా అన్ని జోన్లలో ఏర్పాటు చేస్తున్న ఫొటో ఎగ్జిబిషన్లు ఆకట్టుకుంటున్నాయి. విశాఖ జిల్లా కంచరపాలెం జోన్ పరిధిలోని జివిఎంసి 52వ వార్డు శివనగర్ కుట్టు సెంటర్ వద్ద సిఐటియు పతాకాన్ని సిఐటియు సీనియర్ నాయకులు ఎం.నాగేశ్వరరావు ఆవిష్కరించారు. డాబా గార్డెన్స్‌లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ప్రముఖ కార్టూనిస్ట్ బి హరి వెంకటరమణ జడ్జిగా కార్టూన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్స్ క్లబ్ రాష్ట్ర కన్వీనర్ కె.రమాప్రభ, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ, ప్రజానాట్యమండలి నాయకులు జి.రమణ, సిహెచ్.మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరిపేటలో బొమ్మల సెంటర్ వద్ద శ్రామిక ఉత్సవాలు నిర్వహించారు. కళాకారులు భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, వెస్ట్రన్ డాన్స్, కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కార్మిక కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను పాటలు, నృత్యాల రూపంలో ప్రదర్శించారు. సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు డి.కాశీనాథ్, సెంట్రల్ సిటీ అధ్యక్షులు ఎంవి.సుధాకర్, ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు కళాకారులకు ప్రశంసాపత్రం, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక నిర్ణయాలపై పెద్దఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. కర్నూలు నగరంలో కరపత్రాలు పంచుతూ పోస్టర్లు గోడలకు అతికించి ప్రచారం నిర్వహించారు. బైకులకు, ఆటోలకు స్టిక్కర్లు అంటించారు. కార్మికుల ఇళ్లపై జెండాలు కట్టుకున్నారు. కార్మిక వాడవాడలలో తోరణాలు కట్టి జెండాలను ఎగురవేశారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఆర్ నరసింహులు పాల్గొన్నారు.

విశాఖ నగరంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్

వైద్య శిబిరానికి విచ్చేసిన వారితో మాట్లాడుతున్న నారా భువనేశ్వరి

ఎన్‌టిఆర్ ట్రస్టుతో ఏజెన్సీ వాసులకు సేవలు

- ఉచిత మెగా వైద్య శిబిరంలో నారా భువనేశ్వరి

ప్రజాశక్తి- రాజవొమ్మంగి (అల్లూరి జిల్లా)

ఏజెన్సీలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలందించేందుకు ఎన్‌టిఆర్ ట్రస్టు ద్వారా కృషి చేస్తున్నామని ఎన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు నారా భువనేశ్వరి తెలిపారు. రంపచోడవరం గ్రామ సమీపంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఎన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో జిఎస్‌ఎల్, జిఎస్‌ఆర్ ఆస్పత్రుల సహకారంతో వైద్య నిపుణులతో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ట్రస్టు ద్వారా ఇప్పటివరకు 16,360 మెగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి, 22.60 లక్షల మందికి రూ.22 కోట్ల వ్యయంతో వైద్య సేవలు అందించామని వివరించారు. సంజీవిని ప్రోగ్రాం ద్వారా 2,180 క్యాంపులు ఏర్పాటు చేసి సుమారు నాలుగు లక్షల మందికి లబ్ధి చేకూర్చే కార్యక్రమాలు తలపెట్టామన్నారు. బ్లడ్ బ్యాంకుల ద్వారా సేవలందిస్తున్నామని తెలిపారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మాట్లాడుతూ తమ గిరిజన ప్రాంతంలో రక్తహీనతతో అనేకమంది బాధపడుతున్నారని, బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని భువనేశ్వరిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, రంపచోడవరం ఐటిడిఎ పిఒ స్మరణ్ రాజ్, ఎస్‌పి అమిత్ బర్దన్, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో క్రికెట్ టోర్నీ

- పోటీలను ప్రారంభించిన నారా బ్రాహ్మణి, సినీహీరో నిఖిల్, ఎంపి సానా సతీష్

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

జనవరి 23న రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి, మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (బోగి ఎస్టేట్స్)లో మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి. జనవరి 21 వరకు నిర్వహించే ఈ పోటీలను ఆదివారం నారా బ్రాహ్మణి, ఎంపి సానా సతీష్, హీరో సిద్ధార్థ్ నిఖిల్, నియోజకవర్గ కూటమి నాయకులు పోటీలను ప్రారంభించారు. దానికి ముందు ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి బ్యాటింగ్ చేసి సందడి చేశారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు. మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ -4 లో మొదటి రోజు మ్యాచ్ స్పెన్సర్స్ లెవెన్ - శ్రీకృష్ణ లెవెన్ జట్టుల మధ్య జరగ్గా శ్రీకృష్ణ లెవెన్ జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువతను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో మంత్రి నారా లోకేష్ ఎంతో ఖర్చుతో కూడిన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి టోర్నమెంట్లను నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ క్రీడలను ప్రోత్సహించడం వల్లే మంగళగిరి నుంచి కెపి సాయి రాహుల్, పావని అనే మహిళ కూడా ఆంధ్ర జట్టులో ఆడుతున్నారని వివరించారు. మంగళగిరి నుంచి ఇద్దరు ఆంధ్ర జట్టుకు ఎంపిక కావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఎపి ముందుకు వెళ్తుందన్నారు. 128 జట్లతో పోటీలను నిర్వహించడం గొప్ప విషయమన్నారు. నారా బ్రాహ్మణికి 'బిజినెస్ టుడే మోస్ట్ పవర్ ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్ అవార్డు' రావడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఎపి ఎంఎస్‌ఐడిసి ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన నారా బ్రాహ్మణి

బహిరంగ చర్చకు సిద్ధమా?

- విశాఖ ఉక్కుపై మాధవ్‌కు సిహెచ్ నర్సింగరావు సవాల్

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖలో వాజ్‌పేయి విగ్రహావిష్కరణ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎస్.మాధవ్ విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై ఆవేశంతో ఊగిపోతూ చేసిన వ్యాఖ్యలను సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు తీవ్రంగా ఖండించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై మీడియా సమక్షంలో బహిరంగ చర్చకు సిఐటియు సిద్ధంగా ఉందని, అందుకు మాధవ్ సిద్ధమేనా? అని సవాలు విసిరారు. ఆదివారం విశాఖలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్‌తో కలిసి నర్సింగరావు మాట్లాడారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పూర్తిగా ధ్వంసం చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని వివరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఇచ్చిన రూ.11,440 కోట్లు ప్యాకేజీని కేవలం ప్లాంట్ అప్పులు తీర్చడానికే ఉపయోగించారన్నారు. ప్యాకేజీ పేరుతో ప్రజలను మోసగించడమే బిజెపి లక్ష్యమని వివరించారు. మూడో బ్లాస్ట్ ఫర్నేస్ ద్వారా తిరిగి ఉత్పత్తి ప్రారంభించామని, తద్వారా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేశామని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. 2025లో మూడో బ్లాస్ట్ ఫర్నేస్ ఉత్పత్తి ప్రారంభించిన తర్వాత స్టీల్‌ప్లాంట్ సుమారు రూ.1000 కోట్లు నష్టాల్లోకి నెట్టబడిందని తెలిపారు. ప్లాంట్‌లోని విభాగాలను ప్రైవేటీకరణ చేయడమే కాకుండా యంత్రాల మరమ్మతులు చేయకుండా ప్రమాదాలు తీవ్రంగా పెరిగేలా చేశారన్నారు. పది వేల మంది పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులను ప్లాంట్ యాజమాన్యం తొలగించిందని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను పూర్తిగా ధ్వంసం చేయడానికి చేసిన కుట్రలో భాగమే ఇదంతా అని నర్సింగరావు వివరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఏకైక సమస్య సొంత గనులను కేంద్ర ప్రభుత్వం సమకూర్చకపోవడమేన్నారు. ఇప్పటికీ పుట్టని బిడ్డ ఆర్సెలార్ మిట్టల్ కంపెనీకి సొంత గనులు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తహతహలాడుతున్నాయని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆ కంపెనీకి కట్టబెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ సహా దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ లేదా మూసివేత అనే విధానాన్ని పదేపదే పార్లమెంట్ సాక్షిగా బిజెపి ప్రకటించిందని గుర్తు చేశారు. మాధవ్ మాత్రం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుతున్నామని ప్రకటిస్తున్నారని, ఇది మోసపూరితమని అన్నారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు వాస్తవాలు మాట్లాడాలని కోరారు. విశాఖలో జరగనున్న సిఐటియు 18వ అఖిల భారత మహాసభలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడడం కోసం దేశవ్యాప్త పోరాటానికి అఖిలపక్ష కార్మిక సంఘాల సమక్షంలో పిలుపునివ్వబోతున్నామని నర్సింగరావు తెలిపారు.

పిఎసిఎస్, డిసిసిబిలకు ఎన్నికలు నిర్వహించండి

- ముఖ్యమంత్రికి సిపిఐ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు (పిఎసిఎస్), జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు (డిసిసిబి) వెంటనే ఎన్నికలు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయన ఆదివారం లేఖ రాశారు. 1,895 పిఎసిఎస్‌లు, 13 డిసిసిబిలకు 2013లో జరిగిన ఎన్నికల కాలపరిమితి 2018లో ముగిసినా ప్రభుత్వాలు వీటి ఎన్నికల గురించి పట్టించుకోలేదన్నారు. ప్రతి 6 మాసాలకు నామినేటెడ్ కమిటీల గడువు పొడిగిస్తూ వస్తుందని తెలిపారు. దీంతో వాటి పనితీరు నత్తనడకన సాగుతుందని లేఖలో పేర్కొన్నారు. సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఎస్‌సి, ఎస్‌టి, బిసి అభ్యర్థులు పదవులు కోల్పోయారన్నారు.

గోవా గవర్నరుకు అభినందన

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ పదవులు అనుభవించినా ఆదాయాన్ని సమకూర్చుకోకుండా, తనకున్న ఆస్తి నుంచి రూ.వెయ్యి కోట్లు విలువైన భూమిని గోవా గవర్నరు అశోక్ గజపతిరాజు.. ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వడాన్ని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె నారాయణ అభినందించారు. ప్రస్తుతం రాజకీయాల్లో రూపాయి పెట్టుబడి పెట్టి రూ.కోట్లు సంపాదించే పరిస్థితి ఉండగా, సొంత ఆస్తిని ప్రభుత్వానికి ఇచ్చి రాజకీయాల్లో ఆదర్శంగా నిలిచారని ఆదివారం ఒక ప్రకటనలో కొనియాడారు.

వ్యాలిడేషన్ చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలి

- ఆలిండియా పెన్షనర్స్ సమాఖ్య ఛైర్మన్ పికె శర్మ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పెన్షనర్ల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పార్లమెంటు ఆమోదించిన వ్యాలిడేషన్ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆలిండియా పెన్షనర్స్ సమాఖ్య ఛైర్మన్ పికె శర్మ, సెక్రటరీ జనరల్ డి సుధాకర్ డిమాండ్ చేశారు. విజయవాడ బందరు రోడ్డులోని బాలోత్సవ భవన్‌లో ఆదివారం ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్ల ఫెడరేషన్ (న్యూఢిల్లీ) కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2025 మార్చి 25న కేంద్ర ప్రభుత్వం దొంగచాటుగా వ్యాలిడేషన్ చట్టాన్ని ఆమోదించుకుందన్నారు. ఈ చట్టం వల్ల 1.1.2026 తర్వాత ఉద్యోగ విరమణ చేసే ఏ ప్రభుత్వ పెన్షనరూ వేతన సవరణ కమిషన్ సిఫార్సుల ప్రయోజనాన్ని పొందే అవకాశం ఉండదన్నారు. ఈ చట్టాన్ని సత్వరమే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధపడతామన్నారు. ఈ చట్టం వల్ల ఉద్యోగులకు సంభవించబోయే దుష్పరిణామాలను పెన్షనర్లు, ఉద్యోగులు, ప్రజలకు వివరించేందుకు వారిలో ఉద్యమ స్ఫూర్తిని నింపేందుకు త్వరలో 'జనజాగరణ' ఉద్యమాన్ని దేశ వ్యాప్తంగా ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం గురించి చర్చించేందుకు రాజస్థాన్‌లోని జైపూర్‌లో కౌన్సిల్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. పెన్షనర్ల ప్రయోజనాలు కాపాడుకోవడానికి ఎటువంటి కార్యాచరణకైనా సిద్ధమన్నారు. ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇటువంటి చీకటి ఉత్తర్వులు తీసుకురావడం దుర్మార్గమన్నారు. భవిష్యత్తు తరాలకు ఇలాంటి చట్టాల వల్ల తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు శాస్త్రి మాట్లాడుతూ.. కేంద్ర సంఘం తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా రాష్ట్ర సంఘంగా కట్టుబడి ఉంటామన్నారన్నారు. పెన్షనర్స్ వాయిస్ పత్రిక చీఫ్ ఎడిటర్ ఎస్ఎస్ డూబే, సెక్రటరీ జనరల్ జిపి రావు, పలు ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.

రైలులో గంజాయి పట్టివేత

ప్రజాశక్తి- శింగరాయకొండ (ప్రకాశం జిల్లా)

బొకారో ఎక్స్‌ప్రెస్‌లో అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకొని ఒడిశాకు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... బొకారో ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో, జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శనివారం అర్ధరాత్రి తర్వాత టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఈగల్ బృందం పోలీసులు ఈ రైలులో శింగరాయకొండ వద్ద సోదాలు చేశారు. ఒడిశా రాష్ట్రం నుంచి చెన్నైకి నాలుగు ప్యాకెట్లలో తరలిస్తున్న 6.700 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం వారిలో ఒడిశాకు చెందిన గౌరవ్ కుమార్, చౌరం లాల్‌లను నిందితులుగా నిర్ధారించి అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని ఒంగోలు జిఆర్‌పి పోలీసులకు అప్పగించారు.

SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM, TIRUPATI
(Women's University)
CENTRE FOR DISTANCE AND ONLINE EDUCATION (CDOE)
(Recognized by the Distance Education Bureau)
Accredited by NAAC with 'A+' Grade

Admission Notification for the Academic year 2025-26, Academic Session beginning January-February, 2026

Applications are invited from eligible women candidates for admission into the following courses;

UG Courses: B.Ed, PG Courses : M.Com, M.A Telugu, M.A Music, Diploma Courses: B.Ed Additional Methodology, Diploma in Music-Sankeertana, Varnam, Annamayya Antarangam.

For details of the courses, prospectus, eligibility and fee particulars visit the web site: www.spmvv.ac.in. Last date for submission of application through online is 19-01-2026.

DIRECTOR

సరదాకి కూడా వద్దు!

శివ, కార్తీక్ మంచి స్నేహితులు. కార్తీక్ కొంచెం బొద్దుగా ఉండేవాడు. దీంతో బడిలో శివ, కార్తీక్‌ని ఎక్కిరించేవాడు. 'ఒరేయ్ బండ కార్తీక్' అని 'కొండ కార్తీక్' అని ఏడిపించేవాడు. అందరిముందూ అలా పిలుస్తుంటే కార్తీక్ బాధపడేవాడు. మౌనంగా కన్నీళ్లు పెట్టుకొనేవాడు.

ఒకరోజు శివ బడి నుంచి ఇంటికి వస్తున్నాడు. రోడ్డు దాటుతున్నప్పుడు ఓ బైక్ వచ్చి శివని ఢీ కొట్టింది. శివ అమాంతం రోడ్డు మీద పడిపోయాడు. కాలికి బాగా దెబ్బ తగిలింది. డాక్టర్ కట్టు కట్టారు. పరీక్షలు కావడంతో శివ అలానే కుంటుకుంటూ బడికి వచ్చాడు.

కార్తీక్ అది చూసి, 'కుంటి శివ! కుంటి శివ!' అని గేలి చేసాడు. మిగతా పిల్లలు గొల్లున నవ్వారు. ఇదంతా గమనిస్తున్న లెక్కల మాస్టారు రాజు సార్ ఇలా అన్నారు. 'చూసావా? శివా! ఇతరులని ఎక్కిరించడం సులువు. అది మన దాకా వస్తే ఆ బాధ అర్థం అవుతుంది' అన్నారు.

శివకి తన తప్పు తెలిసి, తలదించుకున్నాడు. మాస్టర్ సమక్షంలో కార్తీక్‌ని 'క్షమించు' అని

అడిగాడు. 'అరె శివ నేను పడుతున్న బాధ ఎలా వుంటుందో నీకు తెలియాలి అని అలా పిలిచాను. నిజంగా నిన్ను వెక్కిరించాలని నేను ఎప్పుడూ అనుకోను. సరేనా' అని శివని కార్తీక్ గట్టిగా హత్తుకున్నాడు. శివలో వచ్చిన మార్పు చూసి మాస్టారు, పిల్లలు అందరూ సంతోషపడ్డారు.

- ఐనకోట రవి కుమార్, నెల్లూరు, 97048 00096.

దేని నీడ ఏది?

పిల్లలూ, ఇక్కడ మిమ్మీ రకరకాల ఫోజుల్లో ఉంది. ఎదురుగా వాటి నీడలు ఉన్నాయి. దేని నీడ ఏదో కనిపెట్టి జతచేయండి.

నేను గీసిన బొమ్మ

బంగారి అక్షర,
6వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లక్ష్మీ పూర్, ఆదిలాబాద్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సరదాగా గణితం.. గుర్తుండు జీవితకాలం

నిజజీవితంలో ప్రతి చర్యా గణితంతోనే ముడిపడివుంటుంది. నిత్యావసరాలు, కిరాణా సరుకులు, మార్కెట్ అవసరాలు, దుకాణాలు, షాపులకు ఇలా ఏదో అవసరంపై ఎక్కడికి వెళ్లినా కొనుగోళ్లు, అమ్మకాలు లెక్కల్లోకే వస్తాయి. దుకాణాల్లో ఇచ్చే ఆఫర్లు, డిస్కౌంట్లు తెలిసిందే. ఇలాంటి విషయాలను సబ్జెక్టు అంశాలుగా విద్యాలయాల్లో చేయిస్తే ప్రతి విద్యార్థికి సులభంగా అర్థమవుతుంది. పిల్లలతోనే దుకాణాలు ఏర్పాటుచేయటం, అమ్మకందారులు, కొనుగోలు దారులూ వారే ఉండేలా చేస్తే మార్కెట్ చిత్రం ఆవిష్కృతమవుతుంది.

గణితానికీ మానవ జీవితానికి విడదీయరాని బంధం ఉంది. ప్రతీ విషయానికి లెక్కలే. పుట్టింది మొదలు తుదిశ్వాస విడిచే వరకూ అన్నింటికీ లెక్కలే ఆధారం. అయినా గణితమంటే చిన్నతనం నుంచి ప్రతి ఒక్కరిలోనూ తెలియని భయం. కానీ ఇష్టపడి చదివి, సాధన చేస్తే లెక్కలంత సులువైన పాఠ్యాంశం లేదు. విద్యార్థుల్లో గణితంపై భయాన్ని పోగొట్టి ఆ అయిష్టాన్ని ఇష్టంగా మార్చితే జీవితంలో ఉన్నత స్థానంలోకి చేరొచ్చు. నిరంతరం ప్రోత్సహిస్తూ సాధన చేయించి ఫార్ములాలు నేర్పిస్తుంటే చక్కగా నైపుణ్యత సాధిస్తారు. పిల్లలకు తరగతిలో పాఠాలు విన్నా వీడియోల ద్వారా మరోసారి ఫార్ములాలను చూపించినా బాగా గుర్తుంటుంది. రోజువారీ జరిగే వివిధ అంశాలను అన్వయిస్తూ ప్రాజెక్టులు తయారు చేయిస్తూ విద్యార్థులకు సబ్జెక్టు అంశాలను సులువుగా అర్థమయ్యేలా వివరిస్తున్నారు.

సులభమైన పద్ధతుల్లో...

అంశాలు నేర్పించటం, సూత్రాలను బట్టీ తరహాలో కాకుండా అంకెలు, సంజ్ఞల రూపంలో చెప్పించటం, సబ్జెక్టులో వెనుకబడిన విద్యార్థులకు సైతం అర్థమయ్యే రీతిలో స్వేచ్ఛగా భావవ్యక్తీకరణకు అవకాశం కల్పిస్తే వారు కూడా ఉత్సాహంగా కృత్యాల్లో పాల్గొనటం, మాట్లాడటం, చర్చించటం ద్వారా సులభంగా లెక్కలు చేసేస్తుంటారు. వ్యక్తిగతంగానూ, జట్టు కృత్యంగా చేయిస్తే మెరుగైన ఫలితాలు వస్తుంటాయి. మేము కూడికలు, గుణింతాలు, తీసివేతలు, భాగాహారాలు, ఆరోహణ, అవరోహణ అంశాలను తను చెప్పటమే కాకుండా పిల్లలు ఆడుతూ పాడుతూ వాటిని గుర్తు పెట్టుకునేలా వారితోనే చెప్పించేందుకు ప్రయత్నిస్తున్నాం. సూత్రాలు, పీరియాడిక్ టేబుళ్ల సులభంగా ఆటలు, పాటల్లోనూ జొప్పించి చేయిస్తుంటాం.

పిల్లల్లో భయాన్ని పోగొడుతూ...

పాఠశాలలు, కళాశాలల్లో చూడగానే విద్యార్థులు తెలుసుకునేలా గోడలపైనా, తరగతి గదుల్లో ఆకర్షణీయంగా పెయింటింగ్ ఉంటే చక్కగా గణింతాలు మననం చేసుకోవటానికి వీలుంటుంది. ప్రాజెక్టులు, సరికొత్తగా నమూనాలు చేయించి మ్యాథ్స్‌ల్యాబ్‌లో భద్రపరుస్తున్నాం. చిన్నప్పుడు బేసిక్స్‌పై పట్టురాకపోతే ఉన్నత చదువులకు వెళ్లినప్పుడు కష్టంగా అనిపిస్తుంది. అందుకే నిరంతరం

ఫార్ములాలను నేర్పించటం, ప్రాక్టీస్ చేయిస్తుండటం, ఎప్పటిది అప్పుడే చేయటం, నైపుణ్యాలను మెరుగుపర్చుకోవటం, శ్రద్ధవహించడం, తరగతి సమయంలో ప్రశ్నలు అడగటానికి లేదా సహాయం కోసం ఉపాధ్యాయులు, అధ్యాపకులతో మాట్లాడటానికి అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నాం.

కృత్యాలతో సులువు

ఇంట్లోనూ, విద్యాలయాల్లోనూ గణితంపైన ఆసక్తి పెంచడానికి, వాళ్ల గణిత ప్రపంచాన్ని అన్వేషించడానికి ఆటలు, పజిల్స్ డిజైన్ చేయించాలి. గణిత ప్రయోగశాల ద్వారా గణిత సూత్రాలను కృత్యాల (యాక్టివిటీ)ద్వారా చూపి ఎంతో సులువుగా అర్థమయ్యేలా చేయించాలి. గణితం, మ్యాథ్ మ్యాజిక్ విభాగాల్లో అనేక నమూనాలను అభివద్ధి చేయిస్తున్నాం. తలుచుకున్న అక్షరం చెప్పడం, బీజగణిత సూత్రాలను నిరూపించడం, 'పై' విలువను ప్రయోగాత్మకంగా కనుక్కోవడం, వృత్తం, త్రిభుజం, చతురస్రం..వీటి వైశాల్యాలను, చుట్టుకొలతలను కృత్యాధార పద్ధతిలో కనుక్కోవడం... ఇలా ఎన్నో రకాల నమూనాలు మా గణిత ల్యాబ్‌ల్లో పిల్లలకు అందుబాటులో ఉంచాం.

నిత్యజీవిత సందేశంగా...

నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలకు అనుసంధానం చేయటంద్వారా గణితాన్ని సులభంగా వివరించొచ్చు. అందుకు కావాల్సిన నమూనాలను ఉపాధ్యాయులు రూపకల్పన చేసి చెప్పటం ద్వారా గణిత మేధావుల్ని తయారు చేయొచ్చు. గణితాన్ని ఇష్టమైన అంశంగా మార్చాలంటే విద్యార్థులతోపాటు ఉపాధ్యాయుల్లోనూ తపన, శ్రమ, అదనపు సమయం కేటాయించడం, ఓర్పు వంటి లక్షణాలు ఉండాలి. అప్పుడే ఏది చదవమన్నా చదివేస్తాం కానీ.. మ్యాథ్స్ మాత్రం కొంచెం కష్టమని చెప్పేవాళ్లు కూడా ఆ గణితాన్నే అలవోకగా చేసేస్తుంటారు. యాదృశ్యకంగా అంకెల స్వేర్ రూట్‌ను ఇచ్చినా అతి తక్కువ సమయంలో చేసేస్తుంటారు. క్లాస్‌లో చెప్పిన లెక్కలే కాకుండా పిల్లలే సొంతంగా ప్రశ్నలు తయారు చేసుకొని వాటిని సాధించడానికి ప్రయత్నించేలా ప్రోత్సహిస్తే మేథ్స్ సబ్జెక్టుపై సరైన అవగాహన వస్తుంది. అస్సలు బట్టీ పట్టకూడదు. దాని అంతరార్థాన్ని అర్థం చేసుకొని చదవాలి. ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలి. అప్పుడే బాగా నేర్చుకోగలం. సాధన చేస్తే గణితమే అన్నింటి కంటే సులభంగా ఉంటుంది.

ఆటపాటలతో బోధన

కొన్ని చిట్కాలు పాటిస్తే పిల్లల్లో ఉండే భయాన్ని పోగొట్టొచ్చు. ఏ అంశాన్నైనా సరదాగా చేయిస్తే పిల్లలు సులభంగా గుర్తుంచుకుంటారు. లెక్కలను పాఠంలా కాకుండా ఒక ఆటలా నేర్పించాలి. అందుకే వారికి కార్డ్ గేమ్, సుడోకు, బోర్డు గేమ్‌లు, కలర్ చార్ట్‌లు వంటివి చూపిస్తూ చెప్పాలి. అప్పుడే వాటిపై ఆసక్తి పెంచుకుంటారు. ఆటలతో వారిలో నైపుణ్యాలు మెరుగుపడతాయి. లెక్కలపై ఆసక్తి పెరుగుతుంది. నిజానికి మనం రోజూ చేసే పనుల్లోనే లెక్కలు దాగున్నాయని వారికి తెలియజేస్తే చాలు. ఉదాహరణగా కూరగాయలు కొనడం, తోటి పిల్లలకి ఎత్తూ, బరువులు కొలవడం నేర్పించండి. వారికిచ్చే పాకెట్ మనీని పిగ్గీ బ్యాంక్‌లో దాచుకుని ప్రతి నెలా ఎంత మొత్తం పెరిగిందో లెక్కేసి చెప్పమనొచ్చు. సులభమైన వర్క్‌షీట్లతో సాధన ప్రారంభించి క్రమంగా కష్టంగా ఉండే సమస్యలను పరిష్కరించేలా చూడాలి. కోప్పడకుండా వివరిస్తే తిరిగి ప్రయత్నించాలనే ఉత్సుకత పెరుగుతుంది. గణితంలో కాన్సెప్ట్‌ని అర్థం చేసుకుంటే చాలు, కంఠతా పట్టాల్సిన పనిలేదు. ఇంట్లో పెద్దలు పిల్లలకు లెక్కల్లో పునాది వేయాలి. ఎక్కాలు నేర్పిస్తే ఇంకెంతో సులభంగా వస్తాయి. ఆల్జీబ్రా, జామెట్రీ అంశాలతోపాటుగా గణితంలోని వివిధ అంశాలపై అవగాహన పెంచుకుంటే మరింత ఉన్నతంగా తయారుకాగలం. ఇంట్లో తల్లిదండ్రులిద్దరికీ గణితంలో ప్రవేశం ఉంటే పిల్లలు కూడా మరింత ఉన్నంతగా రాణించటానికి అవకాశం ఉంటుంది. అమ్మ, నాన్నల దగ్గరే గణితం నేర్చుకుంటే పిల్లలు కూడా లెక్కలు చేయడాన్ని హాబీగా మార్చుకుంటారు. ఏటేటా జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీ రామానుజన్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మ్యాథ్స్ ప్రదర్శనలు విజయవంతంగా నిర్వహిస్తున్నాం.

- డాక్టర్ సూర్య కనకదుర్గ ఆకెళ్ల
ప్రిన్సిపల్, ఎస్ఆర్ఎస్‌వి బీఈడీ కళాశాల, కొత్తపేట, వన్‌టౌన్, విజయవాడ.

రంగవల్లులకు స్వాగతం!

సంక్రాంతి పండుగ హడావిడిలో ముగ్గులది ప్రత్యేక స్థానం. మరి ఇంకెందుకు ఆలస్యం? చకచకా ముగ్గులు వేసేయండి. 'జీవన' పాఠకులతో పంచుకోండి. తెల్ల కాగితంపై పెన్సిల్ లేదా బాల్‌పాయింట్ పెన్నుతో వేసిన ముగ్గులకు రంగులు నింపి పంపండి. అందరికీ అర్థమయ్యేలా నిలువు, అడ్డం చుక్కల వివరాలు కూడా పేర్కొనండి. మీ పేరు, చిరునామా, ఫొటో, ఫోన్ నెంబరు కచ్చితంగా పంపాలి. మెయిల్ ద్వారా పంపేవారు పూర్తి చిరునామా పంపాలి.

మా చిరునామా

రంగవల్లి

ప్రజాశక్తి దినపత్రిక, ప్రజాశక్తి భవనం, అరవింద హై స్కూలు దగ్గర, అమరారెడ్డి కాలనీ, తాడేపల్లి - 522501, గుంటూరు జిల్లా.

మెయిల్ ఐడి : jeevanapageps@gmail.com, వాట్సాప్ : 83329 25496

GENERAL INTELLIGENCE AND REASONING

SSC GD CONSTABLE EXAMS MODEL PAPER

GUNTURU SYAM, CHAIRMEN, SYAM INSTITUTE , KAKINADA, CELL : 9848136254, 9848256254

1. A paper is folded and punched as shown below. How will it appear when unfolded?

క్రింద చూపిన విధంగా ఒక కాగితాన్ని మడిచి, కత్తిరించారు. తరువాత కాగితం తెరిచినప్పుడు అది ఎలా కనిపిస్తుంది?



2. In a certain code language,
'A + B' means 'A is the daughter of B',
'A - B' means 'A is the brother of B',
'A × B' means 'A is the wife of B' and
'A ÷ B' means 'A is the father of B'.
Based on the above, how is P related to T if 'P + Q ÷ R × S - T' ?

A). Brother's wife's sister
B). Wife's sister
C). Brother's wife's mother
D). Wife's mother

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో,
'A + B' అంటే 'B యొక్క కుమార్తె A',
'A - B' అంటే 'B యొక్క సోదరుడు A',
'A × B' అంటే 'B యొక్క భార్య A' మరియు
'A ÷ B' అంటే 'B యొక్క తండ్రి A'.
పైన పేర్కొన్న దాని ఆధారంగా, 'P + Q ÷ R × S - T' అయితే T కి P ఏమవుతారు ?

A). సోదరుడి భార్య యొక్క సోదరి
B). భార్య యొక్క సోదరి C). సోదరుడి భార్య యొక్క తల్లి
D). భార్య యొక్క తల్లి

3. DSXL is related to FUZN in a certain way based on the English alphabetical order. In the same way, GMUB is related to IOWD. To which of the following is TFON related, following the same logic?

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో DSXL ను FUZN గాను, GMUB ను IOWDగాను కోడ్ చేశారు. అయితే అదే కోడ్ భాషలో TFON ను ఏ విధంగా కోడ్ చేస్తారు ?

A). SEQP B). VHQP
C). SENM D). VHNM

4. What will come in the place of the question mark (?) in the following equation, if '+' and '-' are interchanged and '×' and '÷' are interchanged?

కింది సమీకరణంలో '+' మరియు '-' లను పరస్పరం మార్చుకుని, '×' మరియు '÷' లను పరస్పరం మార్చుకుంటే, ప్రశ్న గుర్తు (?) స్థానంలో ఏమి వస్తుంది ?

19 + 55 × 5 - 7 ÷ 3 = ?

A). 33 B). 41 C). 29 D). 37

5. Eight people are sitting in two parallel rows containing 4 people each in such a way that there is equal distance between adjacent persons.

In row 1- L, M, N and O are seated and all of them are facing south.

In row 2- P, Q, R and S are seated and all of them are facing north.

Thus, each person faces another person from the other row. Q sits to the immediate right of S. Only two people sit between L and M. S faces L. The one who faces N, sits to the immediate left of P. R does not sit at any of the extreme ends.

Who among the following faces O?

ఎనిమిది మంది వ్యక్తులు రెండు సమాంతర వరుసలలో 4 మంది చొప్పున కూర్చున్నారు. తద్వారా ప్రక్కనే ఉన్న వ్యక్తుల మధ్య సమాన దూరం ఉంటుంది.

1వ వరుసలో- L, M, N మరియు O కూర్చుని ఉన్నారు మరియు వారందరూ దక్షిణం వైపు చూస్తున్నారు.

2వ వరుసలో- P, Q, R మరియు S కూర్చుని ఉన్నారు మరియు వారందరూ ఉత్తరం వైపు చూస్తున్నారు.

ఈ విధంగా, ప్రతి వ్యక్తి మరొక వరుస నుండి మరొక వ్యక్తికి అభిముఖంగా ఉంటాడు. Q, S యొక్క తక్షణ కుడి వైపున కూర్చుంటాడు. L మరియు M ల మధ్య ఇద్దరు వ్యక్తులు మాత్రమే కూర్చుంటారు. S, L కి అభిముఖంగా ఉన్నాడు. Nకి ఎదురుగా ఉన్న వ్యక్తి, Pకి తక్షణం ఎడమ వైపున కూర్చున్నాడు. R ఏ చివరలోనూ కూర్చోడు.

Oకి అభిముఖంగా ఉన్నవారు ఎవరు?

A). P B). S C). R D). Q

6. What should come in place of the question mark (?) in the given series?

ఇచ్చిన శ్రేణిలో ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది ?

878, 880, 884, 890, 898, ?

A). 904 B). 906
C). 908 D). 910

7. Select the Venn diagram that best illustrates the relationship between the following classes.

Married, Women, Doctors

కింది తరగతుల మధ్య సంబంధాన్ని ఉత్తమంగా వివరించే వెన్ చిత్రాన్ని ఎంచుకోండి.

వివాహితులు, మహిళలు, వైద్యులు



8. In a certain code language, 'MRGF' is coded as '15-20-9-8' and 'YDXB' is coded as '27-6-26-4'. What is the code for 'JWAS' in the given code language?

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, MRGFను '15-20-9-8' గా మరియు YDXB ను '27-6-26-4' గా కోడ్ చేస్తారు. ఇచ్చిన కోడ్ భాషలో JWAS యొక్క కోడ్ ఏమిటి?

A). 14-27-5-23 B). 11-23-2-22
C). 12-25-3-21 D). 16-28-6-24

9. DKSO is related to CIPK in a certain way based on the English alphabetical order. In the same way, LAPZ is related to KYMV. To which of the given options is EYGN related, following the same logic?

DKSO అనేది ఆంగ్ల అక్షర క్రమం ఆధారంగా ఒక నిర్దిష్ట మార్గంలో CIPKకి సంబంధించినది. అదే విధంగా, LAPZ అనేది KYMVకి సంబంధించినది. అదే లాజిక్‌ని అనుసరించి ఇచ్చిన ఎంపికలలో EYGN దేనికి సంబంధించినది ?

A). BWDK B). DWDJ
C). BVDK D). CVCI

10. Identify the figure given in the options, which when put in place of the question mark (?) will logically complete the series.

ఈ క్రింది ఇవ్వబడిన ప్రశ్నలోని పటాలు శ్రేణిని అనుసరిస్తున్నాయి. అయితే అందులో ప్రశ్నాగుర్తు (?) స్థానంలో వచ్చే పటాన్ని గుర్తించండి.



11. The position(s) of how many letters will remain unchanged if each letter in the word SCRAMBLE is arranged in the English alphabetical order?

A). Three B). None C). One D). Two

SCRAMBLE అనే పదంలోని ప్రతి అక్షరాన్ని ఆంగ్ల అక్షర క్రమంలో అమర్చినట్లయితే ఎన్ని అక్షరాల స్థానం(లు) యథాతథంగా ఉంటాయి ?

A). మూడు B). ఏదీలేదు C). ఒకటి D). రెండు

12. What should come in place of the question mark (?) in the given series?

ఇచ్చిన శ్రేణిలో ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది ?

83, 95, 108, 122, 137, ?

A). 148 B). 153 C). 166 D). 172

13. A dice has its faces marked by letters C, L, A, U, T and E. Two positions of the same dice are shown in the given figures. Which face is opposite to face A?

ఒక పాచిక యొక్క ముఖాలు C, L, A, U, T మరియు E అక్షరాలతో గుర్తించబడ్డాయి. ఒకే పాచిక యొక్క రెండు స్థానాలు క్రింది బొమ్మలలో చూపించబడ్డాయి. A ముఖానికి ఎదురుగా ఉన్న ముఖంపై ఏ అక్షరం వస్తుంది ?

A). T B). E C). C D). U

15. Seven people A, B, C, D, E, F and G are sitting in a straight line facing the north(but not necessarily in the same order). G and C are sitting at the ends of the line not necessarily in the same order. F is sitting to the immediate right of G and the immediate left of D. E is sitting to the immediate right of D. A is sitting second to the right of E. B is sitting second to the left of C. Who is sitting between B and C?

A, B, C, D, E, F మరియు G అనే ఏడుగురు వ్యక్తులు ఉత్తరాభిముఖంగా సరళ రేఖలో కూర్చున్నారు (కానీ తప్పనిసరిగా ఒకే క్రమంలో కాదు). G మరియు C లు ఆ వరుసలో చివరన కూర్చున్నారు కానీ అదే వరుస క్రమంలో లేరు. F, G కి తక్షణ కుడి వైపున మరియు Dకి తక్షణ ఎడమ వైపున కూర్చున్నాడు. E, D కి తక్షణ కుడి వైపున కూర్చున్నాడు. A, E కి కుడి వైపున రెండవ స్థానంలో కూర్చున్నాడు. B, C కి ఎడమ వైపున రెండవ స్థానంలో కూర్చున్నాడు. B మరియు C మధ్య ఎవరు కూర్చున్నారు?

A). E B). F C). A D). D

ANSWRS :
(1) A (2) A
(3) B (4) A
(5) B (6) B
(7) C (8) D
(9) A (10) D (11) C (12) B (13) D (14) C

"తను చెప్పదలచుకున్న సంగతి తనకే స్పష్టంగా తెలీనప్పుడు, తన చాతగాని తనాన్ని, అర్థ అస్పష్టతనీ ఛందస్సు చీరల వెనకా, అలంకారాల మధ్యా, కఠిన పదాల బురఖాల్లోనూ దాచి మోసగించాలని చూస్తాడు కవి. ముఖ్యంగా సహజ సౌందర్యం తక్కువైనప్పుడు!"

- చలం

గాలి పోరాటం

గాలికి గాలాడ్డం లేదని
ఒక సుడిగాలి కబురొచ్చింది-
ఏదో ఊపిరాడనట్టు దగ్గొచ్చి
స్కూల్లో ఉన్న మనవరాలు గుర్తుకొచ్చింది-
అమ్మాయికి చెప్పాలి
అన్నం బాక్స్‌తో పాటు
ఆక్సిజన్ బాక్స్ కూడా పెట్టమని
ఒక మాస్క్ కొని పెట్టమని

రాజధాని నగరం
పార్లమెంటు ముందు మోకరిల్లిందని
వార్త మోసుకొచ్చిన పత్రిక
మా గుమ్మం దగ్గర పాములా కదులుతూ కనపడింది-
పార్లమెంటుని తమ సేఫ్టీ కోసం
స్పేస్‌లో కట్టుకోడానికి
ఇంజనీర్లతో సైంటిస్టులతో
సమావేశంలో పాలకులు
బిజీగా ఉన్నారట-
వారి బ్యాంకు ఎకౌంట్లలో
గుడ్లు పొదుపుతూ
కార్పొరేట్ కొండచిలువలు
కునుకు తీస్తున్న దృశ్యం
సోషల్ మీడియాలో
వైరల్ అయినట్టు మరో వార్త-

ఐదేళ్లకోసారి సార్వత్రిక శవ పరీక్షలు
సజీవ నిర్జీవ దేహాల జాతర
పర్యావరణం పాడె మీద
ప్రజాస్వామ్యం ఊరేగింపు
పసుపు పూసిన కొరడాలతో
మహా నాయకుల ప్రదర్శన
అధినాయకుని నాన్ బయోలాజికల్ అహంకారానికి
సాష్టాంగ ప్రమాణం చేస్తున్న
శల్యావశిష్ట స్వాతంత్ర్యం

నగరాల నుండి మనుషులా
మనుషుల నుండి నగరాలా
ఎవరు ముందు పారిపోవాలో తెలియక
ఒక సందిగ్ధ సందర్భంలో
నలిగిపోతున్న కాలానికి
మరో అకాల కానుపు-
దేశమంతా కాలుష్యం పురిటి కంపు

నాన్నలారా! మీరు మాత్రం
పిల్లల కోసం ఆస్తులు సరే
కాస్త ఆక్సిజన్ కూడా కూడబెట్టండి
ఇక మీ ఆరాటాలు పక్కనబెట్టి
గాలి పోరాటాలు
మొదలు పెట్టండి!
మంచు ముసుగు.. వెన్నెల నవ్వు..
గుర్తు పట్టలేరు
గాల్లో కాపు కాసిన మృత్యువుని!

- ప్రసాదమూర్తి, 84998 66699

వెన్నెలా వెన్నెలా

ఎప్పుడూ వెన్నెలని
చూస్తుంటే దుఃఖమూ వస్తుంది
ధైర్యమూ ఆవహిస్తుంది
ఒక్కసారిగా ఆకాశమంతా
వెలిగిన తాను
మరలా తరిగిపోతూ
చీకటిగా మారిపోతూ బాధిస్తుంది
అలా వెనక్కి తిరిగి చూసుకుంటే
మన చుట్టూ ఎన్ని ఆటూ పోట్లు కదా!

అయినా ఈ సుదీర్ఘ ప్రయాణం
నువ్వో నేనో పక్కకు ఒరిగినంత మాత్రాన
ఆగేది కాదు కదా
వెన్నెలా వెన్నెలా
అని పలవరించకుండా
కలవరించకుండా వుండలేని అశక్తున్ని కదా

ఈ నది అలలలో ప్రతిబింబమవుతూ
ప్రవహిస్తున్నాను
చివరి ఊపిరి వరకూ...

- కెక్యూబ్ వర్మ, 94934 36277

కవిసంధ్య - సుధామ కవితల పోటీ - 2026

మార్చి 21 ప్రపంచ కవితా దినోత్సవ సందర్భంగా కవి సంధ్య - సుధామ సంయుక్త నిర్వహణలో వచన కవితల పోటీని నిర్వహిస్తున్నాం. ప్రథమ బహుమతి : రూ.3000, ద్వితీయ బహుమతి రూ.2000, తృతీయ బహుమతి రూ.1500, ప్రోత్సాహక బహుమతులు 5 కవితలకు ఒక్కొక్క దానికి రూ.500. కవితల ఇతివృత్తం వర్తమాన సామాజిక పరిస్థితులను ప్రతిబింబించేదిగా వుండాలి. కవిత రెండు పేజీల నిడివికి మించరాదు. ఒక కవి ఒక కవితను పోస్టు, కొరియర్ ద్వారా మాత్రమే 20 ఫిబ్రవరి 2026లోగా పంపాలి. బహుమతుల ప్రదానం మార్చి 22వ తేదీ ఆదివారం జరిగే ప్రపంచకవితా దినోత్సవ సభలో ఉంటుంది. కవితలు పంపవలసిన చిరునామా : దాట్ల దేవదానం రాజు, కన్వీనర్, కవి సంధ్య కవితల పోటీ, జక్రియ నగర్, యానాం (పోస్టు), పిన్ : 533464, తూర్పు గోదావరి జిల్లా. ఫోన్ : 94401 05987.

- కవిసంధ్య, యానాం

సాహితీకిరణం ఉగాది కవితల పోటీ

శ్రీ కార్తీక డెవలపర్స్, సాహితీకిరణం సంయుక్త ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర జాతీయ స్థాయి ఉగాది కవితల పోటీ నిర్వహిస్తోంది. ప్రథమ బహుమతి రూ. 2500, ద్వితీయ బహుమతి రూ. 2000, తతీయ బహుమతి రూ. 1500 ,రెండు ప్రత్యేక బహుమతులు: ఒక్కొక్కటి రూ. 1000. కవిత సామాజిక అంశానికి చెందినదై ఉండాలి. 20 - 30 లైన్ల మధ్యలో ఉండాలి. కవిత ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదనీ, ఏ బ్లాగులోనూ పెట్టలేదనీ, మరెక్కడా పరిశీలనలో లేదనీ హామీపత్రం జతపరచాలి. కవితలు పంపవలసిన ఆఖరుతేది : 31.01.2026. పంపాల్సిన చిరునామా : ఎడిటర్, సాహితీకిరణం, ఇం.నెం.11-13-154, అలకాపురి, రోడ్‌నెం.3,హైదరాబాద్-500102. ఫోన్ : 94907 51681. గెలుపొందినవారు గుంటూరు జిల్లా పొత్తూరులో జరిగే 'ఉగాది సంబరాలు' సభలో పాల్గొని బహుమతి స్వీకరించవలసి ఉంటుంది.

- పొత్తూరి సుబ్బారావు

28న ఖమ్మంలో ఓల్గా ఆత్మీయ అభినందన సభ

ఖమ్మం 'స్వేచ్ఛావరణం' మహిళాబృందం ప్రసిద్ధ రచయిత్రి ఓల్గా సాహిత్య ఉత్సవాన్ని ఖమ్మం వేదిక ఫంక్షన్ హాల్లో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నది. ఇందులో ఓల్గా సాహిత్య పరిచయ పుస్తకం 'ఓల్గా తీరం' ఆవిష్కరించనున్నారు. ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడెమీ తెలుగు విభాగం కన్వీనర్ సి.మృణాళిని, సాహితీవేత్తలు పాల్గొంటారు. ఈ సందర్భంగా ఓల్గా రచించిన రూపకాలు ప్రదర్శించబడతాయి.

- సుమతి, సునంద

మత సామరస్య పరిశోధకుడు సయ్యద్ నశీర్ అహమ్మద్

"చెట్ట పట్టాల్ పట్టుకొని/ దేశస్థులంతా నడువవలెనోయి
అన్నదమ్ములవలెను జాతులు/
మతములన్నీ మెలగవలెనోయి
మతం వేరైతే నేమోయి? /మనసులొకటై మనుషులుంటే
జాతమన్నది లేచి పెరిగి /లోకమున రాణించునోయి.

(గురజాడ అప్పారావు : దేశభక్తి గేయం- 1910)



సయ్యద్ నశీర్ అహమ్మద్... ఇప్పుడు ఈ పేరు తెలుగునాటనే కాదు; భారతదేశ వ్యాప్తంగా అందరికీ తెలిసిన పేరు. వ్యక్తిగా కన్నా తాను రాసిన చరిత్ర గ్రంథాల ద్వారా ఆయన అందరికీ బంధువయ్యారు. ఏ దేశ చరిత్ర రచన అయినా ఎప్పటికీ పరిపూర్ణం కాదు. చరిత్ర రచన ఎప్పుడూ ఒక కొనసాగింపే. ఏ దేశ చరిత్రను ఎవరు రచించినా కొన్ని ఖాళీలు మిగిలి పోతూనే ఉంటాయి. ఆ ఖాళీలను పూరించుకుంటూ పోవడమే అందరి కర్తవ్యం. మిత్రులు సయ్యద్ నశీర్ అహమ్మద్ చేస్తున్న పనే అదే.

సయ్యద్ నశీర్ 1955 డిసెంబర్ 22న నెల్లూరు జిల్లాలో ఒక వ్యవసాయ కుటుంబంలో పుట్టారు. ఎం.కాం, ఎల్ఎల్‌బి, సాహిత్య రత్న (హిందీ), జర్నలిజం డిప్లొమా చదివారు. 1975 మంచి సాహిత్య రచనలు ప్రారంభించారు. అత్యవసర పరిస్థితి కాలంలో 'మరో ప్రపంచం' అనే రాత పత్రికలో ఆయన కవితలు రాయడం మొదలు బెట్టారు. తర్వాత వివిధ అచ్చు పత్రికల్లో కవితలు, కథలు రాశారు. కార్టూన్లు వేశారు. క్రమంగా సాహిత్య, సామాజిక వ్యాసాలు రాయడం మొదలుబెట్టారు. వేదాంతం సీతారామాధానితో కలిసి 'మరో ప్రపపంచం', 'భేరి' లిఖిత మాస పత్రికలు నిర్వహించారు. 2006 నుండి కొన్నాళ్లు 'ఇండియా' మాసపత్రికను ప్రచురించారు.

ఈ నేపథ్యంలో నశీర్ భారతదేశ చరిత్ర నిర్మాణంలో, మరీ ముఖ్యంగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భారతీయ ముస్లిం ప్రజల చారిత్రాత్మక పాత్రను గురించి పరిశోధన చేయడం ఆరంభించారు. దీనిని తక్షణ ప్రేరణ అప్పుడప్పుడే ఉత్తర భారతంలో సంభవించిన దుష్పరిణామాలు కావొచ్చు. ఆ తర్వాత గుజరాత్ మారణకాండ కావొచ్చు. నశీర్ తన పరిశోధనల ద్వారా భారతదేశ చరిత్ర నిర్మాణం ఒక కులం లేదా మతం ద్వారా జరిగింది కాదని, అది ఒక సమిష్టి కృషి అని రుజువు చేస్తున్నారు.

'భారత స్వాతంత్ర్య సమరంలో ముస్లిముల పాత్ర' అనే ఒక్క విషయంపై ఆయన కొన్ని వేల పుటల్లో 25 గ్రంథాలు రచించారు. ఈ రచనలు చేయడంలో ఆయన ఉద్దేశ్యాలు రెండుగా కనిపిస్తాయి. 1. భారతదేశ చరిత్రలో ఖాళీల పూరణ. 2. భారత స్వాతంత్ర్య సమరం భారత ప్రజలందరూ చేసిన పోరాటమని రుజువు చేయడం. హిందూ- ముస్లిం సఖ్యతను చాటిచెప్పడం. బహుళత్వంలో ఏకత్వాన్ని రుజువు చేయడం.

చరిత్రను గుర్తు చేసి వర్తమాన సమాజ నడకను, నడతను సరిదిద్దడం మంచి ఆశయమే. నశీర్ ఆ పని చేస్తున్నారు. ఆ గ్రంథాల్లో ఆయన ఎవరినీ నిందించలేదు. చరిత్రను చరిత్రగా చెప్పారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లిములు, ముస్లిం మహిళలు చేసిన పోరాటాలను వెలికితీశారు. ప్రత్యేకించి భారత స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రప్రదేశ్ ముస్లిముల పాత్రను అన్వేషించారు. 1857 నాటి ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో ముస్లిముల పాత్రను వివరించారు. సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్‌లో ముస్లింల క్రియాశీల పాత్రను వర్ణించారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో శిక్షకు గురై అండమాన్ జైలుకు పంపబడిన ముస్లింల వివరాలను సేకరించారు. 'అక్షర శిల్పులు' పేరుతో ముస్లిములైన తెలుగు రచయితలను పరిచయం చేశారు. ప్రత్యేకించి ఉమర్ అలిషా సాహిత్యాన్ని లోతుగా అధ్యయనం చేశారు. మహాత్మా గాంధీతో కలిసి ఉద్యమించిన ముస్లిం సహచరులను గురించి రాశారు. గాంధీజీ ప్రాణరక్షకుడుగా అన్సారీ నిర్వహించిన పాత్రను చెప్పారు. అషాఖుల్లాఖాన్ జీవితాన్ని లోతుగా అధ్యయనం చేశారు. స్వతంత్ర భారత తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని రచించారు. నశీర్ చేసిన చరిత్ర అధ్యయనం బహుముఖీనమైనది, వైవిధ్యభరితమైనది. ఆయన గ్రంథాలన్నీ భారతదేశంలో హిందూ - ముస్లిముల ఐక్య జీవితాన్ని పునర్నాణం చేసేవే. చాలామందికి తెలియని, తెలిసో తెలియకో విస్మరింపబడిన సామాజికాంశాలను తెలియచేసేవే.

సయ్యద్ నశీర్ తెలుగులో రాసిన ఈ గ్రంథాలు అనేక ఇతర భారతీయ భాషల్లోకి, ఆంగ్లంలోని అనువాదమవుతున్నాయి. ఆయన వ్యాసాలు అనేక ప్రత్యేక సంచికలలో చేరుతున్నాయి. ఆయన తన రచనలను అనేక రూపాల్లో, అనేక మాధ్యమాల్లో వ్యాపార, వాణిజ్య దృష్టి లేకుండా పాఠకులకు అందుబాటులోకి తెస్తున్నారు. తన రచనలు భారతీయులు చదవాలని, భారతదేశంలో మత సామరస్యం వెల్లివిరియాలన్నదే ఆయన ఏకైక ఆశయం. ఇప్పుడు, భారతదేశ విభజనను వ్యతిరేకించిన ముస్లిములు, ఇప్పటిదాకా రాసిన భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లిముల పాత్రను గురించి అదనపు సమాచారం సేకరించడానికి పరిశోధన చేస్తున్నారు. ఆయన స్థానం భారతదేశ చరిత్ర పరిశోధనలో మరచిపోలేనిది. తాను సేకరించిన చరిత్ర ఆధారంగా, నశీర్ అనేక రూపాల్లో చరిత్రను ప్రచారం చేస్తున్నారు. చిత్ర పటాలు చేయించి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. పాఠశాలల విద్యార్థులకు స్టిక్కర్లు దాతల సహకారంతో ఉచితంగా అందిస్తున్నారు. విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థులు కూడా వాటిని ఉపయోగిస్తున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల విశిష్టతలను ప్రత్యేక కార్డుల ద్వారా ప్రచారం చేస్తున్నారు. క్యాలెండర్లు సైతం ముద్రిస్తున్నారు. జాతీయ దృక్పథం గల సంస్థలు ఆయనకు సహకరిస్తున్నాయి.

సయ్యద్ నశీర్ అహమ్మద్ చేస్తున్న చారిత్రిక కృషి గుర్తింపు పొందింది. ఢిల్లీలోని డా.బి.ఆర్. అంబేద్కర్ ఫెలోషిప్ పురస్కారం, ఉత్తరప్రదేశ్‌లోని లోకబంధు సద్భావనా సమ్మాన జాతీయ పురస్కారం, అష్ఫాఖుల్లాఖాన్ స్మారక పురస్కారం వంటి జాతీయ స్థాయి పుస్కారాలు ఆయనను వరించాయి. విఆర్ నార్ల విశిష్ట జర్నలిస్టు పురస్కారం, మాస్టర్జీ ఫౌండేషన్ సేవారత్న పురస్కారం, ఉగాది పురస్కారం, పట్టాభి ప్రతిభా పురస్కారం, గిడుగు రామమూర్తి సాంస్కృతిక పురస్కారం, ఉమర్ అలిషా స్మారక జాతీయ పురస్కారం వంటి పురస్కారాలు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఆయన అందుకున్నారు. ముస్లిం మిర్రర్ అనే ప్రచురణ సంస్థ 2025లో భారతదేశంలో అత్యంత ప్రభావశీలురైన భారత ముస్లిం ప్రముఖుల జాబితాలో సయ్యద్ నశీర్ అహ్మద్‌ను చేర్చింది. 70 ఏళ్ళ వయసులో ఆయన ఒకవైపు రచనా వ్యాసంగం కొనసాగిస్తూ, మరోవైపు సభల్లో సమావేశాల్లో పాల్గొని ప్రసంగిస్తున్నారు. ఒక విశ్వ విద్యాలయమో, ఒక పరిశోధన సంస్థో చేయవలసిన కృషిని నశీర్ ఒక్కరూ ఒంటిచేత్తో చేయడం భారతీయు లంతా ముక్తకంఠంతో అభినందించాల్సిన విషయం.

(నేడు సయ్యద్ నశీర్ అహమ్మద్ సప్తతి (70వ జన్మదినం)

- రాచపాళెం చంద్రశేఖర రెడ్డి

అకాడమీల స్వయం ప్రతిపత్తిని హరిస్తున్న
కేంద్ర ప్రభుత్వ ధోరణులను నిరసించండి

రాజ్యాంగాన్ని అనుసరించి ఏర్పాటు చేసిన స్వయం ప్రతిపత్తి గల సంస్థలను 2014లో కేంద్రంలో అధికారం చేపట్టిన నాటి నుండి మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఒకటొకటిగా తమ స్వాధీనంలోకి తీసుకుంటూ వస్తోంది. ఇందులో రాజకీయ స్వార్థ ప్రయోజనాలు, ఆధిపత్య ధోరణులు తప్ప సామాజిక, ప్రజా ప్రయోజనాలు ఏమీ ఇమిడి లేవు. ప్రధాని హోదాలో మోడీ స్వయంగా పెద్ద నోట్ల రద్దును ప్రకటించడం దగ్గర నుంచి విదేశీ మారక ద్రవ్య ఆటుపోట్లను తట్టుకునేందుకు రిజర్వ్ బ్యాంకు నిల్వ చేసి ఉంచిన లక్షల కోట్ల రూపాయల ద్రవ్య నిల్వలను కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేయించుకోవడం వరకు అన్ని నిర్ణయాల ద్వారా రిజర్వ్ బ్యాంక్ స్వయంప్రతిపత్తిని హరించి వేశారు. ఎన్నికల కమిషనర్ల ఎంపికను నిర్ణయించే కమిటీలో ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిలతో కూడిన త్రిసభ్య కమిటీ నుండి సుప్రీం ప్రధాన న్యాయమూర్తిని ఏకపక్షంగా తొలగించి కేంద్ర ప్రభుత్వమే మంత్రి వర్గం నుండి మరో వ్యక్తిని నియమించుకునేలా చట్టం చేసి తన ఇష్టానుసారం ఎన్నికల కమిషనర్లను నియమించుకోవడానికి హక్కు దఖలు పరుచుకుంది. తదనంతర పరిణామాలు, ప్రత్యేక సాంద్ర పునశ్చరణల (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరిట ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరును బట్టి ఆ సంస్థ స్వయంప్రతిపత్తిని కోల్పోయి ప్రభుత్వ జేబు సంస్థలా ఎలా మారిందో చూసాం. ఇక సిబిఐ, ఇడి, విజిలెన్స్ కమిషన్ వంటి కేంద్ర ఏజెన్సీలు పంజరంలో చిలుకలుగా ఎలా మారాయో చూస్తున్నాం. ఇక ఐసియంఆర్, ఐసిహెచ్‌ఆర్, ఎన్‌సిఇఆర్‌టి వంటి విద్యా, పరిశోధక, చరిత్ర పరిశోధక సంస్థల కాషాయీకరణ ప్రక్రియ కూడా పూర్తయ్యింది.

తాజాగా సాంస్కృతిక, సాహిత్య, సంగీత, నాటక కళా అకాడమీలు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్న మేరకు ఈ సంస్థల పునర్ నిర్మాణ ప్రక్రియలు పూర్తయ్యే వరకు ఎలాంటి అవార్డులు ప్రకటించ కూడదని ప్రకటించడం ద్వారా ఆయా సంస్థల స్వయం ప్రతిపత్తిని నీరు కార్చేసింది. ఇంతటితో రాజ్యాంగ సంస్థల కబళింపు పూర్తి అయ్యింది. మీడియా సంస్థలు 90 శాతానికి పైగా అదానీ, అంబానీ చేతుల్లోకి రావడం, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో ఈ ఇద్దరు పారిశ్రామిక వేత్తల సాన్నిహిత్యం కారణంగా వార్తా ప్రచురణ, ప్రసారాలు పూర్తిగా ఏకపక్షంగా మారాయి. ప్రజా సమస్యలను పూర్వపక్షం చేసి అధికార శక్తుల కథనాలనే విస్తృతంగా ప్రచారంలో పెడుతున్నాయి. అయితే దేశంలోని సృజనాత్మక రచయితలు, కళాకారుల స్వేచ్ఛాగళాలను అదుపులోకి తీసుకోవడం ఒక్కటే మిగిలింది. గోవింద పన్సారే, కల్బుర్గి, గౌరీ లంకేష్‌లను భౌతికంగా హతమార్చి సృజనకారులలో భయోత్పాత వాతావరణం సృష్టించడానికి చేసిన ప్రయత్నాలు కూడా పాలక శక్తులు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. భావజాల రంగాన్ని పూర్తిగా తమ అదుపులోకి తీసుకోవడానికి అనువుగా బిజెపి ప్రభుత్వం ప్రస్తుతం సాంస్కృతిక, సాహిత్య, సంగీత, నాటక అకాడమీల మీద దాడిని ఎక్కుపెట్టింది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో పెరిగిపోతున్న మతతత్వ ధోరణులు, అసహన వాతావరణం, మూక హత్యలకు నిరసనగా రచయితలు, కళాకారులు తమ అవార్డులు వాపసు ఇవ్వడం ద్వారా పౌర అసమ్మతిని తెలియచెప్పారు. మోడీ ప్రభుత్వానికి ఎదురు లేదని సృష్టించిన వాతావరణాన్ని కవులు, రచయితలు, కళాకారులే తొలిగా పటాపంచలు చేశారు. కవులు అప్రకటిత శాసనకర్తలని ప్రకటించిన ప్రముఖ ఆంగ్ల కవి పిబి షెల్లీ మాటలను అక్షర సత్యంగా నిరూపించారు. సాంస్కృతిక, సాహిత్య, సంగీత, నాటక అకాడమీలను అదుపులోకి తీసుకోవడం ద్వారా సృజనాత్మక రచయితలు, కవులు, కళాకారులను తమ దారికి తెచ్చుకోవచ్చు అని భావిస్తున్న ప్రభుత్వ అంచనాలను సాహితీవేత్తలు వమ్ము చేసి తీరుతారని సాహితీ స్రవంతి గాఢంగా విశ్వసిస్తోంది. అకాడమీల స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీస్తున్న ప్రభుత్వ నిర్ణయాలను నిరసించాలని సాహిత్య, సాంస్కృతిక, కళా సంస్థలు అన్నిటికీ విజ్ఞప్తి చేస్తోంది.

- కెంగార మోహన్, అధ్యక్షుడు, సాహితీ స్రవంతి

తేలప్రోలు వేమన గ్రంథాలయం
అరుదైన పుస్తకాల నిలయం



లైబ్రరీని కాపాడుతూ వస్తున్న ఆదర్శ రైతు భీమవరపు సుబ్బారెడ్డి

వేమన గ్రంథాలయంలో ఒక భాగం

గతమెంతో ఘనకీర్తి గల తేలప్రోలు వేమన గ్రంథాలయం చరిత్ర పుటల్లో తనకంటూ ఒక పేజీని సృష్టించుకుంది. కృష్ణా జిల్లా గన్నవరం పూర్వపు తాలూకా తేలప్రోలులో 1933లో స్థాపితమైన ఈ గ్రంథాలయం.. వేటపాలెం (ప్రకాశం జిల్లా), కుముదవల్లి (పశ్చిమ గోదావరి జిల్లా) తదితర అరుదైన గ్రంథాలయాల జాబితాలో ఒకటని చెప్పొచ్చు. పౌర్ణిమలా ప్రకాశించిన ఈ గ్రంథాలయానికి కొన్నేళ్లుగా అమావాస్య చీకట్లు అలముకున్నాయి. ఎవ్వరికీ పట్టని అనాథగా ఓ చీకటి కొట్టంలో కొట్టుమిట్టాడుతున్న ఈ గ్రంథ భాండాగారం గొప్ప దనాన్ని గుర్తించిన నెల్లూరు 'మనసు ఫౌండేషన్' వారు.. అందు లోని వేలాది పుస్తక సంపదను డిజిటలైజ్ చేయడంతో కొత్త ఊపిరి పోసుకున్నట్లయింది. చిరాయువుగా మారింది. అరుదైన, అమూల్యమైన గ్రంథాలున్న ఈ భాండాగారం 'డిజిటల్' సేవలు ప్రపంచ వ్యాప్తంగా పాఠకుల ముంగిటకు రావడానికి సిద్ధంగా ఉన్నాయి. అయితే దీన్ని అధికారికంగా జాతికి అంకితం చేయాల్సి పని మిగిలి ఉంది. ఇది ప్రభుత్వమో.. గ్రంథాలయ శాఖో చేస్తే ప్రజలు, పాఠకులు మెచ్చుతారు. ముందుగా తేలప్రోలు గ్రామ పంచాయతీ చొరవ చూపాలి.

బ్రిటీషు వలస పాలకుల కబంధ హస్తాల్లో మగ్గుతున్న భారతదేశానికి.. స్వాతంత్ర్యం సంపాదించడానికి దేశంలోని వివిధ స్రవంతుల నుంచి జరుగుతున్న పోరాటాలకు ఊపిరి లూదడానికి నాటి గ్రంథాలయోద్యమం ఎంతో తోడ్పడింది. మరోవైపు సోవియట్ రష్యాలో విప్లవం జయప్రదమై సోషలిస్టు దేశంగా వేగంగా ఆవిర్భావం చెందుతున్న దశ.. ప్రపంచ మానవాళికి వేగు చుక్కగా కనిపించింది. మనదేశంలోనూ అన్ని రంగాల్లో రష్యా మాదిరి సమానత్వంగల వ్యవస్థ రావాలని, దానికి ముందు బ్రిటీష్ వలస పాలకులను దేశం నుంచి తరిమి వేయాలని నాటి యువకుల్లో తీవ్రమైన కాంక్ష ఉండేది. అలాంటి యువకులకు గ్రంథాలయోద్యమం ఒక దిక్సూచిగా మారింది. ఆ సదాశయంతోనే అభ్యుదయ, వామపక్ష భావజాలం కలిగిన కొందరు యువకులు తేలప్రోలులో 'ప్రజా కవి వేమన' పేరిట గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు.

వేమన గ్రంథాలయాన్ని 1933లోనే స్థాపించినా 1934 లోనే దానికొక సమగ్ర రూపం ఏర్పడింది. ఆనాటి గొప్ప కవి మల్లంపల్లి సోమశేఖర శర్మ చేతుల మీదుగా ఈ గ్రంథాలయం ప్రారంభించబడింది. గ్రంథాలయానికి కార్యనిర్వాహక వర్గం కూడా ఏర్పడింది. 1934 జూలై 13న వేమన గ్రంథాలయం లో ఒక సమావేశం నిర్వహించి. కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నారు. గుంటక కోటిరెడ్డి అధ్యక్షులుగా, గుంటక పుల్లారెడ్డి ప్రధాన కార్యదర్శిగా, శనగల విశ్వనాథరెడ్డి సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సభ్యులుగా వింత వెంకటరెడ్డి, పోతురెడ్డి రామిరెడ్డి, పాటిబండ్ల కేశవరావు, బొమ్మారెడ్డి నాగ భూషణం, వింత గురవారెడ్డి, ఆరుమళ్ల సుబ్బారెడ్డిని ఎన్ను కున్నారు. వీరి పర్యవేక్షణలో ఈ గ్రంథాలయం పున్నమి చంద్రునిలా వెలుగొం దింది. గొప్ప గొప్ప కవుల సందర్శ నీయమైంది. మల్లంపల్లి సోమశేఖర శర్మ, ఆరుద్ర, కాటూరు నారాయణస్వామి, ఇస్మాయిల్ (స్మైల్) వంటి కవులు ఈ గ్రంథాలయాన్ని సందర్శించారు. ఇస్మాయిల్ (స్మైల్)ను ఈ గ్రంథాలయమే కవిగా తీర్చిదిద్దింది. ఈ విషయం ఆయన అనేకచోట్ల రాసుకున్నారు కూడా.

గుంటక పుల్లారెడ్డి సర్పంచ్‌గా ఉన్నప్పుడు ఈ గ్రంథాల యానికి పంచాయతీ పక్షాన అన్ని రకాల దినపత్రికలనూ, మ్యాగజైన్లనూ తెప్పించేవారు. ఆయన దాదాపు 20 యేళ్లపాటు సర్పంచ్‌గా ఉన్నారు. ఆయన అనంతరం వచ్చిన గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ గ్రంథాలయాన్ని గ్రామ పంచా యతీపరంగా నిర్వహిస్తూ.. ప్రభుత్వ నేతృత్వంలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో విలీనం చేసేందుకు చేసిన ప్రయత్నం సఫలం కాలేదు. గ్రంథాలయం భవనమూ జీర్ణావస్థకు చేరుకుం టోంది. దీన్ని పునరుద్ధరించే ప్రయత్నాలు జిల్లా గ్రంథాలయ సంస్థ వైఖరి కారణంగా ముందుకు సాగలేదు. సరికదా.. ప్రభుత్వ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో తేలప్రోలులోనే మరొక కొత్త లైబ్రరీని నెలకొల్పారు. గ్రామ పంచాయతీ సంరక్షణలో ఉన్న ఈ వేమన గ్రంథాలయాన్ని కొత్తగా ఏర్పాటు చేసిన లైబ్రరీలో విలీనం చేయలేదు. వేమన గ్రంథాలయం ఓ పాత గ్రంథాలయంగా మిగిలిపోయి ప్రజలు వెళ్లడానికి వీలుకాని ఓ చీకటి కొట్టంలోకి తరలించబడింది. ఊరి మధ్య ఆధునాతనంగా నిర్మించిన కొత్త లైబ్రరీకి జనం వెళ్లేలా చేయడం వల్ల వేమన గ్రంథాలయం ఓ శిథిల భాండాగారంగా మారిపోయింది. 7 వేలకు పైబడిన పుస్తకాలున్న ఈ భాండా గారాన్ని.. దీనితో అనేక దశాబ్దాలుగా అనుబంధం పెన వేసుకున్న గ్రామానికి చెందిన వయోవృద్ధ భీమవరపు సుబ్బారెడ్డి కంటికి రెప్పలా కాపాడుతూ వస్తున్నారు. వయసు సహకరించక పోయినా దిక్కూ మొక్కూ లేకుండా పడి ఉన్న 7 వేల పుస్తకాలు ఛిద్రం కాకుండా కాపాడుతూ వచ్చారు. వేమన గ్రంథాల యానికి ఉన్న చారిత్రక నేపథ్యం దృష్ట్యా, అక్కడి విలువైన అమూల్యమైన గ్రంథ భాండాగారాన్ని కాపాడే ఉద్దేశంతో ప్రజాశక్తి బుక్‌హౌస్ మేనేజర్ కె.లక్ష్మయ్య.. దాన్ని డిజిటలైజ్ చేయిస్తే వర్తమాన, భవిష్యత్తరాలకు చేరువ చేయొచ్చని తలంచారు. నెల్లూరుకు చెందిన 'మనసు ఫౌండేషన్' వారితో చర్చించారు. వారు ఈ గ్రంథాలను డిజిటలైజ్ చేసి ఇవ్వడానికి ముందుకొచ్చారు. ఒక్క ఏడాది కాలంలోనే డిజిటలైజేషన్ పూర్తి చేసి పుస్తకాలను ఏ విధంగా తీసుకువెళ్లారో ఆదేవిధంగా తీసుకొచ్చి అప్పగించి వెళ్లారు. నిజంగా ఇది వేమన గ్రంథా లయం చరిత్రను పునర్లిఖించడమే. ఇక ఇప్పుడు పుస్తకాలు చదువుకోవాల్సిన పనిలేదు. 7 వేల పుస్తకాలగల డిజిటలైజ్డ్ లింక్ పూర్తిగా అందుబాటులోకి వచ్చింది. దాన్ని కంప్యూటర్‌లో ఓపెన్ చేసి మనకు కావలసిన పుస్తకం క్షణాల్లో తీసుకుని చదువుకునే పరిస్థితికి తేబడ్డది.

అయితే వేమన గ్రంథాలయ డిజిటల్ లింకును ప్రస్తుతం గ్రంథాలయ సంస్థ నిర్వహిస్తున్న లైబ్రరీలో ఏర్పాటు చేస్తే పాఠకులు, పరిశోధకులు ఉపయోగించుకోగలుగుతారు. గ్రామ పంచాయితీ ముందుకు వస్తే చాలు. ఈ అరుదైన గ్రంథ భాండాగారం జాతికి అంకితమవుతుంది. తద్వారా ప్రస్తుత గ్రంథాలయానికి పాఠకుల సంఖ్య కూడా పెరుగుతుంది. చరిత్రను వర్తమాన, భవిష్యత్తరాలు తెలుసుకోగలుగుతాయి.

- యు.రామకృష్ణ
94900 99200

అన్నమయ్య సంకీర్తనా స్వరం డా.శోభారాజు

భారతీయ శాస్త్రీయ సంగీత చరిత్రలో కొందరు గాయకులు తమ కంఠమాధుర్యంతో గుర్తింపు పొందితే, మరికొందరు ఒక లక్ష్యం కోసం తమ జీవితాన్నే అంకితం చేస్తారు. ఈ రెండో కోవకు చెందిన కళాకారిణి పద్మశ్రీ డా.శోభారాజు. 15వ శతాబ్దపు పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తనలకు ప్రాణం పోసి, వాటిని సామాన్య ప్రజానీకానికి చేరువ చేయడంలో ఆమె పాత్ర ప్రశంసనీయం. అన్నమయ్య సాహిత్యం ఒకప్పుడు తాళపత్ర గ్రంథాలకే పరిమితమై, పండితుల చర్చల్లో మాత్రమే ఉండేది. శోభారాజు ఆ అక్షరాలకు రాగాలను అద్ది, సామాన్య మానవుడి హదయ స్పందనగా మార్చారు. అన్నమయ్య సాహిత్యాన్ని గడపగడపకు చేర్చిన ఘనత ఆమెకే దక్కుతుంది.

శోభారాజు 1957 నవంబర్ 30న చిత్తూరు జిల్లా వాయల్పాడులో జన్మించారు. ఆమె తండ్రి నారాయణ రాజు ప్రభుత్వ అధికారిగా పనిచేసేవారు, తల్లి లక్ష్మమ్మ. ప్రాథమిక విద్య సాగుతున్న సమయంలోనే సంగీతం పట్ల ఆమెకు ఉన్న ఆసక్తిని గమనించిన తండ్రి, ఆమెను ఎంతగానో ప్రోత్సహించారు. ఆమె తన ఉన్నత సంగీత శిక్షణను తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర సంగీత కళాశాలలో అభ్యసించారు. అక్కడ ప్రముఖ సంగీత విద్వాంసులు నేదునూరి కృష్ణమూర్తి నేతృత్వం లభించింది. ఆయన వద్ద శిక్షణ పొందుతున్న కాలంలోనే ఆమె కర్ణాటక శాస్త్రీయ సంగీతంలోని లోతుపాతులను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. సంగీతంలోని సాంకేతిక అంశాలతో పాటు, భావయుక్తంగా ఎలా ఆలపించాలో నేర్చుకోవడం ఆమె కెరీర్‌లో ఒక గొప్ప మలుపు.

1970వ దశకం వరకు అన్నమాచార్య సంకీర్తనలు నేటి స్థాయిలో ప్రాచుర్యంలో లేవు. చాలా కీర్తనలు రాగి రేకులపై, తాళపత్ర గ్రంథాలలో ఉండేవి. ఆ సమయంలో తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమయ్య కీర్తనలను వెలుగులోకి తీసుకురావాలని, వాటికి సంగీతాన్ని జోడించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఒక బహత్తర సంకల్పం చేసింది. 1976లో అఖిల భారత స్థాయి పోటీని నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఎంతో మంది సంగీత విద్వాంసులు పాల్గొన్న ఆ పోటీలో, యువతిగా ఉన్న శోభారాజు తన అద్భుత ప్రతిభతో ప్రథమ స్థానంలో నిలిచి ఎంపికయ్యారు. ఈ ఎంపిక ఆమె జీవితాశయాన్ని మార్చివేసింది. ఒక గాయనిగా మాత్రమే కాకుండా, ఒక పరిశోధకురాలిగా ఆమె అన్నమయ్య సాహిత్యాన్ని లోతుగా అధ్యయనం చేశారు. నేదునూరి కృష్ణమూర్తి బాణీలు కట్టిన కీర్తనలను ఆమె తన గొంతుతో లోకానికి వినిపించారు.

శోభారాజు 1983లో హైదరాబాద్‌లో 'అన్నమాచార్య భావన వాహిని' అనే సంస్థను స్థాపించారు.కళా సేవయే ధ్యేయంగా ప్రారంభమైన ఈ సంస్థ నేడు ఒక అంతర్జాతీయ స్థాయి సాంస్కృతిక కేంద్రంగా ఎదిగింది. ఈ సంస్థ ద్వారా ఆమె వేలాది మంది విద్యార్థులకు అన్నమయ్య సంకీర్తనలలో శిక్షణ ఇస్తున్నారు. నేరస్థుల్లో కూడా పరివర్తన తీసుకురావడానికి సంగీతం ఒక దివ్యౌషధంలా పనిచేస్తుందని ఆమె నమ్మి, జైళ్లలో సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఏటా అన్నమయ్య జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా జరపటమే కాకుండా, 'లక్షగళార్చన' వంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

అన్నమయ్య భక్తుడు మాత్రమే కాదు, గొప్ప సామాజిక సంస్కర్త కూడా. 15వ శతాబ్ది నాటి సమాజంలో వేళ్లూనుకున్న కుల వివక్షను, అంటరానితనాన్ని ఆయన తన సంకీర్తనల ద్వారా తీవ్రంగా నిరసించారు. డా. శోభారాజు అన్నమయ్యలోని ఈ సామాజిక కోణాన్ని తన గానం ద్వారా ఎంతో ప్రతిభావంతంగా ఆవిష్కరించారు.

బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే
నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటే
అండనే బంటు నిద్రించు నిద్రయు నొకటే
మెండైన బ్రాహ్మణుడు మెట్టు భూమి యొకటే
చండాలుడుండేడి సరిభూమి యొకటే

రాజు నిద్రించే నిద్రకు, సేవకుడు నిద్రించే నిద్రకు తేడా లేదు.ఉన్నత కులస్థుడు నడిచే నేల, అట్టడుగు వర్గాల వారు నివసించే నేల ఒక్కటే. ప్రకతిలో, భగవంతుని సృష్టిలో అందరూ సమానమే అని ఈ కీర్తన ఘోషిస్తుంది.

తందనాన ఆహి తందనాన
కందువగు హీనాధికములెందు లేవు
అందరికీ శ్రీహరియే అంతరాత్మ
వెలయగా నొకటే వెన్నెల అందరికీ
మలయ మారుతము ఒక్కటే అందరికీ

లోకంలో ఎక్కువ తక్కువలు లేవు. అందరిలోనూ ఆ శ్రీహరి ఆత్మ రూపంలో ఉన్నాడు. వెన్నెల అందరికీ ఒకేలా కాంతినిస్తుంది, చల్లని గాలి అందరికీ సమానంగా వీస్తుంది. ప్రకృతి పక్షపాతం చూపనప్పుడు మనుషుల మధ్య విభేదాలు ఎందుకు ఉండాలని ఆయన ప్రశ్నించారు.

శోభారాజు వేదికలపై ఈ కీర్తనలను పాడటంతోనే సరిపెట్టకుండా, వాటిని అట్టడుగు వర్గాలకు కూడా చేరువ చేయడంపై ఎంతో శ్రద్ధ వహించారు. అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలు అంతరించాలని, మనుషులందరూ ఒకటేనన్న భావన ప్రతి ఒక్కరిలో కలగాలని ఆమె తన ప్రతి కచేరీలోనూ ఆకాంక్షిస్తారు. ఈ సామాజిక చైతన్యమే ఆమె సంగీతానికి ఒక విశిష్టమైన గౌరవాన్ని తెచ్చిపెట్టింది. డా. శోభారాజు ఇప్పటివరకు వందలాది ఆడియో, వీడియో ఆల్బమ్‌లను విడుదల చేసి, అన్నమయ్య వైభవాన్ని దశదిశలా చాటారు. ఆమె సేవలకు గాను అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి. భారత ప్రభుత్వం పద్మశ్రీ (2010)తో గౌరవించింది.

'అన్నమాచార్య భావనా వాహిని' గత 42 ఏళ్లుగా అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. 'తందనాన' పేరుతో అన్నమాచార్య అంతర్జాతీయ సంకీర్తనా పోటీలు-2025ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా సుమారు 700 వీడియో ఎంట్రీలు రాగా, సంగీత నిపుణుల పర్యవేక్షణలో 12 మంది గాయకులను ఫైనలిస్టులుగా ఎంపిక చేశారు. తుది ఘట్టంలో విజేతలైన వారిని సత్కరించే కార్యక్రమం డిసెంబర్ 23వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరగనుంది. ఫైనల్స్‌లో విజేతలుగా నిలిచిన మొదటి ముగ్గురికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణ పతకాలను అందజేసి సత్కరించనున్నారు.

- రేగుళ్ళ మల్లికార్జునరావు
సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ

దాళ్వా సాగుపై ఆశలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

జిల్లా రైతాంగం దాళ్వా సాగుపైనే ఎన్నో ఆశలు పెట్టుకుంది. ఖరీఫ్ సాగులో నష్టాల నుంచి బయటపడాలంటే దాళ్వాలో వచ్చే దిగుబడే ప్రధానమంటూ రైతులు చెబుతున్న పరిస్థితి. దీంతో దాళ్వా సాగుపై ఉత్సుకత కొనసాగుతోంది. దాళ్వాలో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 3.50 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేపడుతున్నారు. ఇప్పటికే నారుమడులు ముమ్మరంగా సాగుతున్నాయి. మరో వారం, పది రోజుల్లో పలు ప్రాంతాల్లో దాళ్వా నాట్లు ప్రారంభమయ్యే పరిస్థితి ఉంది. దాళ్వాసాగులో దిగుబడులు ఆశాజనకంగా వస్తేనే రైతులకు ఊరట లభిస్తుంది. లేకపోతే అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడనుంది. ఖరీఫ్‌లో రెండు జిల్లాల వ్యాప్తంగా 4.25 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. అంతా సక్రమంగా సాగుతోందని రైతులు ఎంతగానో సంతోషించారు. పంట చివరి దశకు చేరే సమయంలో నవంబర్‌లో విరుచుకుపడిన మొంథా తుపాను రైతుల ఆశలను చిదిమేసింది.

పశ్చిమగోదావరి జిల్లాలో 20 వేల ఎకరాలు, ఏలూరు జిల్లాలో 12 వేల ఎకరాల్లో దాదాపు 32 వేల ఎకరాల్లో వరి పంట నేలకొరిగింది. 33 శాతంపైగా దెబ్బతిన్న పంటను మాత్రమే అధికారులు పంట నష్టం కింద లెక్కించారు. ఈనిక, పొట్ట దశలో తుపాను విరుచుకుపడడంతో తాలు ఎక్కువగా రావడంతో దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపింది. కన్నిరొట్ట ఎకరాకు 30 నుంచి 32 బస్తాల దిగుబడి రాగా, పలుప్రాంతాల్లో 20 నుంచి 25 బస్తాల దిగుబడి మాత్రమే వచ్చింది. రైతులు ఎకరాకు రూ.40 వేలకు పైగా పెట్టుబడులు పెట్టారు. రెండు జిల్లాల్లో 80 శాతం కౌలురైతులే సాగు చేస్తున్నారు. దీంతో కౌలుపోను రైతులకు పది నుంచి 15 బస్తాలు మిగలడమే గగనంగా మారింది. రైతల చేతికి రూ.25 వేలలోపే ఆదాయం వచ్చింది. దీంతో రైతులు ఎకరాకు రూ.15 వేల వరకూ నష్టపోయిన పరిస్థితి నెలకొంది. ఎరువుల ధరలు, డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగిపోవడంతో వ్యవసాయ పెట్టుబడులు భారీగా పెరిగిపోయాయి. దీనికి తోడు చేపల చెరువుల తవ్వకంతో ఉన్న పొలాలు కౌలుసైతం భారీగా పెరిగిపోయింది. కొన్ని ప్రాంతాల్లో పంటకు ఎకరాకు 17 నుంచి 20 బస్తాలు తీసుకుంటున్నారంటే అతిశయోక్తి కాదు. ఒకవైపు దిగుబడులు తగ్గిపోవడం, మరోవైపు పెట్టుబడి, కౌలు పెరిగిపోవడంతో కౌలు రైతులకు అప్పులే శరణ్యంగా మారాయి. ఖరీఫ్‌లో ఐదెకరాలు సాగు చేసిన రైతు దాదాపు రూ.లక్ష వరకూ నష్టపోయిన పరిస్థితి నెలకొంది. దాళ్వా పంట వచ్చేసరికి అప్పులకు వడ్డీ తడిసి మోపుడుకానుంది. దీంతో కౌలు రైతులంతా దాళ్వా సాగుపైనే గంపెడాశలు పెట్టుకున్నారు.

కాలుష్య కోరల్లో బంగారమ్మ కాలనీ వాసులు

- ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే కరువు

కాలుష్యం వెదజల్లుతున్న స్నాక్స్ ఫ్యాక్టరీ

ప్రజాశక్తి - సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా)

పట్టణంలోని బంగారమ్మ కాలనీ ప్రజలను కాలుష్య కోరలు పీడిస్తున్నాయి. జనావాసాల మధ్య అక్రమంగా కొనసాగుతున్న ఒక స్నాక్స్ ఫ్యాక్టరీ వెదజల్లుతున్న విషతుల్యమైన పొగ, స్థానికుల ఆరోగ్యంతో చెలగాటమాడుతోంది. సెల్వి అండ్ శ్రీకృష్ణ స్నాక్స్ ఫ్యాక్టరీగా పిలవబడుతున్న ఈ పరిశ్రమ మాదిరి క్రితం చిన్న కుటీర పరిశ్రమగా మొదలై, ఇప్పుడు భారీగా విస్తరించి, చుట్టుపక్కల ప్రజల జీవితాలను నరకప్రాయం చేసింది. ప్రధానంగా పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీసే వస్తువుల ఇక్కడ తయారవుతుండడంతో, ఫ్యాక్టరీ నుంచి నిత్యం వెలువడే దట్టమైన పొగ కారణంగా వార్డు ప్రజలు రోగాల పాలై ఆసుపత్రులకు లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన దుస్థితి దాపురించింది.

ఈ ఫ్యాక్టరీ కట్టెల పొయ్యి మీద వంటలు చేయడం వల్ల పొగ విపరీతంగా వెలువడుతోంది. ఈ పొగ నేరుగా చుట్టుపక్కల ఇళ్లలోకి చొరబడుతుండడంతో ప్రజలకు ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తుతున్నాయి. కాలుష్యం నుంచి కాపాడాల్సిన మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు రెండేళ్లుగా జరుగుతున్న ఈ పోరాటాన్ని, పౌరుల ఫిర్యాదులను ఏమాత్రం పట్టించుకోకపోవడం అత్యంత శోచనీయం. గత జూలైలోనే స్థానిక వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్‌కు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా కనీసం స్పందించని వైనం చూస్తుంటే, ప్రజల ఆరోగ్యాలను బలిచ్చి మరీ ఫ్యాక్టరీ యాజమాన్యానికి అధికారులు ఎలా కొమ్ముకాస్తున్నారో అర్థమవుతోంది. అంతేకాకుండా స్థానిక మంత్రి గుమ్మడి సంధ్యారాణికి కూడా వార్డు ప్రజలు రెండు దఫాలుగా ఫిర్యాదు ఇచ్చినప్పటికీ ఫలితం లేదు. అయితే కాలుష్యంతో ఇబ్బందిపడుతున్న ఈ సమస్యను పరిష్కరించడంలో ఆమె కూడా కనీస బాధ్యత తీసుకోకపోవడం పట్ల వార్డు ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాన్య ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్న ఈ ఫ్యాక్టరీని తరలించాలని వార్డు మహిళలు లక్ష్మి, మాధవి, సౌజన్య, రాధ, స్వర్ణ లత, సంధ్య తదితరులు చేసిన పోరాటం చేసినా ఫలితం లేకుండా పోయింది. కాలుష్య నివారణకు చివరి ప్రయత్నంగా ఈ నెల 1న ప్రజా సమస్య పరిష్కార వేదిక ద్వారా పార్వతీపురం కలెక్టర్‌కు కూడా స్థానిక ప్రజలు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ కనీసం స్పందించకపోవడం దురదృష్టకరం. ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకొని వారి ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే సంబంధిత అధికారులు, నాయకులు గానీ పట్టణంలో లేకపోవడం విచారకరం. మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర దృష్టికి కూడా కలిసి తమ సమస్యను చెప్పుకున్నామని, కనీసం ఆయనైనా తగు సహాయం అందించాలని వేడుకున్నామని వార్డు ప్రజలు తెలియజేశారు.

కార్మికుల పక్షాన అక్షర సమరం

- పోరాట శక్తులకు అండగా నిలుద్దాం
- శ్రామిక జనకవనంలో వక్తల పిలుపు

శ్రామిక జనకవనంలో మాట్లాడుతున్న ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

కార్మికుల పక్షాన అక్షర సమరం చేస్తూ, పోరాడుతున్న శక్తులకు సాహిత్యం, రచనల ద్వారా అండగా నిలవాలని కవులు, రచయితలు పిలుపునిచ్చారు. సిఐటియు అఖిలభారత మహాసభల సంఘీభావంగా సాహితీ స్రవంతి, సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో శ్రామిక జనకవనం కార్యక్రమాన్ని స్థానిక గురజాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం ఏర్పాటుచేశారు. జెవివి రాష్ట్ర నాయకులు వి.రాజగోపాల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కవి సమ్మేళనంలో ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు ప్రారంభ ఉపన్యాసం చేశారు. సాహిత్యానికి జన్మస్థానం సమాజమే అన్నారు. గతాన్ని గుర్తుచేసేది భవిష్యత్తును రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేడు సనాతన ధర్మం పేరుతో జరుగుతున్న విచ్ఛిన్నకర పరిణామాల నేపథ్యంలో సాహిత్యం బాధ్యత మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో కొన్ని దుర్మార్గమైన, సిరివిరోధాన్ని, చేర్పాల్సిన ఉన్నాయని మహాకవి గురజాడ అప్పారావు ఆనాడే చెప్పారని గుర్తుచేశారు. వర్గ రహిత సమాజం మాత్రమే సమస్యలకు పరిష్కారం అని కార్ల్ మార్క్స్ చెప్పారన్నారు. దానిని ఆచరణ రూపంలో పెట్టాల్సింది కార్మికులేనని చూస్తున్నారన్నారు. దీనిపై పోరాటాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. పోరాడుతున్న కాలంలో ప్రజలలో అవగాహన పెంచడం, చైతన్యం తీసుకురావడం కోసం కవులు, రచయితలు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంచేశారు. పాలకులు వేస్తున్న ముసుగు తీసి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. దోపిడీ సమాజం గురించి మరింత శాస్త్రీయ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వి.రమణ మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత మహాసభ ఈనెల 31 నుంచి జనవరి నాలుగో తేదీ వరకు విశాఖ వేదికగా జరగనుందని చెప్పారు. అందులో భాగంగా ఈ నెల 27 నుంచి జనవరి రెండో తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్గ, ఆర్థిక పోరాటాలతో పాటు సాంస్కృతిక రంగం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. రానున్న కాలంలో అభ్యుదయ వాదులు అందరితో ఆలోచనలు కలుపుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రముఖ కవి పాయల మురళీకృష్ణ కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. శ్రీశ్రీ రచించిన 'శ్రమకు ఎవరు ఖరీదు కట్టలేరు' కవితను చెప్పి ప్రారంభించారు. ప్రజలు, కార్మికుల పక్షాన కవితలు రాయాలని కవులను కోరారు. ప్రముఖ కవులు కె.శ్రీనివాసరావు, జి.శివరాం, జయపాలరావు, చీకటి దివాకర్ వారి కవితలు ద్వారా కార్మిక వర్గానికి అండగా ఉంటామని చాటిచెప్పారు. మహాసభ విజయవంతం కావాలని కవితల ద్వారా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

పార్కులో చెత్త శుభ్రం చేస్తున్న డిఎస్‌పి గోవిందరావు, సిబ్బంది

సామాజిక సేవలో పోలీసులు

ప్రజాశక్తి- కంటోన్మెంట్ (విజయనగరం)

పోలీసులు సామాజిక సేవా భావాన్ని చాటుకున్నారు. మహిళా పోలీసు స్టేషన్ డిఎస్‌పి ఆర్.గోవిందరావు, సిఐ ఇ.నర్సింహమూర్తి, ఎస్ఐలు, సిబ్బంది కలిసికట్టుగా ఆదివారం నగరంలోని ఉపాధి కల్పన కార్యాలయం వద్దనున్న బ్యాంకు కాలనీ పార్కును సుందరంగా తీర్చిదిద్దారు. పార్కులో నిత్యం వృద్ధులు, మహిళలు, ప్రజలు వాకింగ్, జాగింగ్ చేస్తూ, అక్కడ సేదతీరుతూ ఉంటారు. పార్కును చాలా రోజుల నుంచి ఎవరూ పట్టించుకోకపోవడంతో అక్కడికి వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి లైటింగ్ లేక అక్కడ అసాంఘిక కార్యక్రమాలు కూడా జరిగే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఎస్‌పి ఎ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు మహిళా పోలీసు స్టేషన్ డిఎస్‌పి ఆర్.గోవిందరావు, సిఐ ఇ.నర్సింహమూర్తి, ఎస్ఐలు, సిబ్బంది కలిసికట్టుగా శ్రమదానం చేశారు. పార్కులో ఉన్న చెత్తను తొలగించి, గుబురుగా ఉండే చెట్టు కొమ్మలను కట్ చేశారు. అక్కడ ఉన్న అబ్దుల్ కలాం విగ్రహాన్ని నీటితో శుభ్రపరిచారు. అనంతరం పార్కులో నాలుగు సిమెంట్ బల్లలు, లైటింగ్ కూడా ఏర్పాటు చేశారు.

పుష్కరిణిలో పడి ఇద్దరు చిన్నారులు మృతి

ప్రజాశక్తి - ఆమదాలవలస (శ్రీకాకుళం జిల్లా)

108 అంబులెన్స్‌లో చిన్నారుల మృతదేహాలు

ఆలయ పుష్కరిణిలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన ఘటన శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో ఆదివారం చోటుచేసుకుంది. చిన్నారుల కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని 15వ వార్డు మోణింగివారి వీధిలోని రామలింగేశ్వర పుష్కరిణి వద్దకు అదే వార్డులోని గణేష్ నగర్‌కు చెందిన సురవరపు పవన్ (8), శంఖం ధనుష్ (6) ఆడుకోవడానికి వెళ్లారు. మెట్లపై ఆడుకుంటూ ధనుష్ ప్రమాదవశాత్తు జారి పుష్కరిణిలో పడిపోయాడు. ధనుష్‌ను కాపాడేందుకు వెళ్లి పవన్ కూడా మునిగిపోయాడు. దూరం నుంచి గమనించిన స్థానికులు అగ్నిమాపక దళానికి సమాచారం అందించారు. సిబ్బంది వచ్చి పుష్కరిణిలో దిగి చిన్నారులను బయటకు తీశారు. 108 సిబ్బంది సిపిఆర్ చేసినా ప్రయత్నం లేకుండా పోయింది. చిన్నారులు అప్పటికే మృతి చెందారు. ధనుష్ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నాడు. పవన్ సాయి లక్ష్మీనగర్ ప్రభుత్వ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. మృతదేహాలను పోస్టుమర్టం నిమిత్తం పోలీసులు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. చిన్నారుల మృతి ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే కూన రవి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు వారి ప్రగాడ సానుభూతిని తెలిపారు.

బొలెరో బోల్తా ..ఇద్దరు మత్స్యకారులు మృతి

ప్రజాశక్తి - కలిదిండి (ఏలూరు జిల్లా)

రెక్కాడితేగానీ డొక్కాడని కుటుంబాలు వారివి. అందరూ మత్స్యకార కుటుంబీకులవారే. బొలెరో వాహనంలో చేపల పట్టుబడికి వెళ్లి బొలెరో వాహనం బోల్తా పడడంతో ఇద్దరు మృతి చెందాడు. నలుగురు గాయాలపాలయ్యారు. ఇంటర్ చదువుతున్న ఇద్దరు యువకులు ఆదివారం కావడంతో పనికి వెళ్లి ప్రమాదానికి గురై గాయాలపాలయ్యారు. ఆ యువకుల తండ్రులు మృతి చెందడంతో సున్నంపూడిలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ విషాదకర ఘటన మండలం లోని గుర్వాయిపాలెం పంచాయతీ పరిధి మద్దవానిగూడెం ఉప్పుటేరు వంతెన సమీపంలో చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు.

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)
కార్పొరేట్ కార్యాలయం : నెం. 769, స్పెన్సర్స్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-II, అన్నా సలై, టియన్-600002.
ఫోన్ : 044-42995000, 044-42995050

స్థిరాస్తి అమ్మకం కొరకు విక్రయ నోటీసు

అనుబంధం IV-A (రూల్ 8(6) నియమాలను చూడండి)- స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) నియమాలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిర అసెట్స్ అమ్మకం కొరకు ఇ వేలం విక్రయ నోటీసు. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోవడం జరిగిందని సాధారణ ప్రజలు మరియు రుణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు మరియు సాదారణ ప్రజలకు దీని ద్వారా నోటీసు ఇవ్వడమైనది. దిగువ పేర్కొన్న అకౌంట్స్‌లోని బకాయి రికవరీ కొరకు "ఎక్కడ ఉందో అక్కడే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదైనా ఉంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల వివరాలు/ సెక్యూర్డ్ అసెట్స్ బకాయిల రిజర్వు ధర/ ఇ వేలం తేది మరియు సమయం మరియు బిడ్ పెంపుదల మొత్తం క్రింది విధంగా ఉన్నాయి :

రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారుల పేరు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరాలతో ఏవైనా తెలిసిన భారాలు	రిజర్వు ధర ఇఎమ్‌డి ధర మరియు బిడ్ పెంపుదల ధర	ఇ వేలం తేది మరియు సమయం	లోన్/ మొత్తం బకాయిలు
జలాది రత్నాకర్, తండ్రి. జాన్ విక్టర్ జలాది సౌదామిని, భర్త. దాసు మేడపల్లి శివ శ్రావణి, భర్త. జలాది రత్నాకర్ (అందరి నివాసం : డో.నం.4-71 అంబేద్కర్ నగర్ టిసుందూరు ఎస్.ఓ. విజయవాడ గుంటూరు, ఎపి-522318)	రెసిడెన్షియల్ ఇంటి బేరింగ్ డో.నం.4-60, మూల్యాంకనం నం.411 (ట్యాక్స్ రసీదు ప్రకారం) డో.నం.38/1 లో కొలిచే పరిధి 110 చ.గ.లు. లేదా 91.97 చ.మీ.లు. లేదా 990 చ.అ.లు. అంబేద్కర్ నగర్ గ్రామ పంచాయతీ హెచ్/ఓ టి సుందూరు గ్రామం, టిసుందూరు మండలం, తెనాలి పశ్చిమ సబ్ రిజిస్ట్రీ, గతంలో గుంటూరు జిల్లా, ప్రస్తుత బాపట్ల జిల్లా-522318.	Rs.1310000 Rs.131000 Rs.10,000	27-01-2026 From 11.00 AM to12.30 PM	లోన్ అకౌంట్ నం.: 700008942042 క్లెయిమ్ మొత్తం బకాయి రూ.13,48,641/- 20.02.2025 నాటికి తదుపరి వడ్డీతో 21.02.2025 నుండి నెలవారీ రెంట్, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైనవి. (ఆసాధారణ మొత్తం రూ.1467280/- 10.12.2025 నాటికి)

కొనుగోలు మరియు అమ్మకాలకు సంబంధించిన వివరాలు మరియు ప్రశ్నల కొరకు, మాబుసాబ్ : 8861292573, జిడుగు గోపి 7981477118 ను సంప్రదించండి.

భావి కొనుగోలుదారు/బిడ్డరుదారులు ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/డిడి ద్వారా "ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" ఖాతా నం.-200000807725 మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్-**ESFB0001001**, భాగ్యం గల్లెరియా న్యూ నెం. 18, బజుల్లా రోడ్, టి-నగర్, చెన్నై-600117, తేది : 23.01.2026న లేదా అంతకు ముందు ఏదైనా జాతీయం చేయబడిన లేదా షెడ్యూల్డ్ బ్యాంకులో డ్రా చేయబడింది.
ఇ వేలం అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు, దయచేసి అందించిన లింక్ **www. Equitasbank.com & https://www.bankeauctions.com** ను చూడండి.
తేది : 22.12.2025, ప్రదేశం : గుంటూరు **అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
యస్‌యమ్ఇ బ్రాంచి బిసెంట్ రోడ్ బ్రాంచి (బ్రాంచ్ కోడ్ : 63640), డోరు నెం.27-129-42 & 27-06-106, గ్రావిటీ టవర్స్, 2వ అంతస్థు, ప్రకాశం రోడ్, విజయవాడ-520002. ఫోన్: 0866-2572192, 2571893, Email: sbi.63640@sbi.co.in

ఋణగ్రహీత, హామీదారుకు సంక్షిప్త డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2)కు లోబడి జారీచేయబడిన నోటీసు)

ఋణగ్రహీత మరియు హామీదారుల పేర్లు, చిరునామా		ఋణము, ఖాతా నెం.& చెల్లించవలసిన మొత్తము	
ఋణగ్రహీత : మెస్సర్స్ ఆర్య ప్రాజెక్ట్స్ మేనేజింగ్ పార్టనర్ : శ్రీ సజ్జా నితిన్ చక్రవర్తి, డోరు నెం.59ఎ-11-3ఎ, 2వ అంతస్థు, ఫ్లాట్ నెం.6, 2వ లెఫ్ట్, కెపి నగర్, బెంజి సర్కిల్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్:520001, హామీదారులు : 1) శ్రీ సజ్జా నితిన్ చక్రవర్తి, తండ్రి : సజ్జా సురేష్, 2-9, చల్లపల్లి, కృష్ణా జిల్లా, పిన్:521126, 2) శ్రీమతి చుక్కపల్లి శ్రావణి, భర్త : సజ్జా నితిన్ చక్రవర్తి, ఫ్లాట్ నెం.4, షారోన్ అపార్ట్‌మెంట్స్, మెథోడిస్ట్ కాలనీ, బేగంపేట, హైదరాబాద్, పిన్ : 500016, 3) శ్రీ సజ్జా సురేష్, తండ్రి : సుబ్బారావు,2-9, చల్లపల్లి, కృష్ణా జిల్లా, పిన్:521126.		క్యాష్ క్రెడిట్ లోన్ అకౌంట్ నెం.43438101729	
డిమాండ్ నోటీసు తేది	20-11-2025	యన్‌పిఎ తేది	11-11-2025

బకాయి మొత్తం: ది.20-11-2025 నాటికి రూ.5,05,54,514/- (అక్షరాల ఐదు కోట్ల ఐదు లక్షల యాభైనాలుగు వేల ఐదు వందల పద్నాలుగు రూపాయలు మాత్రము) ప్లస్ ది.20-11-2025 నుండి తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో పాటు

షెడ్యూలు-సి

పార్ట్-1 : ఏమి లేదు, పార్ట్-2 : బ్యాంకుకు తనఖావుంచబడిన స్థిరాస్తి వివరములు దస్తావేజులలో పేర్కొన్న తనఖావుంచబడిన దస్తావేజులు/డీడ్స్ (షెడ్యూలు బి) స్థిరాస్తి వివరములు :

షెడ్యూలు నెం.1 : యన్‌టిఆర్ జిల్లా, పడమట యస్ఆర్ఒ లో రిజిస్టర్డ్ కాబడిన దస్తావేజు నెం.16307/2023 ప్రకారం శ్రీ సజ్జా సురేష్, తండ్రి : సుబ్బారావు(లేటు)కు చెందిన ఆస్తి : ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, చల్లపల్లి సబ్ రిజిస్ట్రీ పరిధిలో చల్లపల్లి గ్రామము మరియు గ్రామపంచాయతీ, సజ్జావారి వీధి, అసెస్‌మెంట్ నెం.198, ఆర్.యస్.నెం.294/1-5, పాత డోరు నెం.2-7 నందు 459.40 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము అందులో 384.118 చ॥మీ॥ల విస్తీర్ణములో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ ఇంటికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** బైపాస్ రోడ్, **దక్షిణం:** సజ్జా రామకోటయ్య యొక్క ఆస్తి, **పడమర:** రోడ్, **ఉత్తరం:** సజ్జా కాశి అన్నపూర్ణమ్మ యొక్క ఆస్తి.

షెడ్యూలు నెం.2 : గుంటూరు జిల్లా, నల్లపాడు యస్ఆర్ఒ లో రిజిస్టర్డ్ కాబడిన దస్తావేజు నెం.2182/2022 ప్రకారం శ్రీ సజ్జా నితిన్ చక్రవర్తి, తండ్రి : సజ్జా సురేష్‌కు చెందిన ఆస్తి : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో, ఏటి అగ్రహారం ఎక్స్‌టెన్షన్, నల్లపాడు గ్రామము లో అసెస్‌మెంట్ నెం.1021219778, డి.నెం.119, ప్లాట్ నెంబర్లు 17 మరియు 16 లోని డోరు నెం.92-34/7-201 నందు మొత్తం 362-83 చ॥గ॥లు లేదా 303-36 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఇంటి స్థలములో నిర్మించిన **"సాయి శ్రేష్ఠ ప్యారడైజ్"** అపార్ట్‌మెంట్ లో ప్లింత్ ఏరియా 1097 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియా మరియు పార్కింగ్ ఏరియా కలుపుకొని) విస్తీర్ణముగల (గ్రౌండ్ ఫ్లోర్ లోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.201 కు చెందిన అవిభాజ్యపు ఉమ్మడి భాగమైన 36-28 చ॥గ॥లు లేదా 30-33 చ॥మీ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, మెట్లు మరియు లిఫ్ట్, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము.

షెడ్యూలు నెం.3 : గుంటూరు జిల్లా, నల్లపాడు యస్ఆర్ఒ లో రిజిస్టర్డ్ కాబడిన దస్తావేజు నెం.2181/2022 ప్రకారం శ్రీ సజ్జా నితిన్ చక్రవర్తి, తండ్రి : సజ్జా సురేష్‌కు చెందిన ఆస్తి : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో, ఏటి అగ్రహారం ఎక్స్‌టెన్షన్, నల్లపాడు గ్రామము లో అసెస్‌మెంట్ నెం.1021219778, డి.నెం.119, ప్లాట్ నెంబర్లు 17 మరియు 16 లోని డోరు నెం.92-34/7-201 నందు మొత్తం 362-83 చ॥గ॥లు లేదా 303-36 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఇంటి స్థలములో నిర్మించిన **"సాయి శ్రేష్ఠ ప్యారడైజ్"** అపార్ట్‌మెంట్ లో ప్లింత్ ఏరియా 1097 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియా మరియు పార్కింగ్ ఏరియా కలుపుకొని) విస్తీర్ణముగల (గ్రౌండ్ ఫ్లోర్ లోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.202 కు చెందిన అవిభాజ్యపు ఉమ్మడి భాగమైన 36-28 చ॥గ॥లు లేదా 30-33 చ॥మీ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** ఉమ్మడి వరండా, మెట్లు మరియు లిఫ్ట్, **ఉత్తరం:** శూన్యాకాశము.

షెడ్యూలు నెం.4 : గుంటూరు జిల్లా, తెనాలి యస్ఆర్ఒ లో రిజిస్టర్డ్ కాబడిన దస్తావేజు నెం.3671/2023 ప్రకారం శ్రీ సజ్జా నితిన్ చక్రవర్తి, తండ్రి : సజ్జా సురేష్‌కు చెందిన ఆస్తి : ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, సూర్యా నగర్ వెంచర్ దగ్గర, గొడవర్రు గ్రామము, డివిజన్ నెం.312/1, అడంగల్ ప్రకారం 312/1ఎ, సమీప డోరు నెం.1-83 నందు 5929.00 చ॥గ॥లు లేదా 4957.00 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** మల్లెల విజయలక్ష్మి మరియు ఇతరుల యొక్క ఆస్తి, **దక్షిణం:** కొనేరు శ్రీకృష్ణ మూర్తి యొక్క ఆస్తి, **పడమర:** యలమంచిలి వెంకట నారాయణ రావు యొక్క ఆస్తి మరియు లేఅవుట్ రోడ్‌కు వెళ్ళు నడకమార్గం, **ఉత్తరం:** కొనేరు దిలీప్ కుమార్ యొక్క ఆస్తి.

పైన పేర్కొన్న ఋణగ్రహీతలు **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్‌యమ్ఇ బిసెంట్ రోడ్ బ్రాంచ్ (63640), విజయవాడ, కృష్ణా జిల్లా** నుండి లోన్స్ / అడ్వాన్సుల రూపంలో ఋణసౌకర్యములను పొందియున్నారు. మీరు పొందిన ఋణము తిరిగి చెల్లించనందున **యన్‌పిఎగా** వర్గీకరింపబడి పైన పేర్కొనబడిన సొమ్ము బకాయిగా వున్నది. మేము ఇప్పటికే **20-11-2025** తేదీ గల డిమాండ్ నోటీసు సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద తిరుగు రశీదుతో రిజిష్టర్ పోస్టు ద్వారా పంపించగా అట్టి నోటీసు తిరిగి వచ్చినందున/ ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరలా నోటీసు జారీచేయడమైనది. సెక్షన్ 13(4) చట్టం క్రింద 60 రోజులలోపు పైన చెప్పిన మొత్తాన్ని చెల్లించని పక్షంలో బ్యాంకుకు తనఖావుంచిన సెక్యూరిటీ ఆస్తులను స్వాధీనం చేసుకొనగలమని మా అభిప్రాయాన్ని తెలియచేయడమైనది.

మీకు ఇస్తున్న సూచనలు : 1) అసలు నోటీసు కాపీ/నోటీసుకు సంబంధించిన సమగ్ర వివరములను, అధీకృత అధికారి నుండి పొందవచ్చునని సూచించబడినది. 2) SARFAESI యాక్ట్ క్రింద తదుపరి చర్యలకు పాల్పడకుండా వుండేందుకు **నోటీసు తేదీ** నుండి 60 రోజులలోపు వడ్డీ, ఖర్చులతో సహా మొత్తం బకాయి చెల్లించవలసి వుంటుంది.

ప్రదేశం : విజయవాడ, తేది : 20-11-2025 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్‌యమ్ఇ బిసెంట్ రోడ్ బ్రాంచ్, విజయవాడ.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
యస్‌యమ్ఇ బ్రాంచి బిసెంట్ రోడ్ బ్రాంచి (బ్రాంచ్ కోడ్ : 63640), డోరు నెం.27-129-42 & 27-06-106, గ్రావిటీ టవర్స్, 2వ అంతస్థు, ప్రకాశం రోడ్, విజయవాడ-520002. ఫోన్: 0866-2572192, 2571893, Email: sbi.63640@sbi.co.in

స్వాధీనత ప్రకటన రూల్ 8(1) (స్థిరాస్థుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యమ్.ఇ. బ్రాంచి విజయవాడ, విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ సయాన హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున డైరెక్టర్ శ్రీ సయాన హేమంత్ మరియు శ్రీమతి తోట కళ్యాణి, దస్తావేజు చిరునామా** : ఫ్లాట్ నెం.102, డి.నెం.6-126/29, విభా రెసిడెన్సీ, విశ్వశాంతి స్కూల్ ఎదురు, ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521165, **పోస్టల్ చిరునామా** : ఫ్లాట్ నెం.102, డి.నెం.6-126/29, విభా రెసిడెన్సీ, విశ్వశాంతి స్కూల్ ఎదురు, ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521165, **హామీదారులు : 1) శ్రీ సయాన హేమంత్, తండ్రి : వియస్ ప్రసాదరావు, దస్తావేజు చిరునామా** : డోరు నెం.1-5, పాత రామాలయం లైను, చిన్నగొన్నూరు, గుడ్లవల్లేరు మండలం, ఆంధ్రప్రదేశ్-521329, **పోస్టల్ చిరునామా** : డోరు నెం.1-5, పాత రామాలయం లైను, చిన్నగొన్నూరు, గుడ్లవల్లేరు మండలం, ఆంధ్రప్రదేశ్-521329, **2) శ్రీమతి తోట కళ్యాణి, భర్త : సయాన హేమంత్, దస్తావేజు చిరునామా** : డోరు నెం.1-5, పాత రామాలయం లైను, చిన్నగొన్నూరు, గుడ్లవల్లేరు మండలం, ఆంధ్రప్రదేశ్-521329, **పోస్టల్ చిరునామా** : డోరు నెం.1-5, పాత రామాలయం లైను, చిన్నగొన్నూరు, గుడ్లవల్లేరు మండలం, ఆంధ్రప్రదేశ్-521329 వారిని నోటీసులో ఉదహరించబడిన సిసి అకౌంట్ నెం.41913655446 ప్రకారం **ది.13-10-2025 నాటికి బకాయిసొమ్ము రూ.2,42,09,172/- (అక్షరాల రెండు కోట్ల నలభైరెండు లక్షల తొమ్మిది వేల నూట డెబ్బైరెండు రూపాయలు మాత్రము)** ప్లస్ తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు చెల్లించనందున ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.13-10-2025 న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.**

ఋణగ్రహీత/ హామీదారులు బకాయిసొమ్మును మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు, హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి, ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **ది.16-12-2025 న** దిగువ పేర్కొన్న **ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీనత** తీసుకోవడమైనదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకువారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము **ది.13-10-2025 నాటికి బకాయిసొమ్ము రూ.2,42,09,172/- (అక్షరాల రెండు కోట్ల నలభైరెండు లక్షల తొమ్మిది వేల నూట డెబ్బైరెండు రూపాయలు మాత్రము)** మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యమ్.ఇ. బ్రాంచి విజయవాడ, విజయవాడ వారి** ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత/ హామీదారులు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

బ్యాంకుకు తనఖావుంచబడిన స్థిరాస్తుల వివరములు

మెస్సర్స్ సయాన హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున డైరెక్టర్ శ్రీ సయాన హేమంత్ మరియు శ్రీమతి తోట కళ్యాణి వారి కోసం తనఖావుంచబడిన ఆస్తుల వివరములు ఈ క్రింది విధంగా (బ్యాంకుకు తనఖావుంచబడిన స్థిరాస్థుల దస్తావేజుల వివరములు షెడ్యూలు-సి నందు పేర్కొనబడినవి).

షెడ్యూలు-సి (పార్ట్-1)

(హైపోథికేషన్ చేయబడిన ఆస్తుల వివరములు, అనగా దస్తావేజులలో పేర్కొన్న స్టాక్స్, పుస్తకములలోని అప్పులు, వినియోగించదగిన స్టోర్స్ & విడిభాగాలు మరియుహైపోథికేటెడ్ మూవబుల్స్, ప్లాంట్ & మిషనరీ మొదలైన వాటితో పాటు గల ఆస్తులు) (షెడ్యూలు-బి) (ప్రైమరీ).

(పార్ట్-2) తనఖావుంచబడిన ఆస్తుల వివరములు

మెస్సర్స్ సయాన హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున డైరెక్టర్ శ్రీ సయాన హేమంత్ మరియు శ్రీమతి తోట కళ్యాణి, బ్యాంకుకు తనఖావుంచబడిన స్థిరాస్థుల దస్తావేజుల వివరములు షెడ్యూలు-బి నందు పేర్కొనబడినవి.

షెడ్యులు ఆస్తుల వివరములు

రిజిస్ట్రేషన్ ప్రకారం ఆస్తి వివరములు : 1) ది.30-07-2020 నాటి దస్తావేజు నెం.2670/2020 ప్రకారం ఆర్.యస్.నెం.667/1ఎ, డి.నెం.7-224 లోని శ్రీమతి పులి వెంకట నరసమ్మ, భర్త : పులి దుర్గా ప్రసాద్‌కు చెందిన 677.33 చ॥గ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలము ఆస్తి.

2) ది.05-12-2020 నాటి దస్తావేజు నెం.4682/2020 ప్రకారం ఆర్.యస్.నెం.667/1ఎ, డి.నెం.7-224 లోని శ్రీమతి బుదూరు పద్మావతి, భర్త : మెట్టికాయల రామబ్రహ్మంకు చెందిన 577.5 చ॥గ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలము ఆస్తి.

3) ది.15-02-2023 నాటి జిపిఎ నెం.2306/2023 ప్రకారం వివరములు : ఉయ్యూరు-521165, ఫ్లోర స్కూల్ రోడ్, ఆర్.యస్.నెం.667/1ఎ, డబ్ల్యూ.నెం.7, వియల్‌టి అసెస్‌మెంట్ నెం.1144010518, 1144010519, డి.నెం.7-224 లోని 1184.43 చ॥గ॥లు లేదా 990.33 చ॥మీ॥ల విస్తీర్ణములోని సాయి లాలిత్య హైట్స్ పేరున గల రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : తలగలదివి నాగమల్లేశ్వరి యొక్క ఆస్తి, **దక్షిణం :** రాచపూడి శాంతి యొక్క ఆస్తి, **పడమర :** పులి నాగ సుధాకర్ యొక్క ఆస్తి, **ఉత్తరం :** 40 అ॥ల వెడల్పుగల మునిసిపల్ రోడ్డు. **డెవలపర్ షేర్ : ది.18-05-2023 నాటి యమ్ఒడి దస్తావేజు నెం.6124/2023 ప్రకారం మెస్సర్స్ సయాన హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బ్యాంకుకు తనఖావుంచబడిన ఆస్తి.**

ఫ్లోర్/ ఫ్లాట్ నెం.: గ్రౌండ్ ఫ్లోర్ జి-2, ప్లింత్ ఏరియా : 1067.25 చ॥అ॥లు, ఫ్లోర్/ ఫ్లాట్ నెం.: సెకండ్ ఫ్లోర్ 202, ప్లింత్ ఏరియా : 1067.25 చ॥అ॥లు, ఫ్లోర్/ ఫ్లాట్ నెం.: థర్డ్ ఫ్లోర్ 301, 302, ప్లింత్ ఏరియా : 1067.25 చ॥అ॥లు, 1067.25 చ॥అ॥లు, ఫ్లోర్/ ఫ్లాట్ నెం.: పోర్త్ ఫ్లోర్ 301401, ప్లింత్ ఏరియా : 1067.25 చ॥అ॥లు.

నోటీసులో పేర్కొన్న సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ 13 ప్రకారం బ్యాంక్ యొక్క వ్రాతపూర్వక నోటీసు లేకుండా పైన పేర్కొన్న తనఖాఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని తెలియజేయడమైనది.

మెస్సర్స్ సయాన హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి అభ్యర్ధన మేరకు జారీచేయబడిన మరియు చెల్లించవలసిన బకాయి బిల్లులు, బ్యాంక్ గ్యారెంటీలు మరియు లెటర్ ఆఫ్ క్రెడిట్ క్రింద ఉత్పన్నమయ్యే బకాయిలను తిరిగి చెల్లించమని మీకు తెలియజేసే హక్కులను బ్యాంక్ కలిగి ఉంది.

చట్టంలోని ఏవైనా వర్తించే నిబంధనల ప్రకారం ఇది అవసరమని భావించినందున, చట్టపరమైన చర్యలపై అనేక ఇతర చర్యలను ప్రారంభించే బ్యాంక్ హక్కుకు ఈ నోటీసు పక్షపాతం లేకుండా ఉంది.

ప్రదేశం : విజయవాడ, తేది : 16-12-2025 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్‌యమ్ఇ బిసెంట్ రోడ్ బ్రాంచ్, విజయవాడ.

TATA టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ **డిమాండ్ నోటీసు**
సంప్రదించు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గన్‌పత్రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013. సంప్రదించు నెం.(022) 66069383.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 3తో చదువవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టం") యొక్క సెక్షన్ 13(2) క్రింద.

ఏదైతే, క్రింది సంతకందారు **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (TCHFL)యొక్క అధీకృత అధికారిగా, చట్టం క్రింద మరియు రూల్స్ యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ తేదినాటి వివరాలతో కూడిన డిమాండ్ నోటీసులను ఇప్పటికే జారీచేయబడినవి, చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) (అందరు విడివిడిగా లేదా ఉమ్మడిగా "బాధ్యులు"గా పేర్కొనబడిన)/ దిగువ జాబితాలోని చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులను, దిగువ ఇచ్చిన వివరాల ప్రకారం, సంబంధిత నోటీసుల తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించవసిందిగా కోరినారు. సదరు నోటీసుల కాపీలు అక్నాలెడ్జిమెంట్ డ్యూగల రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపబడినవి మరియు దిగువ సంతకందారుని వద్ద లభించును, మరియు సదరు బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు అవసరమైనచో వారు ఏదేని పనిదినమున కార్యాలయ పనివేళల్లో క్రింది సంతకందారు నుండి సదరు కాపీలను సేకరించవచ్చును.
పై దానికి అనుగుణంగా, సదరు బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులకు ఇందుమూలంగా మరొకసారి నోటీసు ఇవ్వబడునది ఏమనగా, సంబంధిత నోటీసుల తేదీ నుండి 60 రోజుల్లోగా TCHFLకు సదరు బాధ్యుల ద్వారా నిర్వహించబడిన ఏదేని, రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలు/ లిఖిత రూపంలో చదువగల చెల్లింపులు/ లేదా పరిపూర్ణత తేదీనాటికి కాలంలో క్రింద పేర్కొనబడిన తేదీల నుండి దిగువ వివరించినట్లు తదుపరి వడ్డీతోపాటు, వారి పేర్లకు ఎదురుగా ఇవ్వబడిన దిగువ సూచించిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడినది.
సదరు బాధ్యులకు సంబంధించి రుణాలను తిరిగిచెల్లించు బకాయి కొరకు హామీగా,దిగువ హామీచూపిన ఆస్తులు TCHFLకు తాకట్టుపెట్టబడినది.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	బాధ్యు(లు)/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధు(ల) పేరు	దిగువ తేదీనాటికి బాకియున్న పూర్తి బకాయి(రూ.)	డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఏ తేది
1.	9459169 & 9469632	1) శ్రీ వేదల శ్రీకృష్ణ (రుణగ్రహీత) 2) శ్రీమతి వేదల శ్రీవాణి (సహ-రుణగ్రహీత)	11-12-2025 నాటికి రూ.25,12,571/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల పన్నెండు వేల ఐదు వందల డెబ్బై ఒకటి మాత్రమే)	11-12-2025 & 11-12-2025

సెక్యూర్డ్ అస్తులు/ స్థిరాస్తులు/ తనఖాపెట్టిన ఆస్తుల వివరణ: షెడ్యూలు ఆస్తి: ఐటెం 1: కృష్ణా జిల్లా, జిల్లా రిజిస్ట్రార్ విజయవాడ ఈస్ట్, గుణదల ఎస్.ఆర్.ఓ, ఎనికేపాడు గ్రామపంచాయతీ మరియు గ్రామం, ఆర్.ఎస్ నెం.155/2, 156/2, 157/3, స్థలం 250 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది, **దీనికి సరిహద్దులు: తూర్పు:** ఎ. సాంబ శివరావు గారి-43-0 అ.లు, **దక్షిణం:** ఎస్.వెంకటేశ్వర్లు ఫ్యాక్టరీ గోడ-53.4 అ.లు, **పడమర:** 33-0 అ.ల వెడల్పు రోడ్డు-43.0 అ.లు, **ఉత్తరం:** 12-0 అ.ల వెడల్పు రోడ్డు: 53.4 అ.లు.
ఈ సరిహద్దుల మధ్య మొత్తం 250 చ.గ.లు లేదా 213.21 చదరపు మీటర్ల విస్తీర్ణంలోని 41.6 చ.గ.లు లేదా 34.78 చ.మీ.ల నిర్దిష్టంగా పేర్కొనని వాటా. **ఐటెం 2:** పైన పేర్కొన్న ఐటెం నెం.1 ఆస్తిలో "విష్ణు ప్రియ రెసిడెన్సీ" పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్లలో, 2వ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెం.302, **దీనికి సరిహద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై మరియు ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. పై సరిహద్దుల మధ్య ఫ్లాట్ నెం.302, 2వ అంతస్తు, విస్తీర్ణం 940 చ.అ.ల ప్లింత్ ఏరియా, 100 చ.అ.ల ఉమ్మడి ఏరియా, 100 చ.అ.ల కార్ పార్కింగ్, అన్ని సౌకర్యాలు, ఫిక్చర్లు, ఫిట్టింగ్‌లతో పాటు, ఉమ్మడి ప్రాంతాలు మరియు సౌకర్యాలలో ఉమ్మడి హక్కులతో, దానికి సంబంధించిన అన్ని సులభతర హక్కులతో.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	బాధ్యు(లు)/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధు(ల) పేరు	దిగువ తేదీనాటికి బాకియున్న పూర్తి బకాయి(రూ.)	డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఏ తేది
5.	9953396	1) శ్రీ రవిపాటి ప్రతాప్ చౌదరి (రుణగ్రహీత) 2) శ్రీమతి పి మయూరి (సహ-రుణగ్రహీత)	15-12-2025 నాటికి రూ.10,93,443/- (రూపాయలు పది లక్షలతొంభై మూడు వేల నాలుగు వందల నలభై మూడు మాత్రమే)	16-12-2025 & 08-12-2025

సెక్యూర్డ్ ఆస్తులు/ స్థిరాస్తులు/ తనఖాపెట్టిన ఆస్తుల వివరణ: షెడ్యూలు ఆస్తి: ఆస్తి ఫ్లాట్ నెం.34, ఎల్.పి.నెం.73/2013/విజిఎ, ఆర్.ఎస్.నెం.186/3, 186/4లోని మొత్తం ఎక 1.12 సెంట్ల విస్తీర్ణంలో, చిన అవుటపల్లి గ్రామం, గన్నవరం సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, సబ్ రిజిస్ట్రార్, గన్నవరం-521101 పరిధిలో ఉంది, సెటిల్‌మెంట్ డీడ్ నెం.3521/2017 ప్రకారం ఇది శ్రీ రావిపాటి ప్రతాప్ చౌదరి వారిపేరున ఉంది మరియు దీని సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: **తూర్పు:** ప్లాట్ నెం.33; **దక్షిణం:** ప్లాట్ నెం.35, **పడమర:** 40 అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.34 మిగిలిన ఉత్తర భాగం; ఈ పై సరిహద్దుల లోపల 189.44 చదరపు గజాలు లేదా 158.390 చదరపు మీటర్ల స్థలం, అన్ని సులభతర హక్కులతో సహా.

చెల్లింపు మరియు లేదా/పరిపూర్ణత తేదీనాటికి వెచ్చించిన ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥నవిసంబంధిత డిమాండ్ నోటీసుల్లో మరిన్ని ప్రత్యేకంగా చూపిన రేటుపై తదుపరి వడ్డీ,అదనపు వడ్డీతోసహా చెల్లించవలసిందిగా కోరబడినది. ఒకవేళ సదరు బాధ్యులు పైన చూపినట్లుగా, TCHFLకు చెల్లింపులు చేయుటలో విఫలం చెందిన విషయంలో, ఖర్చులు &పరిణామాలతో పై పేర్కొన్న బాధ్యులు/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధుల పూర్తి బాధ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ క్రింద పైసెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తులపై TCHFL చర్యలు తీసుకొంటుంది.
సదరు బాధ్యులు/ చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు సదరు చట్టం క్రింద TCHFL వారివ్రాతపూర్వక అనుమతి లేనిదే అమ్మకం, లీజు లేదా ఇతర రూపాల ద్వారా పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తు(ల) బదిలీ చేయుటలో సదరు చట్టం క్రింద నిషేధింపబడినారు. చట్టం లేదా రూల్స్ యొక్క నియమాలనుఉల్లంఘించుట లేదా ఉల్లంఘించుటకు ప్రేరేపించే ఎవరైనా వ్యక్తికి చట్టం క్రింద జైలుశిక్ష మరియు/ లేదా జరిమానా విధించబడుతుంది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 22-12-2025 సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

Piramal Finance
పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిఎఫ్ఎల్)
రిజిస్టర్డు ఆఫీసు చిరునామా: యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరమల్ అమిటి బిల్డింగ్, పిరమల్ అగస్త్యా కార్పొరేట్ పార్క్, కామని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్ల (వెస్ట్), ముంబయి-400 070.
CIN: L65910MH1984PLC032639, Web Side:- www.piramalfinance.com

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద, దిగువ సంతకందారు **పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిఎఫ్ఎల్) (గతంలో పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధీకృత అధికారి, డిమాండ్ నోటీసు జారీచేసి, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద, దిగువ రుణగ్రహీతలు ("సదరు రుణగ్రహీతలు")ను వారిచేత నిర్వహించిన ఏవేని ఇతర పత్రాలు/ వ్రాతలతో చదువబడే రుణ అగ్రిమెంట్ క్రింద దిగువ పేర్కొనబడిన తేదీనుండి చెల్లించాల్సిన మరియు లేదా రియలైజేషన్ తేదీ వరకు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా **పిఎఫ్ఎల్** కు ఇందు దిగువ పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా సదరు రుణగ్రహీతలను మరోసారి నోటీసు ఇవ్వబడుచున్నది. సదరు రుణంను తిరిగి చెల్లించుటకు హామీగా సదరు రుణగ్రహీతచేత **పిఎఫ్ఎల్** కు దిగువ ఆస్తులు తాకట్టుపెట్టబడినవి.

రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు	డిమాండ్ నోటీసు తేది& మొత్తాలు ఎన్‌పిఏ తేదీతో	సెక్యూర్డ్ అసెట్ (స్థిరాస్తి) వివరణ
(ఎల్‌సి నం. 10600001343, గుంటూరు (బ్రాంచి), అనిల్ రెడ్డి మారంరెడ్డి (రుణగ్రహీత), సరస్వతి మారంరెడ్డి (సహ-రుణగ్రహీత-1)	05.12.2025/ రూ.31,97,509/- (రూ. ముప్పై ఒక లక్షల తొంబై ఏడు వేల ఐదు వందల తొమ్మిది మాత్రమే) ఎన్‌పిఏ (08.10.2025)	1) **షెడ్యూలు-ఎ:** గుంటూరు జిల్లా, తాడికొండ సబ్-డిస్ట్రిక్ట్, లాం గ్రామ పంచాయతి ఏరియా, లాం గ్రామం, డోర్ నం.136/1, పూర్తి విస్తీర్ణం ఎక.4.51సెంట్లు లో, విస్తీర్ణం 1185చ.గ.ల సైటు ((హిల్లి లాంప్స్) "భవనం కన్‌స్ట్రక్షన్స్" అపార్టుమెంట్. **సరిహద్దులు: తూర్పు:** గుంటూరు నుండి అమరావతి మెయిన్ రోడ్-81అ.లు, **దక్షిణం:** కొల్లికొండ సాంబయ్యకు చెందిన సైటు-131.3అ.లు, **పడమర:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన సైటు & ఇతర ప్లాట్లు-83, **ఉత్తరం:** కొల్లికొండ గంగాధర రావుకు చెందిన సైటు-129అ.లు, ఈ సరిహద్దుల్లో "భవనం కన్‌స్ట్రక్షన్"గా పిలువబడు అపార్టుమెంట్ కాంప్లెక్స్ 1158.8చ.గ.లు లేదా 991.44చ.మీ.ల విస్తీర్ణపు సైటు. **షెడ్యూలు-బి:** ఈజిమెంట్ అప్పుటెనంట్స్ మొ॥ వంటి హక్కులతోసహా దీని ఉమ్మడి& జాయింట్ హక్కులతోపాటు అన్ని వసతులుతోపాటు మరియు 1207 చ.అ.లు (కార్ పార్కింగ్ ఏరియాతో ఉమ్మడి ఏరియాతో కలిపి) ప్లింత్ ఏరియాతో "భవనం కన్‌స్ట్రక్షన్" (హిల్లి ల్యాంప్స్) యొక్క 4వ అంతస్తులో గల ఫ్లాట్ నం.504తోపాటు 59.29చ.గ.లు లేదా 49.57చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని& సూచించజాలని వాటా. సరిహద్దులు: తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఒపెన్ టు స్కై & మెట్లు. ఈ సరిహద్దుల్లో స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి ఈజిమెంట్స్, అప్పుటెనన్సెస్ మొ॥వటి హక్కులతో కలిపి అన్ని ఉమ్మడి& జాయింట్ హక్కులతోపాటు ఒక అసంపూర్తి ఫ్లాట్ నం.504.
(ఎల్‌సి నం. 10600001347, గుంటూరు (బ్రాంచి), అనిల్ రెడ్డి మారంరెడ్డి (రుణగ్రహీత), సరస్వతి మారంరెడ్డి (సహ-రుణగ్రహీత-1)	05.12.2025/ రూ.31,66,834/- (రూ. ముప్పై ఒక లక్షల అరవై ఆరు వేల ఎనిమిది వందల ముప్పై నాలుగు మాత్రమే) ఎన్‌పిఏ (08.10.2025)	2) **షెడ్యూలు-ఎ:** గుంటూరు జిల్లా, తాడికొండ సబ్-డిస్ట్రిక్ట్, లాం గ్రామ పంచాయతి ఏరియా, లాం గ్రామం, డోర్ నం.136/1, పూర్తి విస్తీర్ణం ఎక.4.51సెంట్లు లో, విస్తీర్ణం 1185చ.గ.ల సైటు ((హిల్లి లాంప్స్) "భవనం కన్‌స్ట్రక్షన్స్" అపార్టుమెంట్. **సరిహద్దులు: తూర్పు:** గుంటూరు నుండి అమరావతి మెయిన్ రోడ్-81అ.లు, **దక్షిణం:** కొల్లికొండ సాంబయ్యకు చెందిన సైటు-131.3అ.లు, **పడమర:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన సైటు & ఇతర ప్లాట్లు-83, **ఉత్తరం:** కొల్లికొండ గంగాధర రావుకు చెందిన సైటు-129అ.లు, ఈ సరిహద్దుల్లో "భవనం కన్‌స్ట్రక్షన్"గా పిలువబడు అపార్టుమెంట్ కాంప్లెక్స్ 1158.8చ.గ.లు లేదా 991.44చ.మీ.ల విస్తీర్ణపు సైటు. **షెడ్యూలు-బి:** ఈజిమెంట్ అప్పుటెనంట్స్ మొ॥ వంటి హక్కులతోసహా దీని ఉమ్మడి& జాయింట్ హక్కులతోపాటు అన్ని వసతులుతోపాటు మరియు 1207 చ.అ.లు (కార్ పార్కింగ్ ఏరియాతో ఉమ్మడి ఏరియాతో కలిపి) ప్లింత్ ఏరియాతో "భవనం కన్‌స్ట్రక్షన్" (హిల్లి ల్యాంప్స్) యొక్క 4వ అంతస్తులో గల ఫ్లాట్ నం.504తోపాటు 59.29చ.గ.లు లేదా 49.57చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని& సూచించజాలని వాటా. సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఫ్లాట్ నం.101 & సదరు ఆస్తి మధ్య లిఫ్టు & ఒపెన్ టు స్కై, **పడమర:** ఒపెన్ టు స్కై ఉత్తరం: ఒపెన్ టు స్కై. ఈ సరిహద్దుల్లో స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి ఈజిమెంట్స్, అప్పుటెనన్సెస్ మొ॥వటి హక్కులతో కలిపి అన్ని ఉమ్మడి& జాయింట్ హక్కులతోపాటు ఒక అసంపూర్తి ఫ్లాట్ నం.102.

సదరు రుణగ్రహీతలు పై చెప్పినట్లుగా **పిఎఫ్ఎల్** కు చెల్లించుటలో విఫలంచెందిన, పై హామీచూపిన ఆస్తులపై రుణగ్రహీతల పూర్తి బాధ్యతపైననే వర్తించబడు రూల్స్ మరియు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్ పై చర్యలు తీసుకొంటుంది. **పిఎఫ్ఎల్** యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా రూపాలలో పై సదరు ఆస్తులను బదిలీచేయుట నుండి చట్టం క్రింద నిషేధింపబడినారు. సదరు చట్టం లేదా రూల్స్ యొక్క నియమాలను ఉల్లంఘించిన ఎవరైనా చట్టం క్రింద ఇవ్వబడిన నియమాల క్రింద జైలు శిక్ష మరియు జరిమానాకు బాధ్యులగుదురు.

తేది: 22.12.2025, ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్ **సం/- (అధీకృత అధికారి), పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్.**

అక్రమ వలసదారులకు కాంగ్రెస్ సహకారం

- ప్రధాని మోడీ విమర్శలు

దిబ్రూగఢ్ : కాంగ్రెస్ పార్టీ అక్రమ వలసదారులకు మద్దతు ఇచ్చి, ఓటు బ్యాంకు పెంచుకోవాలని ప్రయత్నిస్తోందని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు అక్రమంగా వస్తున్న వలసదారులు అసోంలో స్థిరపడేందుకు కాంగ్రెస్ పార్టీ సహకరిస్తోందన్నారు. అసోంలోని దిబ్రూగఢ్ జిల్లాలో రూ.10,601 కోట్లతో నిర్మించిన ఎరువుల తయారీ కర్మాగారాన్ని మోడీ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం అధికారాన్ని చేజిక్కించుకోవాలనే ఉద్దేశంతోనే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటోందని ఆరోపించారు. "ఎస్ఐఆర్ ప్రక్రియను అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా ప్రయత్నిస్తోంది. నేనేం మంచి చేయాలనుకున్నా.. దానికి మోకాలడ్డుతోంది. ప్రజల గౌరవం, ఉనికిని కాపాడేందుకు బిజెపి ప్రభుత్వం కృషి చేస్తోంది. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాల నుంచి అసోంను రక్షించాల్సిన అవసరం ఉంది." అని మోడీ తెలిపారు. అసోం అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అక్కడ బిజెపి ఇప్పటి నుంచే అభివృద్ధి పనుల పేరిట ప్రత్యర్థి పార్టీలపై రాజకీయ విమర్శలకు దిగుతున్నదని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఢాకా యూనివర్శిటీలో.. బంగబంధు హాల్ పేరు ఉస్మాన్ హాదిగా మార్పు

ఢాకా : డాకా యూనివర్శిటీలోని బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ హాల్ పేరును ప్రముఖ యువనేత షరీఫ్ ఉస్మాన్ హాది జ్ఞాపకార్థంగా మార్చినట్లు స్థానిక మీడియా ఆదివారం తెలిపింది. హాల్ యూనియన్ అయిన విద్యార్థి సంఘం శనివారం యూనివర్శిటీ ప్రధాన ద్వారం ఎదుట ఉన్న నేమ్‌ప్లేట్‌ను తొలగించి, దాని స్థానంలో షహీద్ షరీఫ్ ఉస్మాన్ హాది హాల్ అనే నేమ్‌ప్లేట్‌ను ఏర్పాటు చేసినట్లు మీడియా పేర్కొంది. హాల్ ప్రధాన భవనంపై ఉన్న బంగబందు షేక్ ముజిబుర్ రెహాన్ చిత్రపటంపై విద్యార్థులు రంగు పూస్తున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి.

దుండగుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన బంగ్లాదేశ్ యువనేత, ఇంక్విలాబ్ మంచో సంస్థ కన్వీనర్ షరీఫ్ ఉస్మాన్ హాది చికిత్స పొందుతూ గురువారం మరణించిన సంగతి తెలిసిందే. హాది మృతితో బంగ్లాదేశ్ అంతటా దాడులు, విధ్వంసానికి దారితీసింది.

కాలగర్భంలోకి ఖజానా చెస్టులు!

- నిర్లక్ష్యానికి గురవుతున్న 140 ఏళ్ల వారసత్వ సంపద
- చింతపల్లి సబ్ ట్రెజరీలో మూలకు చేరిన బ్రిటీష్ ఆనవాళ్లు

ప్రజాశక్తి- చింతపల్లి

చింతపల్లి సబ్ ట్రెజరీ కార్యాలయంలో బ్రిటిష్ పాలన కాలానికి చెందిన విలువైన అభివృద్ధి ఆనవాళ్లు నేటికీ చెక్కు చెదరకుండా ఉన్నప్పటికీ, అవి కాలగర్భంలో కలిసిపోతున్న పరిస్థితి నెలకొంది. సుమారు 140 సంవత్సరాల క్రితం తయారైన మూడు టన్నుల బరువైన ఇనుప ఖజానా చెస్ట్ ప్రస్తుతం కార్యాలయంలో మూలన నిర్లక్ష్యంగా పడి ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలోని సబ్ ట్రెజరీ కార్యాలయంలో బ్రిటిష్ కాలం నుంచి ప్రభుత్వానికి సేవలు అందించిన రెండు చెక్క ఖజానా చెస్టులు, ఒక భారీ ఇనుప చెస్ట్ ఉన్నాయి. వీటిలో సుమారు మూడు వేల కిలోల బరువున్న ఇనుప చెస్ట్‌లో ఒక సమయంలో మూడు కోట్ల రూపాయలకు పైగా నగదును నిల్వ చేసి, ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల చెల్లింపులకు వినియోగించేవారని తెలుస్తోంది. చెక్కతో తయారై, ఇనుప తాపడం కలిగిన చెస్టుల్లో నగదుతో పాటు ప్రభుత్వానికి చెందిన అత్యంత విలువైన కీలక పత్రాలు, రికార్డులను భద్రపరిచేవారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందే, 1884లో మద్రాసులో తయారైన ఈ ఇనుప చెస్ట్‌కు సంబంధించిన పైకప్పు ఒక్కటే సుమారు 500 కిలోల బరువు ఉంటుందని అధికారులు చెబుతున్నారు.మొత్తం మీద బ్రిటిష్ సామ్రాజ్యపు ఇనుప అభివృద్ధి ఆనవాళ్లు నేటికీ అల్లూరి జిల్లాలో భద్రంగా ఉండటం గమనార్హం. అయితే తగిన సంరక్షణ, గుర్తింపు లేకపోవడం వల్ల చారిత్రక సంపద కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ఈ ఖజానా చెస్టులను వారసత్వ సంపదగా ప్రకటించి, ప్రముఖ మ్యూజియంలో ప్రజల సందర్శనార్థం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చరిత్రాభిమానులు, స్థానికులు కోరుతున్నారు.

మూలకు చేరడంతో తుప్పు పట్టిన ఇనుప పెట్టె

బెంగళూరుసభలో మాట్లాడుతున్న వాసుకి, హాజరైన జనం

ప్రత్యామ్నాయ రాజకీయాలతోనే సమస్యల పరిష్కారం

- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు వాసుకి

బెంగళూరు : ప్రజావ్యతిరేకంగా ఉన్న బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్‌లకు ప్రత్యామ్నాయంగా విశ్వసనీయమైన రాజకీయాలను ప్రజలు కోరుకుంటున్నారని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు యు.వాసుకి అన్నారు. ఆ ఆకాంక్షను నెరవేర్చేందుకు, ప్రత్యామ్నాయ రాజకీయ దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యాన ప్రచారం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బెంగళూరులోని ఫ్రీడమ్ పార్కులో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీల ప్రజా వ్యతిరేక స్వభావం రోజురోజుకూ బహిర్గతమవుతోందని చెప్పారు. ప్రజలే కేంద్రంగా ఉన్న రాజకీయాలు రావాలని రాష్ట్ర వాసులు కోరుకుంటున్నారని తెలిపారు. అందుకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు చెప్పారు. కర్ణాటక రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యు బసవరాజ్ అధ్యక్షత వహించిన ఈ సభలో రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ తదితరులు ప్రసంగించారు.

పొగమంచు దుప్పట్లో ఉత్తర భారతం

న్యూఢిల్లీ : ఉత్తర భారతదేశానికి చెందిన రాష్ట్రాల్లో చలి విజృంభిస్తుంది. మధ్యాహ్నం వరకూ పొగ మంచు దట్టంగా కురుస్తుండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రవాణా రంగానికి అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయి. పొగమంచు కారణంగా ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో 110 విమానాలను రద్దు చేశారు. 370కు పైగా విమానాలు ఆలస్యంగా నడిచాయి. ఉత్తర భారతదేశంలోని అనేక ఇతర విమానాశ్రయాల్లోనూ ఇదే పరిస్థితి. మరోవైపు ఢిల్లీలో గాలి నాణ్యత ఆందోళనకరంగానే ఉంది. ఆదివారం ఉదయానికి వాయు నాణ్యత సూచిక (ఎక్యూఐ) 386 పాయింట్లుగా నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సిపిసిబి) తెలిపింది. నిబంధనల ప్రకారం ఎక్యూఐ పాయింట్లు 300 నుంచి 400 మధ్య నమోదైతే 'చాలా పేలవమైనది'గా పేర్కొంటారు. జమ్మూకాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో హిమపాతం మొదలైంది. ఎత్తైన భూభాగాల్లో హిమపాతం పెరిగి లోయలోని పలు ప్రాంతాల కనిష్ఠ ఉష్ణోగ్రతలు

ఘనీభవన స్థానం కంటే దిగువకు పడిపోయాయి. జలవనరుల ఉపరితల భాగాల్లో పలుచని మంచు పొరలు కనిపిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో సున్నా డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. గుల్‌మార్గ్‌లోని స్కై రిసార్ట్, సోనామార్గ్, దూద్‌పత్రి సహా దక్షిణ, ఉత్తర కాశ్మీర్‌లోని ఎత్తైన ప్రాంతాలలో భారీగా మంచు కురుస్తుండటంతో ఆ ప్రాంతాలు శ్వేతవర్ణంలోకి మారిపోయాయి.

కాశ్మీర్ అంతటా పరుచుకున్న మంచు దుప్పటి ఒక వైపు పర్యాటకులను ఆకర్షిస్తుండగా.. మరోవైపు భారీగా మంచు పేరుకుపోయి పెద్ద సంఖ్యలో రోడ్లను మూసివేయడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షం కారణంగా పలుచోట్ల కొండ చరియలు విరిగిపడటంతో జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారిపై రాకపోకలు నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. రాబోయే రోజుల్లో మంచు తీవ్రత ఎక్కువయ్యే అవకాశం ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శీతాకాల సంసిద్ధతపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. భారీ హిమపాతాన్ని ఎదుర్కోవడానికి రోడ్ క్లియరెన్స్, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి లభ్యత వంటి వాటిపై దృష్టి సారించినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

గాజాలో కొనసాగుతున్న పోషకాహార సంక్షోభం

- అడ్డగోలుగా వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్

గాజా : ప్రస్తుతం సుమారు 80శాతం జనాభా తీవ్రమైన ఆహార అభద్రతను ఎదుర్కొంటున్నారని, ఇజ్రాయిల్ ఆంక్షలతో గాజాలో తీవ్రమైన పోషకాహార లోప సంక్షోభం పొంచి వుందని ఐక్యరాజ్యసమితి (యుఎన్) హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి లక్షమందికి పైగా పిల్లలు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. మానవతాసాయంపై ఇజ్రాయిల్ ఆంక్షలతో గాజాలో పరిస్థితి మరింత దిగజారిందని ఆందోళన వ్యక్తం చేసింది. "ఈ విపత్తును అంతం చేయడానికి పెద్ద ఎత్తున మానవతా సాయాన్ని అనుమతించాలి, మానవతా కార్మికులు తమ పనిని చేయడానికి అనుమతించాలి" అని యుఎన్ రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ ఫర్ పాలస్తీనా రెఫ్యూజీస్ ఇన్ ది నియర్ ఈస్ట్ (యుఎన్ఆర్‌డబ్ల్యుఎ) కమిషనర్ జనరల్ ఫిలిప్ లాజారిని అన్నారు.

2025 అక్టోబర్ నుండి కాల్పుల విరమణ అమలులో ఉన్నప్పటికీ, మానవతా అవసరాలు ప్రస్తుత ప్రతిస్పందన సామర్థ్యాన్ని మించిపోయాయని అన్నారు. "సాయం చేరుకోవడం కంటే అవసరాలు వేగంగా పెరుగుతున్నాయి" అని యుఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యానించారు. ఇది ప్రస్తుత మానవతా సాయ అసమర్థతను ఎత్తి చూపుతోందని అన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత పంపిణీలో స్వల్ప మెరుగుదల ఉన్నప్పటికీ, నవంబర్‌లో 67శాతం గృహాలకు ఆహారం, రొట్టెలు అందాయని, కేవలం "ప్రాథమిక మనుగడ అవసరాలు" మాత్రమే తీర్చబడుతున్నాయని అన్నారు.

గాజా జనాభాలో పావు వంతు అంటే ఐదు లక్షలమంది ప్రజలు కరువు పీడిత ప్రాంతాల్లో నివసిస్తున్నారని ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ క్లాసిఫికేషన్ (ఐపిసి) ఆగస్టులో వెల్లడించిన నివేదికలో పేర్కొంది. ఈ సంక్షోభానికి ఇజ్రాయిల్ మానవతా ఆంక్షలు, 7,30,000మందికి పైగా బలవంతంగా స్థానభ్రంశం చెందడం, 96శాతం వ్యవసాయ భూమి నాశనం కావడం కారణమని స్పష్టం చేసింది.

కాల్పుల విరమణకు ఇజ్రాయిల్ తూట్లు

ఇజ్రాయిల్ మానవతా సాయాన్ని అడ్డుకోవడంతోపాటు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. నియంతృత్వ అధికార చర్యలతో పాటు వాణిజ్య, సహాయ ట్రక్కుల ప్రయాణంపై ఆంక్షలు కరువును శాశ్వతం చేశాయి. ఈ అడ్డంకులను తొలగించకపోతే గాజాలో పౌరుల మనుగడే ఉండదని యుఎన్, ఎన్‌జిఒలు హెచ్చరిస్తున్నాయి. 2026 అక్టోబర్ నాటికి తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న 6 నెలల నుండి ఐదేళ్ల వయసున్న 1,01,000 మంది చిన్నారుల్లో, 31,000కంటే ఎక్కువమంది తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఐపిసి నివేదిక తెలిపింది. అదనంగా 37,000 మంది గర్భిణి లేదా పాలిచ్చే తల్లులు తీవ్రమైన పోషకాహార లోపంతో ఉన్నారని, వారికి చికిత్స అవసరమని పేర్కొంది. అన్ని గాజా గవర్నరేట్‌లలో ఆరు నెలల నుంచి 23 నెలల మధ్య వయసున్న ఏ బిడ్డకి కూడా కనీస ఆహార వైవిధ్య అవసరాలను తీర్చడం లేదని తెలిపింది. ఇటీవల శీతాకాల తుపాన్ల కారణంగా ఈ సంక్షోభం మరింత తీవ్రమైంది. తుపాను డిసెంబర్‌లో 55,000 నివాసాలను ముంచెత్తాయి. అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతల వల్ల ముగ్గురు పిల్లలు మరణించారని యుఎన్ ఆఫీసర్ ఫర్ ది కో-ఆర్డినేషన్ ఆఫ్ హ్యూమన్‌టేరియన్ అఫైర్స్ (ఒసిహెచ్ఎ) తెలిపింది. శాశ్వత కాల్పుల విరమణ కోసం, ఇజ్రాయిల్ వెంటనే ఆంక్షలను ఎత్తివేయాలని, మానవతా సాయానికి ఆటంకాలు లేకుండా సరఫరా అయ్యేందుకు అడ్డంకులను తొలగించాలని గుటెరస్ పునరుద్ఘాటించారు.

యుపిలో అత్యధిక నేరాలు

- ఎన్‌సిఆర్‌బి నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ : అత్యధిక నేరాల రేటు కలిగిన రాష్ట్రంగా బిజెపి పాలిత ఉత్తర ప్రదేశ్ తొలి స్థానంలో ఉంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) -2024 ప్రకారం ఐదో స్థానంలో ఢిల్లీ నిలిచింది. దేశవ్యాప్తంగా నేర కార్యకలాపాల ధోరణులు, నమూనాలపై ఈ నివేదిక కీలకమైన వివరాలను వెల్లడించింది. తలసరి నేరాల రేటు, దొంగతనాలు, దోపిడీలు, మహిళలపై నేరాలు తదితర అంశాల ఆధారంగా ఇచ్చిన ఈ నివేదికలో ఆంధ్రప్రదేశ్ పదో స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఆర్థిక మోసాలు, గహహింస, సైబర్ క్రైమ్‌లతో నేరాల రేటు గణనీయంగా పెరిగినట్లు నివేదిక స్పష్టం చేసింది. 2024లో అత్యధిక తలసరి నేరాల రేటు కలిగిన 10 రాష్ట్రాల వివరాలిలా ఉన్నాయి ఉత్తరప్రదేశ్‌లో నేరాల రేటు 7.4గా ఉంది. శాంతిభద్రతలను కాపాడటంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని, దొంగతనాలు, హింసాత్మక నేరాలు, మతహింస అధికంగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్ నేరాల్లో రెండోస్థానంలో ఉంది. నేరాల రేటు 5.8 శాతంగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో రాత్రిపూట ప్రయాణాలపై ఆంక్షలు కొనసాగుతున్నాయి. జార్ఖండ్‌లో నేరాల రేటు 5.3 శాతంగా ఉంది. అక్రమ మైనింగ్ సమస్యలతో పోరాడుతోంది. మేఘాలయలో నేరాలరేటు 5.1 శాతంగా ఉంది. కొన్ని గిరిజన ప్రాంతాల్లో జనాభా తక్కువగా ఉన్నప్పటికీ.. నేరాల రేటు పెరుగుదల ఆందోళన కలిగిస్తోంది. ఢిల్లీలో నేరాల రేటు 5 శాతంగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో జనాభాతో పోలిస్తే అధిక నేరాల రేటును నమోదు చేస్తూనే ఉంది. ముఖ్యంగా లింగ ఆధారిత హింస, దాడులు, దొంగతనాలు వంటి నేరాల సంఖ్య అధికంగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. అస్సాంలో నేరాల రేటు 4.4 శాతంగా ఉంది. అస్సాంలో రాజకీయ అస్థిరత, జాతి ఉద్రిక్తతలతో ముడిపడి ఉంది. భూవివాదాల నుండి సరిహద్దు ప్రాంతాల్లో తిరుగుబాటు సంబంధిత హింస వరకు నేరాలు ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో నేరాల సంఖ్య 4 శాతంగా ఉంది. రాష్ట్రం చాలాకాలంగా అంతర్గత భద్రతా సమస్యలతో పోరాడుతోంది. హర్యానా, ఒడిశా 3.8 శాతంతో 8,9 స్థానాల్లో ఉన్నాయి. 3.6 నేరాల రేటుతో ఆంధ్రప్రదేశ్ 10వ స్థానంలో నిలిచినట్లు ఎన్‌సిఆర్‌బి-2024 నివేదిక తెలిపింది.

'దుర్గం' మార్కెట్‌యార్డ్‌లో సమస్యల కొలువు

- వేధిస్తున్న సిబ్బంది కొరత
- ఎవరికి వారే యమునా తీరే
- యార్డ్ ఆదాయానికి గండి

ప్రజాశక్తి- రాయదుర్గం రూరల్ (అనంతపురం జిల్లా)

రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లు సమస్యలు కొలువుదీరాయి. సిబ్బంది కొరత కారణంగా పలు సమస్యలు ఎదురవుతున్నాయి. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మారడంతో మరిన్ని సమస్యలు నెలకొంటున్నాయి. మార్కెట్‌యార్డ్‌లో రెగ్యులర్ పోస్టులు 11 కాగా ఏడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కార్యదర్శి, సూపర్వైజర్, జూనియర్ మార్కెట్ సూపర్వైజర్, అటెండర్ మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులు గా పనిచేస్తున్నారు. రెగ్యులర్ పోస్టుల స్థానంలో అవుట్‌సోర్సింగ్ పద్ధతిన సెక్యూరిటీ గార్డులు , ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్‌ల ద్వారా మార్కెట్‌యార్డ్‌ను నెట్టుకొస్తున్నారు. అయితే మార్కెట్‌యార్డ్‌లో కొంతమంది పెత్తనం ఎక్కువైంది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యసాధనకు కొందరు అధికారులు ప్రయత్నాలు చేస్తుంటే మరికొంతమంది సిబ్బంది లోపాయికారికంగా వ్యవహరిస్తూ మార్కెట్‌యార్డ్ ఆదాయానికి తూట్లు పొడుస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది సిబ్బంది వ్యాపారస్తులతో కుమ్మక్కై, ఇతర ధికారులను ఇబ్బందులకు గురిచేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. పంట ఉత్పత్తులను తీసుకెళ్తూ దారి మళ్లిన వాహనాలకు మార్కెట్ ఫీజు విధించేందుకు వెళ్ళిన కార్యదర్శి లాంటి అధికారినే కొంతమంది వ్యాపారులు చూసి చూడనట్లు వ్యవహరించాలని హెచ్చరించడం లాంటి సంఘటనలు జరిగాయి. రాయదుర్గం నియోజకవర్గం కర్నాటక సరిహద్దున ఉండడంతో చెక్ పోస్టు దాటేస్తూ మార్కెట్ ఫీజు ను ఎగ్గొట్టే వారికి కొంతమంది సిబ్బంది సహకరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. సామాజికవర్గం పరంగా, పార్టీ పరంగా ఏ ఎండకు ఆ గొడుగు అన్నట్టు కొందరు ఆధిపత్యం చెలాయిస్తున్నట్లు తెలుస్తోంది. రాజకీయ

రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ముఖద్వారం

నాయకుల దగ్గర అతివినయం ప్రదర్శిస్తూ స్వామి భక్తి ని చాటుకుంటూ అంతా తమ గుప్పెట్లో ఉండేలా వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. కొంతమంది స్థానికులు కావడం, వారు ఏళ్లపాటు ఇక్కడే పాతుకుపోవడంతో అక్రమ వసుళ్లలో రాటుదేలారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తప్పిదాలు, అక్రమాలు వెలుగులోకి వచ్చిన సమయంలో ఉన్నతాధికారులు శాఖా పరమైన చర్యలు తీసుకునే చర్యల్లో భాగంగా రెండు లేదా మూడు నెలల ఇతర మార్కెట్ యార్డ్ లలో పనిచేయిస్తున్నారు. తిరిగి వచ్చిన వారు తమ ఆగడాలకు అడ్డులేకుండా చేస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి స్థానిక మార్కెట్‌యార్డ్ సిబ్బంది పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాని స్థానికులు కోరుతున్నారు.

లక్ష్యసాధనకు కృషి : మార్కెట్‌యార్డ్ కార్యదర్శి

రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు విధించిన లక్ష్యాన్ని అధిగమించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు రాయదుర్గం మార్కెట్‌యార్డ్ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం వ్యవసాయ మార్కెట్‌యార్డ్ పరిధిలో మూడు చెక్‌పోస్టులు ఉన్నాయన్నారు. ఉన్న మూడు చెక్ పోస్ట్ ల ద్వారా మార్కెట్ ఫీజు వసూలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కర్నాటక లో పంట ఉత్పత్తులపై 0.60 శాతం మార్కెట్ ఫీజు విధిస్తారని ఆంధ్రాలో ధాన్యం పై 2 శాతం, మిగిలిన పంట ఉత్పత్తులపై 1 శాతం మేర మార్కెట్ ఫీజు వసూలు చేయాల్సి ఉంటుందని చెప్పారు. సరిహద్దు దాటకముందే ఫీజు చెల్లించేలా సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా మార్కెట్ ఫీజు వసూలు చేసేందుకు సమన్వయంతో పనిచేస్తున్నామని వివరించారు.

రాయదుర్గం పట్టణంలోని మొలకలమూరు రోడ్డు , డి.హిరేహళ్, బొమ్మనహాల్ చెక్ పోస్ట్ ల ద్వారా పంట ఉత్పత్తులను రవాణా చేసే సమయంలో మార్కెట్ ఫీజును వసూలు చేస్తారన్నారు. రాయదుర్గం చెక్ పోస్ట్ లో నవంబర్ వరకు రూ.. 23.60 లక్షలు ఫీజు వసూలు చేయాల్సి ఉండగా రూ. 15.42 లక్షలు, డి. హిరేహాల్ చెక్ పోస్ట్ లో రూ. 11.92 లక్షలకు గాను రూ. 7.51 లక్షలు మార్కెట్ ఫీజు రూపంలో వసూలైందన్నారు. ఈ రెండు చెక్‌పోస్టుల నుండి సుమారు 12 లక్షలు దాకా లక్షసాధనలో లోటు ఉందన్నారు. బొమ్మనహాల్ చెక్ పోస్ట్ లో రూ. 29.39 లక్షలకు గాను రూ. 40.82 లక్షలు వచ్చిందన్నారు. రాయదుర్గం, డి. హిరేహాల్ చెక్ పోస్ట్ లలో ఉన్న లోటును బొమ్మనహాలు చెక్‌పోస్టు అధిగమించిందన్నారు. వార్షిక లక్ష్యసాధనకు కృషి చేస్తున్నట్లు కార్యదర్శి శ్రీనివాసులు ఈసందర్భంగా తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం రూ. 1.44 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటిదాకా రూ. 1.61,67,000 మార్కెట్ ఫీజును సమకూర్చి ఆదాయం పెంపునకు కృషి చేసినట్లు కార్యదర్శి శ్రీనివాసులు వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 1.76 లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. 2025 నవంబర్ 30వ తేదీ వరకు 81.84 లక్షల మార్కెట్ ఫీజును వసూలు చేసినట్లు వివరించారు. తుఫాను, ధరలు, ఇతరత్రా కారణాలతో చెక్ పోస్ట్ లలో మార్కెట్ ఫీజు వసూలు పై ప్రభావం పడిందన్నారు.

విధుల్లో చేరని బీహార్ వైద్యురాలు

- నితీష్‌ను వెనకేసుకొచ్చిన గవర్నర్
- పర్వీన్‌కు ఉద్యోగం ఇస్తామన్న జార్ఖండ్

పాట్నా : వైద్యురాలు నస్రత్ పర్వీన్‌కు నియామక పత్రం అందజేసే సమయంలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఆమె ధరించిన ముసుగును తొలగించడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. నియామక పత్రం అందుకున్నప్పటికీ పర్వీన్ నేటి వరకూ విధుల్లో చేరలేదని అధికారులు తెలిపారు. ఆయుష్ వైద్యురాలిగా నియమితులైన పర్వీన్ శనివారం రాత్రి ఏడు గంటల వరకూ విధుల్లో చేరలేదని పాట్నా సివిల్ సర్జన్ అవినాష్ కుమార్ సింగ్ చెప్పారు. విధుల్లో చేరేందుకు పర్వీన్‌కు విధించిన గడువును అధికారులు పొడిగించారు. ఆమె పాట్నా సదర్‌లోని సబల్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరాల్సి ఉంది. ఐదారుగురు వైద్యులు విధుల్లో చేరారని, వారిలో పర్వీన్ లేరని అవినాష్ అన్నారు. ముఖ్యమంత్రి నితీష్ చర్యను రాష్ట్ర గవర్నర్ అరిఫ్ మహమ్మద్ ఖాన్ సమర్థించే ప్రయత్నం చేశారు. 'ఈ ఘటనలో వివాదం అనే పదాన్ని వినడం నాకు బాధ కలిగించింది. తండ్రికి, కుమార్తెకు మధ్య వివాదం ఉంటుందా? దీని నుంచి ఏం పొందాలని అనుకుంటున్నారు? ఆయన మహిళా విద్యార్థినులను కుమార్తెలుగా భావిస్తారు' అంటూ నితీష్‌ను వెనకేసుకొచ్చారు. పర్వీన్‌కు బాసటగా నిలిచేందుకు పొరుగున ఉన్న జార్ఖండ్ ముందుకొచ్చింది. నెలకు మూడు లక్షల రూపాయల జీతంతో ఉద్యోగం, ప్రభుత్వ ఫ్లాట్ ఇస్తామని, పూర్తి భద్రత కల్పిస్తామని జార్ఖండ్ ఆరోగ్య మంత్రి ఇర్ఫాన్ అన్సారీ ప్రకటించారు.

వెస్ట్ బ్యాంక్‌లో 19 కొత్త స్థావరాల ఏర్పాటుకు ఇజ్రాయిల్ ఆమోదం

- పాలస్తీనా భూమిని ఆక్రమించే చర్య

జెరుసలేం : పాలస్తీనా భూభాగం వెస్ట్ బ్యాంక్‌లో 19 కొత్త స్థావరాల ప్రతిపాదనకు ఇజ్రాయిలీ కేబినెట్ ఆదివారం ఆమోదం తెలిపినట్లు ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెట్జాలెల్ స్మోట్రిచ్ తెలిపారు. "మన పూర్వీకుల వారసత్వ భూమిని అభివృద్ధి చేస్తూ, నిర్మిస్తూ, స్థిరపడడం కొనసాగిస్తాం, మన మార్గం స్పష్టం" అని ఆయన తెలిపారు. అక్టోబర్ 10న అమల్లోకి వచ్చిన గాజా కాల్పుల విరమణ అనంతరం ఇజ్రాయిల్ అనేక ఉల్లంఘనలకు పాల్పడుతోంది. తాజాగా వెస్ట్ బ్యాంక్‌లోని పలు ప్రాంతాలను స్వాధీనం చేసుకునేందుకు సిద్ధపడుతుంది. అమెరికా ప్రతిపాదించిన శాంతి ప్రణాళికను అంగీకరించి కూడా పాలస్తీనాపై కాల్పులకు తెగబడుతోంది. పాలస్తీనా దేశ ఏర్పాటుకు ఆటంకాలు కల్పిస్తుంది. పీస్ నౌ సంస్థ నివేదిక ప్రకారం నెతన్యాహూ ప్రభుత్వం వెస్ట్ బ్యాంక్‌లోని స్థావరాల సంఖ్యను దాదాపు 50 శాతం పెంచింది. 2022లో 141 స్థావరాలుంటే ప్రస్తుత ఆమోదించిన వాటితో ఆ సంఖ్య 210కి పెరిగాయి. అంతర్జాతీయ చట్టాల ప్రకారం స్థావరాలు ఏర్పాటు చట్టవిరుద్ధం. అయినా ఇజ్రాయిల్ స్థావరాలు పెంచుకుంటుందని పీస్ నౌ తెలిపింది. ఇజ్రాయిల్ చర్యను పాలస్తీనియన్ కలనైజేషన్ అండ్ వాల్ రెసిస్టెన్స్ కమిషన్ ఖండించింది. ఇది పాలస్తీనా భూమిని బలవంతంగా ఆక్రమించుకోవడం, వర్ణవివక్ష పటిష్టం చేయడం అని ఆ సంస్థ పేర్కొంది.

ఎప్‌స్టీన్ ఫైల్స్ మాయం

- అమెరికా వెబ్‌సైట్‌లో ట్రంప్ ఫొటోలు గాయబ్

వాషింగ్టన్ : అమెరికా న్యాయ శాఖ వెబ్‌సైట్ నుంచి కనీసం 16 ఫైల్స్ అదృశ్యమయ్యాయి. వీటిలో లైంగిక నేరస్తుడైన జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు చెందిన రికార్డులు కూడా ఉండడం గమనార్హం. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఫొటో కూడా మాయమైంది. వెబ్‌సైటులో శుక్రవారం ఫైల్స్‌ను పోస్ట్ చేయగా అవి శనివారం కనిపించలేదు. నగ్నంగా చూపిన మహిళ చిత్రంతోపాటు ఎప్‌స్టీన్, మెలానియా ట్రంప్, ఘిస్లైన్ మాక్స్‌వెల్ పక్కనే ట్రంప్ నిలుచుకున్న ఫొటో కూడా ఉంది. ఫొటోల తొలగింపు ఉద్దేశపూర్వకంగా జరిగిందా లేక పొరపాటున జరిగిందా అనే దానిపై న్యాయ శాఖ ఎలాంటి వివరణ ఇవ్వలేదు. అసలు తొలగించిన చిత్రాలు ఏమిటి, ఎందుకు తొలగించారు వంటి విషయాలపై ఊహాగానాలు వినవస్తున్నాయి. ఎప్‌స్టీన్, ఆయనతో సంబంధం ఉన్న పలువురు ప్రముఖులపై ఇప్పటికే అమెరికన్లలో ఆసక్తి నెలకొని ఉంది. తాజా పరిణామంతో అది మరింత పెరిగింది. ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్టుల అమలును పర్యవేక్షించేందుకు ఏర్పాటుచేసిన కమిటీలో సభ్యులుగా ఉన్న డెమొక్రాట్లు దీనిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'ఇంకా ఏం కప్పిపుచ్చుతారు? అమెరికా ప్రజలకు పారదర్శకత అవసరం' అని వారు సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అమెరికా న్యాయశాఖ విడుదల చేసిన వేలాది ఎప్‌స్టీన్ పత్రాలలో అనేకమంది ప్రముఖుల ప్రస్తావనలు ఉన్నాయి. వీరిలో మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ కూడా ఉన్నారు. లిఖితపూర్వక పత్రాల నుంచి ట్రంప్ పేరు అదృశ్యమైంది. ట్రంప్, ఎప్‌స్టీన్ మధ్య సంబంధాలపై గతంలో అనేక పత్రాలు బహిర్గతమైన సంగతి తెలిసిందే.

ఫిబ్రవరిలో న్యాయ శాఖ వెల్లడించిన పత్రాలలో ట్రంప్ పేరు కనిపించింది. ఉదాహరణకు ఎప్‌స్టీన్‌కు చెందిన ప్రైవేటు జెట్ విమాన లాగ్స్‌లో ట్రంప్ ప్రస్తావన ఉంది. ఎప్‌స్టీన్ నేర కార్యకలాపాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని ట్రంప్ ఖండిస్తూ వచ్చారు. న్యాయ శాఖ తాజాగా బహిర్గతం చేసిన వాటిలో కూడా కొన్ని కీలక పత్రాలు లేవు. బాధితులతో ఎఫ్‌బిఐ జరిపిన ఇంటర్వ్యూలు, నిర్ణయాలతో కూడిన న్యాయ శాఖ ఆంతరంగిక మెమొరాండం వంటివి వీటిలో లేవు.

రాళ్లు తేలి గుంతలుగా ఉన్న రోడ్డు

అస్తవ్యస్తంగా బొర్రా గుహల రోడ్డు

- అవస్థలు పడుతున్న పర్యాటకులు, ఆదివాసీలు

ప్రజాశక్తి- కాశీపట్నం

అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం పర్యాటకులతో ఎల్లప్పుడూ కిటకిటలాడుతోంది. అయినా బొర్రా గుహల రోడ్డు మరమ్మతుకు నోచుకోక పోవడంతో పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారు. ములియాగుడ (బొర్రా జంక్షన్) నుండి బొర్రా గుహల వరకు ఆరు కిలోమీటర్లు దూరం రోడ్డు ప్రమాదకరంగా మారింది.గతంలో కురిసిన వర్షాలకు పూర్తిగా రోడ్డు ధ్వంసమై కంకర రాళ్లు తేలీ గుంతలు గుంతలుగా ఏర్పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. స్థానికులు, పర్యాటకులు ఈ ధ్వంసమైన రోడ్డు మార్గంలో ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఈ ధ్వంసమైన తారు రోడ్డు కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇంతగా గుర్తింపు పొంది వేల సంఖ్యలో బొర్రా గుహలు పర్యాటకులతో కోట్లు సంపాదన వస్తున్నా రోడ్డు ఎందుకు మరమ్మతు చేయటం లేదని వాహనదారులు మండిపడుతున్నారు. అధికారులు స్పందించి ధ్వంసమైన బొర్రా గుహల రోడ్డును మరమ్మతులు చేయించాలని స్థానిక గిరిజనులు, పర్యాటకులు డిమాండ్ చేశారు.

గిరిజనుల వలలో అరుదైన చేప

ప్రజాశక్తి- సీలేరు (అల్లూరి జిల్లా)

ఆంధ్ర-ఒడిశా సరిహద్దు బలిమెల రిజర్వాయర్‌లో అరుదైన దోబీ జాతికి చెందిన చేప గిరిజనుల వలకి చిక్కింది. సరిహద్దు ప్రాంతంలో గిరిజనులు జీవనోపాధి నిమిత్తము ఎన్నో ఏళ్లగా బలిమెల రిజర్వాయర్లో చేపల వేట చేస్తున్నారు. ఆదివారం గిరిజనులు చేపల వేటకు వెళ్లగా వలకు 55 కేజీలు బరువు గల అరుదైన చేప లభ్యం కావడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటి చేపలు అరుదుగా లభ్యం అవుతుంటాయని గిరిజనులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న సీలేరు బాలాజీ లాడ్జి ఓనర్ నక్క జ్ఞానేశ్వర రావు ఆసక్తి కనబరిచి15,000కి కొనుగోలు చేశారు. చేపను చూసేందుకు ప్రజలు ఎగబడ్డారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

బాండ్లు రద్దయినా భారీగా విరాళాలు

- మొదటి స్థానంలో బిజెపి

న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్లను సుప్రీంకోర్టు రద్దు చేసినప్పటికీ వివిధ ఎలక్టోరల్ ట్రస్టుల ద్వారా రాజకీయ పార్టీలకు అందుతున్న విరాళాలు ఏ మాత్రం తగ్గడం లేదు. పైగా అవి మూడు రెట్లు పెరిగి 2024-25లో రూ.3,811 కోట్లకు చేరాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి అత్యధికంగా రూ.3,112 కోట్ల విరాళం అందింది. తొమ్మిది ఎలక్టోరల్ ట్రస్టులు అందించిన మొత్తం విరాళాలలో ఇది ఐదింట నాలుగు వంతుల (82 శాతం) కంటే ఎక్కువే. వివిధ ట్రస్టులు ఎన్నికల సంఘానికి సమర్పించిన కంట్రిబ్యూషన్ నివేదికల ప్రకారం కాంగ్రెస్ పార్టీకి అందిన విరాళం కేవలం రూ.299 కోట్లు మాత్రమే. మొత్తం విరాళాల్లో ఇది ఎనిమిది శాతమే. మిగిలిన రూ.400 కోట్లను (10 శాతం) ఇతర పార్టీలు పొందాయి. 2023-24లో ట్రస్టుల ద్వారా రాజకీయ పార్టీలకు అందిన విరాళం రూ.1,218 కోట్లు. అది ఆ మరుసటి సంవత్సరానికే మూడు రెట్లు పెరిగింది. రాజకీయ పార్టీలకు అందే విరాళాలలో అధిక భాగం ఎలక్టోరల్ ట్రస్టుల ద్వారానే చేరుతుంది. బిజెపికి భారీగా విరాళం ఇచ్చింది ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్. దీని నుంచి బిజెపికి రూ.2,668 కోట్లు అందాయి. ఇదే ట్రస్ట్ నుంచి కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆప్, తెలుగుదేశం వంటి పార్టీలకు కొద్ది మొత్తంలో విరాళాలు అందాయి. ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ సుమారు రూ.915 కోట్లు విరాళంగా అందించింది. ఇందులో కూడా 81 శాతం వాటా బిజెపిదే.

పుతిన్‌తో భేటీ కానున్న మాక్రాన్

- శాశ్వత శాంతిపై చర్చించే అవకాశం

మాస్కో : ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో చర్చలు జరపడానికి వ్లాదిమిర్ పుతిన్ సిద్ధంగా ఉన్నారని రష్యా ప్రకటించింది. దీన్ని స్వాగతిస్తున్నామని ఫ్రాన్స్‌లోని ఎలీసీ ప్యాలెస్ ఆదివారం తెలిపింది..గత వారం ఉక్రెయిన్‌కు మద్దతుగా ఇయూ వడ్డీలేని రుణాన్ని అందించడానికి అంగీకరించిన తర్వాత మాక్రాన్ స్పందించారు. రష్యా అధ్యక్షుడుతో నేరుగా చర్చలు జరపడానికి యూరప్ ఒక మార్గాన్ని కనుగొనాలన్నారు. తరువాత రష్యా దీనికి అంగీకరించి, స్వాగతించింది. అనంతరం రాబోయే రోజుల్లో, ముందుకు సాగడానికి ఉత్తమ మార్గాన్ని మేము ప్రకటిస్తాం అని మాక్రాన్ కార్యాలయం తెలిపింది. అయితే ట్రంప్‌తో పుతిన్ చర్చల అనంతరం ప్రతిపాధించిన శాంతి ఒప్పందం మధ్యలోనే ఆగిపోయిన విషయం తెలిసిందే. ఈ ఒప్పందాన్ని ఉక్రెయిన్ అంగీకరించ లేదు. మరోవైపు యూరోపియన్ యూనియన్ తాజాగా ఉక్రెయిన్‌కు దాదాపు రూ.87 వేల లక్షల కోట్లు రుణం ఇస్తామని ప్రకటించింది. అంతేకాకుండా యుద్ధానికి అన్ని సహాయ సహకారాలు అందిస్తామంది. దీంతో ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు ముందుకుసాగని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్ ప్రకటనతో శాశ్వత శాంతిపై చర్చలు జరుగుతాయని పలువురు భావిస్తున్నారు.

మరో చమురు ట్యాంకర్‌పై అమెరికా దాడి

- వెనిజులా తీరంలో స్వాధీనం..

కారకాస్ : అమెరికా సైనిక దళాలు శనివారం వెనిజులా తీరంలో మరో చమురు ట్యాంకర్‌పై దాడి చేసి దానిని స్వాధీనం చేసుకున్నాయి. ఆంక్షలను ఎదుర్కొంటూ వెనిజులాకు రాకపోకలు సాగిస్తున్న చమురు ట్యాంకర్లను దిగ్బంధిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కొద్ది రోజుల క్రితమే ప్రకటించిన విషయం విదితమే. వెనిజులా తీరంలో అమెరికా దళాలు చమురు ట్యాంకర్లను అడ్డుకుంది. ఈ నెలలో ఇది రెండోసారి. గత వారం 10వ తేదీన చమురు ట్యాంకర్‌ను అమెరికా సైన్యం స్వాధీనం చేసుకుంది. ఇరాన్‌తో సంబంధాలున్నాయన్న ఆరోపణతో ఈ నౌకపై అమెరికా ఆంక్షలు విధించింది. అయితే తాజాగా అమెరికా స్వాధీనం చేసుకున్న ట్యాంకర్‌పై ఎలాంటి ఆంక్షలు లేవని అధికారులు తెలిపారు. దాడి సమయంలో నౌకలో ఉన్న సిబ్బంది ఎవరూ ప్రతిఘటించలేదని, ఈ నౌక పనామా పతాకంతో వెనిజులా చమురును సరఫరా చేస్తోందని, దాని గమ్యస్థానం ఆసియా అని వారు చెప్పారు. దాడికి అమెరికా తీర గస్తీ దళం నేతృత్వం వహించగా సైన్యం సాయపడింది.

యువత పెరుగుతున్నా...
ఉద్యోగాలే కరువు

- పేలవంగా ఉన్న శిక్షణ... నైపుణ్యం
- ఎన్‌సిఎఇఆర్ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ : ఈ నెలలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్ (ఎన్‌సిఎఇఆర్) విడుదల చేసిన నివేదిక స్పష్టమైన హెచ్చరికను జారీ చేసింది. 'దేశంలో ఉపాధి అవకాశాలు... ఉద్యోగాలకు దారులు' పేరిట విడుదలైన ఈ నివేదిక పలు ఆందోళనకరమైన అంశాలను బయటపెట్టింది. దేశంలో పనిచేసే వయసున్న వారు.. ముఖ్యంగా యువత, మహిళల జనాభా వేగంగా పెరుగుతోందని, వారికి అవస రమైన స్థిరమైన ఉపాధిని అందించలేకపోతున్నామని నివేదిక తెలిపింది. తయారీ, సేవలు, ఎంఎస్ఎంఇలలో కార్మికుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా వృత్తిపరమైన శిక్షణను అందించలేకపోతే 2040వ దశకం నాటికి దేశ జనాభా డివిడెండ్ గణనీయంగా పడిపోతుందని చెప్పింది.

ఏటా యాభై లక్షల ఉద్యోగాల కొరత

దేశంలో పెరుగుతున్న యువత మనకు వ్యూహాత్మకమైన ఆర్థిక బలం చేకూరుస్తుందని పాలకులు చెబుతుంటారు. భారతదేశపు అత్యున్నత ప్రాధాన్యతల్లో యువత ఒకటని ప్రధాని నరేంద్ర మోడీ తరచూ అంటారు. యువ సమూహం సంపన్న భారతావనికి అతి పెద్ద లబ్ధిదారులని, భాగస్వాములని ఆయన అభివర్ణిస్తారు. వాక్చాతుర్యానికి, వాస్తవికతకు మధ్య పెరుగుతున్న అంతరాన్ని ఎన్‌సిఎఇఆర్ డేటా వేలెత్తి చూపింది. గత ఏడు సంవత్సరాల కాలంలో దేశంలో పనిచేయగలిగిన వయసున్న వారి సమూహంలో సుమారు తొమ్మిది కోట్ల మంది చేరారు. ఆరు కోట్ల మందికి మాత్రమే ఉపాధి లభించింది. అంటే ప్రతి సంవత్సరం యాభై లక్షల ఉద్యోగాల కొరత ఏర్పడుతోందన్న మాట. శ్రామిక శక్తి భాగస్వామ్యం (లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్) యాభై శాతం వద్ద స్థిరంగా ఉంది. యువతుల భాగస్వామ్యం ప్రపంచ సగటుతో పోలిస్తే చాలా తక్కువగా ఉంది.

ఆటోమేషన్ వైపు పరుగులు

అధిక ఉపాధి లేని అధిక వృద్ధి ఒక ట్రెడ్‌మిల్ వంటిదని కార్మిక ఆర్థికవేత్త సంతోష్ మెహ్రోత్రా వ్యాఖ్యానించారు. దాని కదలిక చాలా వేగంగా ఉంటుందని, కానీ పురోగతి తక్కువగా ఉంటుందని ఆయన చెప్పారు. ఆర్థిక వృద్ధి, ఉపాధి వృద్ధి మధ్య అంతరం అధికంగా ఉంటోంది. తయారీ, సేవల రంగాలలో యాజమాన్యాలు కార్మికులకు బదులుగా యంత్రాలను ఉపయోగించుకుంటూ ఆటోమేషన్‌పై దృష్టి సారిస్తున్నారు. దేశంలో కార్మికులు, మూలధన నిష్పత్తి పోల్చదగిన ఆదాయ స్థాయిలో ఉన్న దేశాల కంటే తక్కువగా ఉంది. కార్మికుల భాగస్వామ్యం అధికంగా ఉండే దుస్తులు, వస్త్రాలు, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలు ఇప్పుడు ఆటోమేటెడ్ ఉత్పత్తి నమూనాల వైపు మారుతున్నాయి. వ్యవసాయ రంగం సుమారు 45 శాతం కార్మిక శక్తికి ఉపాధి కల్పిస్తోంది. అది కీలక ఆర్థిక సూచీ అయిన జివిఎ (గ్రాస్ వాల్యూ యాడెడ్)కి కేవలం 15 శాతాన్ని మాత్రమే అందిస్తోంది.

బలహీనంగా ఉన్న శిక్షణ వ్యవస్థ

'దేశంలో పారిశ్రామికీకరణ చాలా తక్కువగా, ఆలస్యంగా జరిగింది. విస్తృత తయారీ రంగాన్ని నిర్మించుకోకుండానే సేవలు అందిస్తున్నాము. ఫలితంగా తక్కువ ఉత్పాదక పనుల నుంచి లక్షలాది మందిని బయటికి పంపుతున్నాము' అని మాజీ ప్రధాన గణాంకవేత్త ప్రణబ్ సేన్ తెలిపారు. నిపుణులు సరిగా లభించనప్పుడు కార్మికులకు ఉపాధి బలహీనపడుతుంది. దేశంలోని శ్రామిక శక్తిలో కేవలం నాలుగు శాతం మంది మాత్రమే అధికారికంగా వృత్తిపరమైన నైపుణ్యాన్ని పొందారు. అనధికారిక అప్రెంటీస్ షిప్‌లు అనేకం ఉన్నప్పటికీ అవి స్థిరమైన నైపుణ్యాన్ని అందించడం లేదు. కార్మికులు ఎంతగా వృత్తిపరమైన శిక్షణ పొందుతారో అంతగా ఉపాధిని చేజిక్కించుకుంటారు. దేశంలో శిక్షణ వ్యవస్థ బలహీనంగా ఉన్నదని నైపుణ్యాభివృద్ధి నిపుణురాలు అనితా రాజన్ చెప్పారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు, బలహీనమైన పారిశ్రామిక సంబంధాలు, పేలవంగా ఉన్న నియామకాలు వ్యవస్థను బలహీనపరుస్తున్నాయని వివరించారు. మన దేశం లక్షలాది మందికి శిక్షణ ఇస్తోంది కానీ దానిని అందిపుచ్చుకొని ప్రయోజనం పొందుతున్న వారి సంఖ్య తక్కువగానే ఉంటోంది.

సంస్కరణలు అవసరం

తయారీ రంగం 8.2 శాతం, సేవల రంగం 9 శాతం మేర విస్తరిస్తే 2030 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ 8 శాతం జివిఎ వృద్ధి సాధిస్తుందని ఎన్‌సిఎఇఆర్ అంచనా వేసింది. అంటే తయారీ రంగం ఏటా 71,543 ఉద్యోగాలు, సేవల రంగం 2,79,130 ఉద్యోగాలు కల్పించాలన్న మాట. కార్మికులను పరిశ్రమలు ప్రోత్సహించేలా ప్రభుత్వం తన విధానాలను రూపొందించుకుంటే ఉపాధి బాగానే పెరుగుతుంది. ముఖ్యంగా వస్త్రాలు, దుస్తులు, పాదరక్షల రంగాలలో ఉపాధి 53 శాతం, వాణిజ్యం, హోటళ్లు, రెస్టారెంట్లలో ఉపాధి 79 శాతం పెరగవచ్చు. అధికారికంగా శిక్షణ పొందే కార్మికుల సంఖ్య తొమ్మిది శాతం పాయింట్లు పెరిగితే 2030 నాటికి 93 లక్షల అదనపు ఉద్యోగాలను సృష్టించవచ్చు. శ్రామికుల అవసరం ఎక్కువగా ఉన్న రంగాలలో నిపుణుల సంఖ్య 12 శాతం పాయింట్లు పెరిగితే ఉపాధి అవకాశాలు 13 శాతం పెరుగుతాయి. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే లోతైన సంస్కరణలు అవసరం. అర్హత కలిగిన అధ్యాపకులను నియమించి, పారిశ్రామిక సంబంధాలను బలోపేతం చేసినప్పుడే ఇది సాధ్యమవుతుంది. 20వ శతాబ్దపు నైపుణ్యంతో 21వ శతాబ్దపు ఆర్థిక వ్యవస్థను నిర్మించలేమని నీతి ఆయోగ్ మాజీ వైస్ ఛైర్మన్ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు.

వ్యవసాయేతర రంగంలో...

దేశంలో విస్తృతంగా ఉన్న అసంఘటిత వ్యవసాయేతర రంగాన్ని నివేదిక ప్రముఖంగా ప్రస్తావించింది. ఈ రంగంలో ఆరు కోట్లకు పైగా సూక్ష్మ సంస్థలు ఉన్నాయి. వీటిలో చాలా సంస్థలు ఒకే వ్యక్తితో నడుస్తున్నాయి. డిజిటల్ టెక్నాలజీని ఉపయోగిస్తున్న సూక్ష్మ సంస్థలు ఆ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోని సంస్థల కంటే 78 శాతం అధికంగా ఉపాధి కల్పిస్తున్నాయి. రుణ లభ్యత ఒక శాతం పెరిగితే ఉపాధి కల్పించే కార్మికుల సంఖ్య 45 శాతం పెరుగుతుంది.

'బిగ్‌బాస్ సీజన్-9' విజేత కల్యాణ్ పడాల

హైదరాబాద్ : బిగ్‌బాస్ సీజన్-9 విజేతగా కల్యాణ్ పడాల నిలిచారు. చివరి వరకూ ఉత్కంఠగా సాగిన ఈ సీజన్‌లో ప్రేక్షకుల నుంచి అత్యధిక ఓట్లు సాధించిన కల్యాణ్ విజేతగా నిలిచినట్లు వ్యాఖ్యాత నాగార్జున ప్రకటించారు. బిగ్‌బాస్ ఇచ్చిన రూ.20లక్షల గోల్డెన్ బ్రీఫ్ కేసును కూడా వద్దనుకుని చివరి వరకూ విజయంపై నమ్మకంతో నిలబడ్డాడు. ఆ నమ్మకమే కల్యాణ్‌ను విజేతని చేయడమే కాదు.. రూ.35లక్షల ప్రైజ్ మనీతో పాటు, ట్రోఫీని అందుకునేలా చేసింది. ఈసారి బిగ్‌బాస్‌కు ముందు నిర్వాహకులు పెట్టిన అగ్ని పరీక్షలో ఒక కామన్‌మ్యాన్‌గా కల్యాణ్ పడాల పోటీ పడ్డారు. అక్కడ కూడా ప్రేక్షకుల మనసులు గెలుచుకొని హౌస్‌లోకి అడుగు పెట్టాడు. సిఆర్‌పిఎఫ్ జవాన్ అయిన కల్యాణ్‌కు చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఆసక్తి. అయితే ఇంట్లో ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉద్యోగంలో చేరాల్సి వచ్చింది. 'బిగ్‌బాస్ సీజన్9' సందర్భంగా నిర్వహిస్తున్న అగ్నిపరీక్ష గురించి తెలిసి దరఖాస్తు చేసుకున్నారు. అలా సామాన్యుల నుంచి హౌస్‌లోకి అడుగు పెట్టిన తొలి కంటెస్టెంట్ కూడా కల్యాణే కావడం గమనార్హం. ఈ సీజన్ తొలినాళ్లలో కల్యాణ్ ఆటతీరు ఏమంత ఆసక్తికరంగా సాగలేదు. ఎక్కువ మంది కంటెస్టెంట్‌లు ఉండటంతో అతడికి స్క్రీన్ స్పేస్‌కూడా తక్కువే లభించింది. ప్రియ ఎలిమినేట్ తర్వాత నుంచి కల్యాణ్ ఆట తీరు మారింది. చివరి వరకూ తనదైన శైలిలో ఆడుతూ ముందుకు సాగాడు. తనూజ, ఇమ్మాన్యుయేల్, డిమోన్ పవన్‌ల నుంచి కల్యాణ్‌కు గట్టి పోటీ ఎదురైనా... తనదైన ఆట తీరుతో హౌస్‌కు చివరి కెప్టెన్‌గా, మొదటి ఫైనలిస్ట్‌గా నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇప్పుడు బిగ్‌బాస్ సీజన్-9 విజేతగా నిలిచి ప్రైజ్ మనీతో పాటు, ట్రోఫీని కైవసం చేసుకున్నాడు. షో స్పాన్సర్స్‌లో ఒకరైన 'రాఫ్ గ్రిప్పింగ్' విజేత అయిన కల్యాణ్‌కు మరో రూ.5లక్షల క్యాష్ ప్రైజ్‌ను అందించారు. అలాగే మారుతీ సుజుకీ విక్టోరిస్ కారును కూడా కల్యాణ్ సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కల్యాణ్ మాట్లాడుతూ.. 'నన్ను ప్రేమించిన వారికి, నన్ను నమ్మి ఓటు వేసిన వారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. ఈ సీజన్‌లో ప్రియ, శ్రీజ, తనూజలు నన్నెంతో సపోర్ట్ చేశారు. వారికి స్పెషల్ థ్యాంక్స్. ఒకానొక సమయంలో కల్యాణ్‌కు ధైర్యమిచ్చి ముందుకు పంపిన వ్యక్తి తనూజ. ఇందులో ఎలాంటి సందేహం లేదు. నా తల్లిదండ్రులు వారి స్థాయికి మించి నన్ను పోషించారు. వాళ్లు లేకపోతే నేను లేను. ప్రేక్షకులు ఇచ్చిన సపోర్ట్‌తోనే నా ప్రయాణం ఇక్కడి వరకూ సాగింది. అందరికీ థ్యాంక్స్" అని కల్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు.

గ్రామీణ వికాసానికి ముప్పే

(మొదటిపేజీ తరువాయి)

పాటు రెండేళ్ల వరకూ వాటి పోషణకు నిధులు మంజూరు చేస్తున్నారు. కొత్త పథకంలో ఇవన్నీ సాధ్యమయ్యే పరిస్థితులు కనిపించడం లేదని విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంపై ఏటా రూ.3,500 కోట్ల వరకూ భారం కొత్తగా ప్రవేశపెట్టిన విబి జి ఆర్ఎం జి బిల్లులో కేంద్ర ప్రభుత్వం ఈశాన్య రాష్ట్రాలతోపాటు ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్‌కు మాత్రమే 90:10 నిష్పత్తిలో నిధులు కేటాయించేందుకు అంగీకరించింది. ఇతర రాష్ట్రాలకు 60:40 నిష్పత్తి ప్రకారం నిధులు మంజూరు చేయనుంది. రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో రూ.8 వేల కోట్ల నుంచి రూ.8,500 కోట్ల విలువైన పను లు చేపడుతున్నారు. దీంతో రాష్ట్రంపై ప్రతియేటా రూ.3,500 కోట్ల వరకూ ఆర్థిక భారం పడనుంది.

దళిత, గిరిజనులకు మరింత దూరం కానున్న 'ఉపాధి'

కేంద్రం తీసుకొచ్చిన ఆఎంజి అణగారిన ప్రజల జీవనోపాధులను తీవ్ర స్థాయిలో దెబ్బతీయనుంది. వివిధ కారణాలతో ఇప్పటికే 'ఉపాధి'కి దూరం అవుతున్న నేపథ్యంలో కొత్త చట్టం వల్ల వారికి ఉపాధి మరింత దూరం కానుంది. గ్రామీణ ప్రాంతాల్లో నివశించే దళిత, గిరిజనుల్లో అత్యధిక శాతం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో లబ్ధి పొందుతున్నారు. రాష్ట్రంలో 2014 నుంచి 2020 వరకూ ఉపాధి చట్టంలో లబ్ధి పొందుతున్న దళిత, గిరిజన కుటుంబాల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. ఈ సమయంలో వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ, ఉత్తరాంధ్ర తదితర ప్రాంతాల్లో వలసల సంఖ్య తగ్గడంతోపాటు, ఆయా కుటుంబాలకు కొంత ఆర్థిక వెలుసుబాటు కలిగింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకంలో లబ్ధి పొందుతున్న దళిత కుటుంబాల సంఖ్య 22.58 లక్షలు ఉండగా, గిరిజన కుటుంబాల సంఖ్య 7.60 లక్షలుగా ఉంది. అనంతరం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిర్ణయాలు, ఈ పథకం అమలుకు విధించిన నిబంధనల కారణంగా ఈ సంఖ్య ఏ ఏటికాయేడు క్రమేపీ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం ఈ పథకంలో లబ్ధి పొందుతున్న దళిత కుటుంబాల సంఖ్య 35.28 శాతం తగ్గి 14.61 లక్షలకు చేరగా, గిరిజన కుటుంబాల సంఖ్య 26 శాతం తగ్గి 5.60 లక్షలకు చేరింది. ఈ ఐదేళ్ల కాలంలో ఆయా ప్రాంతాల నుంచి ఉపాధి కోసం వేతనదారులు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ -గ్రామీణ్ (విబి జి ఆర్ఎం జి) పథకంలో ఈ సామాజిక తరగతులకు చెందిన కుటుంబాలు ఈ పథకానికి మరింత దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందుకు కారణం గతంలో కేంద్ర ప్రభుత్వం ఈ పథకంలో 90 శాతం మేర నిధులు కేటాయించి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేది. తాజాగా కేంద్రం ప్రవేశపెట్టిన పథకంలో కేంద్ర ప్రభుత్వం ఇందుకు కేటాయిస్తున్న నిధుల్లో 60 శాతం మాత్రమే చెల్లిస్తుంది. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి వస్తుంది. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితి దృష్ట్యా 40 శాతం నిధులను ఈ పథకానికి కేటాయించడం చాలా కష్టమని విశ్లేషకులు చెబుతున్నారు.

'విబి జి ఆర్ఎం జి'తో 'ఉపాధి'కి చెల్లుచీటీ : ప్రశాంత్ భూషణ్

ముంబయి : వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) (విబి జి ఆర్ఎం జి)తో మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఎ)కు కేంద్ర ప్రభుత్వం ఆచరణాత్మకంగా ముగింపు పలికిందని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ విమర్శించారు. మహారాష్ట్రలోని లాతూర్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం కేవలం ఈ చట్టం పేరు మాత్రమే మార్చలేదని, మొత్తం పథకాన్ని కూడా మార్చిందని తెలిపారు. ఇప్పటి వరకూ ఉన్న ఎంజిఎన్ఆర్ఇజిఎ అనేది హక్కు ఆధారిత పథకమని, దీని ద్వారా ప్రతీ గ్రామీణ కుటుంబానికి కనీసం వేతనంతో కనీసం వంద రోజులు పని చేసే ప్రాథమిక హక్కుగా ఉందని, అయితే ఇప్పుడు దీన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తొలగించిందని ఆయన విమర్శించారు. కేంద్రం ఇప్పుడు దీన్ని బడ్జెట్ ఆధారిత పథకంగా మార్చివేసిందన్నారు. ఈ పథకానికి ఎంత కేటాయిస్తుందో చెప్పడంతోపాటు రాష్ట్రాలు ఎంత శాతం కేటాయించాలో కూడా నిర్ణయించడం ద్వారా ఈ పథకానికి కేంద్రం ముగింపు పలికిందన్నారు. గతంలో కూడా కేంద్రప్రభుత్వం ఈ చట్టంపై వివిధ మార్గాల్లో ఆంక్షలు విధించిందని ఆయన గుర్తు చేశారు. బెంగాల్‌లో మాదిరిగా.. అనేక సంవత్సరాలుగా ఎంజిఎన్ఆర్ఇజిఎ కోసం కేంద్రం డబ్బును కేటాయించలేదని, ఇప్పుడు చట్టపరంగా ముగించారని అన్నారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డిపిడిపి) చట్టం, భారతీయ న్యాయ సంహిత కింద దేశద్రోహ నిబంధనపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 'ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే వ్యక్తులను యుఎపిఎ, మనీలాండరింగ్ నిరోధకం చట్టం లేదా ఏదో ఒక విధంగా ఇరికించడాన్ని చూస్తున్నారు. వాక్ స్వాతంత్ర్యాన్ని అంతం చేయడానికి వారు (కేంద్రం) శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. కానీ వారు ఇంకా పూర్తిగా విజయం సాధించలేదు' అని ప్రశాంత్ భూషణ్ తెలిపారు.

పాలమూరు-రంగారెడ్డికి అన్యాయం

- నీటి దోపిడీపై మరో ఉద్యమం
- బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ మరో కొత్త వివాదం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

పాలమూరు జిల్లాలో కృష్ణా నది 300 కిలోమీటర్లు ప్రవ హిస్తున్నా నీటి వాటాల విషయంలో 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, 20 ఏళ్లు పాలించిన టిడిపి పార్టీలు తెలంగాణకు అన్యాయం చేశాయని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరోపించారు. 1974లో బచావత్ ట్రిబ్యునల్ 17 టిఎంసిలు జూరాలకు సుమోటోగా కేటాయించినా, దాన్ని ఏ సర్కార్ కూడా పట్టించుకోలేదని విమర్శించారు. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... మహబూబ్‌నగర్ జిల్లాను దత్తత తీసుకుని వేసిన పునాది రాళ్లు ఇంకా కనిపిస్తున్నాయన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో విలేకర్లతో కెసిఆర్ మాట్లాడారు. 'రెండేళ్లు గడిచినా పాలమూరు-రంగారెడ్డిలో తట్టెడు మట్టి తీయలేదు. కేటాయింపులు ఉన్నా వాటిని అమలు చేయలేదు. పెండింగ్ ప్రాజెక్టులు అని పేరు పెట్టారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత గోదావరి, కృష్ణా నదీ జలాలపై సమీక్ష చేశాం. యుద్ధప్రాతిపదికన పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించి జిల్లా వ్యాప్తంగా కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా ప్రాజెక్టుల ద్వారా 6.5 లక్షల ఎకరాలకు నీరందించాం. మిషన్ కాకతీయ ద్వారా 1.5 లక్షల ఎకరాలను స్థిరీకరించాం. కానీ, నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ నీటి వాటాలు సాధించడంలో రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెట్టింది' అని కెసిఆర్ విమర్శించారు. బచావత్ ట్రిబ్యునల్ లెక్కల ప్రకారం మొత్తం 174 టిఎంసిలకుగాను తెలంగాణాకు 90.81 టిఎంసి కేటాయించాలని తమ ప్రభుత్వం అడిగిందన్నారు. మిగిలిన నీటిలో కర్ణాటకు 25 టిఎంసిలు, మహారాష్ట్ర 14 టిఎంసిలు తీసుకోగా, తెలంగాణకు రావాల్సిన 45 టిఎంసిలతో కలిపి దాదాపు 135 టిఎంసిలు రావాల్సి ఉందని పేర్కొన్నారు. కానీ, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 45 టిఎంసిలు ఇవ్వాలని లేఖ ఎలా రాస్తారని ప్రశ్నించారు. బచావత్ ట్రిబ్యునల్ ద్వారా సంక్రమించిన హక్కులను కూడా రాష్ట్ర ప్రభుత్వం కాపాడుకోలేకపోతోందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ చంద్రబాబు మాటలు పట్టించుకుని పాలమూరు-రంగారెడ్డి డిపిఆర్ వెనక్కి పంపిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ స్థాయిలో దాన్ని ప్రతిఘటించాల్సిన తెలంగాణ సర్కార్ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. 'దేశంలో కొత్త రాష్ట్రం ఏర్పడితే ఎస్ఆర్‌సి యాక్ట్ ప్రకారం కొన్ని ప్రత్యేక అవకాశాలు కల్పిస్తారు. వాటిని బుల్డోజ్ చేశారు. నీటి పంపకాల్లో మొదలు అన్నింటా కొత్త రాష్ట్రాలకు అవకాశాలు ఇవ్వాలి. కేంద్రం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో సుప్రీం కోర్టుకు వెళ్లాం. అప్పటి కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సూచన మేరకు విత్‌డ్రా చేసుకున్నాం. సెక్షన్ 3 వేశారు. ట్రిబ్యునల్‌లో వాదనలు జరుగుతున్నాయి. ఈ దశలో రాష్ట్ర ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం రాజీ పడింది. గోదావరిపై నల్లమల్ల సాగర్, కృష్ణాలో పాలమూరు-రంగారెడ్డికి ఏపి చేస్తున్న నీటి దోపిడీపై మరో ఉద్యమం తప్పదు' అని కెసిఆర్ హెచ్చరించారు. జల దోపిడీపై నాలుగైదు రోజుల్లో షెడ్యూల్ ప్రకటించి ప్రజాక్షేత్రంలో పోరాడుతామన్నారు. కవులు, కళాకారులు, మేధావులను ఉద్యమంలో భాగస్వామ్యం చేస్తామని ప్రకటించారు.

అటవీ చట్టాల రద్దుకు కేంద్రం కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను ఒక్కొక్కటిగా రాఘవులు వివరించారు. అటవీ హక్కుల చట్టాన్ని రద్దు చేసే కుట్ర జరుగుతోందని తెలిపారు. పీసా, 1/70 వంటి చట్టాలకు మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుతో గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి పూర్తిగా గండిపడుతుందన్నారు. లేబర్ కోడ్స్ పేరుతో హక్కుల హననం జరుగుతోందని తెలిపారు. విద్యుత్ చట్ట సవరణల కారణంగా విద్యుత్ ఛార్జీలు పెరగబోతున్నాయని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరమవుతున్నాయని, ప్రజలకు వైద్య భరోసా కరువవుతోందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో వైద్యం అందని ద్రాక్షలా మారిందనడానికి డోలీమోతలే నిదర్శనమని అన్నారు. అభివృద్ధి కోసం పోలవరం నిర్మాణానికి తమ సర్వస్వాన్ని ధారపోసిన గిరిజనులకు అన్యాయం జరుగుతోందని తెలిపారు. ప్రజలకు అన్యాయం జరుగుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రతిపక్ష నేత జగన్ ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. ప్రజా సమస్యలపై రాజీ లేకుండా పోరాటం చేసేది సిపిఎం ఒకటేనని స్పష్టం చేశారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు జరగబోయే 'పోలవరం' బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. పోలవరం నిర్మాణం పేరుతో కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకు గత, ప్రస్తుత ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయని అన్నారు. పోలవరం నిర్వాసితులకు పునరావాసం, పరిహారం కల్పించకుండా గోదాట్లో ముంచేస్తామంటే సహించబోమని హెచ్చరించారు. పోలవరం నిర్మాణంలో భాగంగా డయాఫ్రం వాల్ ఘటనను వివరిస్తూ అక్రమాలపై శ్రీనివాసరావు మండిపడ్డారు. మొత్తం ప్రాజెక్టులో ఇప్పటివరకు జరిగిన అక్రమాలపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ తరహాలో మోడీ, చంద్రబాబు పాలన ఉందని ఆగ్రహించారు. ఇటువంటి విధానాలను కొనసాగిస్తే ప్రతి ఊరిలో ఒక అల్లూరి పుట్టుకొస్తారని, తిరగబడతారని హెచ్చరించారు. యోగి ఆదిత్యనాథ్ పాలన తీసుకొస్తామంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై శ్రీనివాసరావు స్పందించారు. ఆదిత్యనాథ్ పాలనలో నేరాలు రికార్డు స్థాయిలో నమోదైన విషయాన్ని గుర్తుచేశారు. మహిళలు, దళితులు, మైనార్టీలే లక్ష్యంగా అక్కడ దాడులకు తెగబడుతున్నారని తెలిపారు. అటువంటి విధానాలను ఇక్కడ అమలు చేస్తామంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమిస్తారని హెచ్చరించారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్ మాట్లాడుతూ ఎర్రజెండా గత వైభవాన్ని పునరుద్ధరించేందుకు అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా తెలంగాణ రాష్ట్ర నాయకులు బత్తుల హైమావతి, సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, ఎజె.రమేష్, నర్సారెడ్డి, ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, సున్నం రాజులు, లోతా రామారావు, పి.వెంకట్, మట్ల వాణిశ్రీ, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎరుపెక్కిన చింతూరు.. ఆకట్టుకున్న కళారూపాలు

అమరవీరుల సంస్మరణ సభ నేపథ్యంలో చింతూరు ఎరుపెక్కింది. ఎక్కడ చూసినా ఎర్రజెండాల తోరణాలే కానవచ్చాయి. తొలుత ఎర్రంపేటలోని కల్లేరు జంక్షన్ నుండి అమరవీరుల సంస్మరణ ర్యాలీ ప్రారంభమైంది. సంప్రదాయ గిరిజన నృత్యాలతో కళాకారులు ఆకట్టుకున్నారు. ఈ ర్యాలీ మన్యం వీరుల విగ్రహాల వరకు సాగగా భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అమర వీరులను స్మరించుకుంటూ ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన గీతాలు చైతన్యం నింపాయి. అమరవీరుల చిత్రపటాలకు రాఘవులు, శ్రీనివాసరావు, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ర్యాలీ అగ్రభాగాన సంప్రదాయ నృత్యాలతో ఆకట్టుకున్న గిరిజన కళాకారులు

యథేచ్ఛగా నార్కోటిక్స్

(మొదటిపేజీ తరువాయి)

సిపిఎం కార్యకర్త పెంచలయ్యను గంజాయి మూకలు తమ వ్యాపారానికి అడ్డుతగులుతున్నాడనే కారణంతో అత్యంత దారుణంగా పట్టపగలు హత్యగావించబడిన సంఘటన పాఠకులకు విధితమే.

గతేడాది కంటే 1.9 శాతం కేసులు తగ్గాయంటా..

రాష్ట్రంలో గతేడాతో పోల్చితే ఈ ఏడాది కేవలం 1.99 శాతం కేసులు తగ్గినట్లు ఈ వారంలో సిఎం నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పోలీసు అధికారులు సమర్పించిన నివేదికను పరిశీలిస్తే అర్థమవుతోంది. డిసెంబరు 2023 నుంచి 2024 నవంబరు వరకు నార్కోటిక్స్ కేసులు 1,803 నమోదు కాగా, 2024 డిసెంబరు నుంచి 2025 నవంబరు వరకు 1,767 కేసులు నమోదైనట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. మొత్తమ్మీద కేవలం 37 కేసులు తగ్గాయి. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి సాగును నిర్మూలించినట్లు ప్రభుత్వం పేర్కొంటోంది. నార్కోటిక్స్ కేసులకు సంబంధించి 2024 డిసెంబరు నుంచి 2025 డిసెంబరు వరకు 6,139 మందిని అరెస్టు చేసి, 721 వాహనాలను సీజ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 19,172 అవేర్‌నెస్ క్యాంపులు, ఇందుకు బాధ్యులైన వారి నుంచి రూ.15 కోట్లు నగదు, రూ.9.1 కోట్లు విలువ చేసే ఆస్తులను అటాచ్ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

చత్తీస్‌గఢ్ నుంచి విజయవాడ మీదుగా తమిళనాడుకు జాతీయ రహదారిపై యథేచ్ఛగా గంజాయి అక్రమ రవాణా కొనసాగుతోంది. గంజాయి రవాణా నిరాటంకంగా సాగుతున్నా.. డేగ కన్నుతో పర్యవేక్షించాల్సిన నిఘా నేత్రాలు ఆ దిశగా వేగంగా అడుగులు వేయడం లేదనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. రాజధాని నగరాల గుండా గంజాయి రవాణా సాగుతున్నా.. ఎక్కడా ఆయా వాహనాలను ఆపకుండా గంజాయి మాఫియాను రక్షిస్తున్నదెవరు? అనే అంశం ప్రజల్లో చర్చనీయాంశమైంది. గంజాయి అక్రమ రవాణా జరుగుతుందనే దానికి తాజా ఉదాహరణగా గత నెల 28న రాత్రి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ డైరక్టరేట్ (డిఆర్ఐ) అధికారులు విజయవాడ రామవరప్పాడు రింగ్ వద్ద 1,300 కిలోల గంజాయి తరలిస్తున్న వాహనాన్ని పట్టుకోవడంతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గంజాయి అక్రమ రవాణా వెనుక ఉన్న ప్రధాన సూత్రధారిని సేలంలో అరెస్టు చేసినట్లు డిఆర్ఐ అధికారులు తెలిపారు. చత్తీస్‌గఢ్ నుంచి విజయవాడ మీదుగా తమిళనాడుకు వెళ్లాలంటే మధ్యలో ఉన్న పోలీస్ స్టేషన్లు, ఎక్సైజ్, ఈగల్ టీమ్‌లను దాటుకుని వెళ్లాల్సిందే. అంతేకాకుండా హైవేలో టోల్‌గేట్లు కూడా పదుల సంఖ్యలో ఉంటాయి. వీటన్నిటినీ దాటుకుని గంజాయి అక్రమ రవాణా జరుగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. అలాగే విజయవాడ రైల్వే స్టేషన్‌కు గూడ్స్, రైళ్ల ద్వారా రవాణా పార్శిల్స్ ముసుగులో పెద్దయెత్తున గంజాయి, డ్రగ్స్ దిగుమతి అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల కాలంలో రైల్వే స్టేషన్‌లో చాక్‌లెట్స్ ద్వారా గంజాయి సరఫరా అవుతున్నట్లు గుర్తించిన జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ పోలీసులు స్వల్ప పరిమాణంలో స్వాధీనం చేసుకున్నారు.

జిల్లాల వారీగా నమోదైన నార్కోటిక్స్ కేసులు

జిల్లా పేరు	డిసెంబరు - 23 నుంచి నవంబరు 24 వరకు	డిసెంబరు - 24 నుంచి నవంబరు - 25 వరకు	పర్సెంటేజీ /ట్రెండ్
శ్రీకాకుళం	44	138	213.6
నెల్లూరు	14	31	121.4
అంబేద్కర్ కోనసీమ	11	19	72.7
ఏలూరు	110	15	50.0
కర్నూలు	8	12	50.0
గుంటూరు	59	85	44.1
ప్రకాశం	24	33	37.5
కాకినాడ	33	45	36.4
పశ్చిమ గోదావరి	11	15	36.4
విజయనగరం	74	95	28.4
ఎన్‌టిఆర్	111	138	24.3
కృష్ణా	25	30	20.0
పల్నాడు	15	16	6.7
అన్నమయ్య	17	18	5.9
తిరుపతి	77	78	1.3
అనంతపురం	13	13	0
చిత్తూరు	51	50	-2.0
అనకాపల్లి	153	145	-5.2
శ్రీసత్యసాయి	14	12	-14.3
విశాఖపట్నం	323	244	-24.5
తూర్పు గోదావరి	69	52	-24.6
నంద్యాల	19	14	-26.3
పార్వతీపురం మన్యం	36	24	-33.3
కడప	47	23	-51.1
అల్లూరి	314	153	-51.3
బాపట్ల	14	3	-78.6

మరిన్ని చీలికలు.. అయినా ఉధృతంగా ఉద్యమాలు...

ఎన్నో పోరాటాలు, త్యాగాలతో 1947లో స్వాతంత్య్రం సాధించుకుంటే చివరకు అల్ప సంఖ్యాకులుగా ఉన్న దోపిడీదారులు మెజారిటీగా ఉన్న పీడిత ప్రజానీకంపై సాగించే అదే పెట్టుబడిదారీ పాలన మనకు లభించింది. దేశంలో అధికారం పెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాల హస్తగతమైంది. స్వాతంత్య్రానంతరం పెట్టుబడిదారీ పాలకుల స్వేచ్ఛ, ఒకరిని మరొకరు దోచుకునే అవకాశం లేని దోపిడీ రహిత సోషలిస్టు సమాజ స్థాపన కార్మికవర్గ లక్ష్యమైంది.

బెంగళూరు లాల్‌బాగ్‌లో అరుణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

బలాబలాల పొందికలో మార్పు వచ్చిన తరుణంలో ప్రజానీకంలో దోపిడీకి గురవుతున్న ఇతరులను, ముఖ్యంగా రైతాంగాన్ని కార్మికవర్గం తన మిత్రునిగా చేసుకోవాలి. ఈ పోరాటం ముందంజ వేయాలంటే కార్మికవర్గ ఐక్యత అతి ముఖ్యమైనది. అయితే, విప్లవ శక్తి గల కార్మికవర్గం ప్రారంభంలోనే ప్రతికూల పరిస్థితుల్లో పడింది. కార్మికవర్గంలో చీలికలు సృష్టించి, బూర్జువా సిద్ధాంత ప్రభావానికి లోను, కాంగ్రెస్ చెప్పుచేతల్లో ఉండే భారతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ పేరిట ఎఐటియుసికి వ్యతిరేకంగా ఒక జాతీయ కార్మికవర్గ వ్యతిరేక వ్యవస్థ ఏర్పాటులో కాంగ్రెస్ విజయవంతమైంది. అందువల్ల రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి.

ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో మరిన్ని చీలికలు

స్పష్టమైన రాజకీయ పంథాలతో ఏర్పడిన పార్టీలు రాజకీయంగాను, సంస్థాపరంగాను తమ అస్తిత్వాన్ని నిలుపుకొనడానికి తీవ్రంగా ప్రయత్నించడంతో ట్రేడ్ యూనియన్ ఉద్యమం అనేక చీలికలకు గురైంది. ఎఐటియుసిలో కొనసాగుతున్న కాంగ్రెస్ సోషలిస్టులు 1948 మార్చిలో కాంగ్రెస్‌తో తెగతెంపులు చేసుకున్నారు. 'హింద్ మజ్దూర్ పంచాయత్' ('హెచ్ఎంపి') పేరిట ఒక సంస్థను ఏర్పాటు చేసుకున్నారు. హెచ్ఎంపి, రాయిస్టు నాయకత్వంలోని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ (ఐఎఫ్ఎల్) సంస్థలు కలకత్తాలో సమావేశమై 'హింద్ మజ్దూర్ సభ'గా ఏర్పాటయ్యాయి. కాంగ్రెస్ అనుబంధ సంస్థగా ఏర్పడిన ఐఎన్టియుసి ఆ పార్టీ సిద్ధాంతాన్ని ప్రచారం చేయడానికి, ప్రభుత్వ కార్మిక విధానాలను అమలుపరచడానికి సాధనంగా ఏర్పడింది. వర్గపోరాట పంథాను విడనాడి, సంస్కరణ వాదాన్ని ప్రోత్సహించడమే ఐఎన్టియుసి, 'హెచ్ఎంఎస్'ల అసలు ఉద్దేశం. ప్రపంచ ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో చీలికల కారణంగా ఏర్పడిన ఇంటర్నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఫ్రీ ట్రేడ్ యూనియన్స్ (స్వతంత్ర ట్రేడ్ యూనియన్ల అంతర్జాతీయ కాన్ఫెడరేషన్)కు ఐఎన్టియుసి, హెచ్ఎంఎస్ అనుబంధం చేయబడ్డాయి. హెచ్ఎంఎస్ లక్ష్యాలతో ఏకీభవించలేని కొందరు 1948 డిసెంబర్ 27న కలకత్తాలో సమావేశమై యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కమిటీ (యుటియుసి)ని స్థాపించారు. 1949 ఏప్రిల్ 30న కలకత్తాలో ఈ కమిటీ ఆధ్వర్యాన మహాసభ ఏర్పాటు చేసి, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (యుటియుసి) అనే మరొక నూతన సంస్థ ఏర్పాటు చేశారు. రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ఎస్‌పి) నుంచి చాలామంది విడిపోయి సోషలిస్టు యూనిట్ సెంటర్ ఆఫ్ ఇండియా (ఎస్‌యుసిఐ) అనే నూతన రాజకీయ పార్టీని స్థాపించడంతో యుటియుసిలో చీలిక ఏర్పడి, అదే పేరుతో రెండు కేంద్ర కార్మిక సంఘాలు ఏర్పడ్డాయి. వీటిలో ఒకటి ఆర్ఎస్‌పి, మరొకటి ఎస్‌యుసిఐ ఆధీనంలో ఉన్నాయి. హెచ్ఎంఎస్‌లో కూడా చీలిక ఏర్పడి, సోషలిస్టు పార్టీలోని ఒక వర్గం ఆధీనంలో హింద్ మజ్దూర్ పంచాయత్ తిరిగి ఏర్పడింది. హిందూ మత పునరుద్ధరణ ప్రాతిపదిక మీద పనిచేసే అభివృద్ధి నిరోధక స్వభావం కలిగిన జనసంఘ్ (ప్రస్తుత బిజెపి)కు కార్మికవర్గ విభాగంగా 1955లో భారతీయ మజ్దూర్ సంఘ్ ఏర్పడింది. వివిధ రాజకీయ పార్టీలు, గ్రూపుల ఆధ్వర్యాన కొనసాగుతున్న ఈ కేంద్ర కార్మిక సంఘాలు తమ పార్టీల సిద్ధాంతాలను ప్రచారం చేయడానికి సాధనాలుగా పనిచేశాయి. అందువల్ల కార్మికవర్గానికి మిక్కిలి విలువైన వర్గ ఐక్యతకు ఈ చీలికలు భంగం కలిగించాయి.

ప్రభుత్వ ఆర్థిక విధానాలపై కార్మికవర్గ పోరాటాలు

స్వాతంత్య్రానంతరం ద్రవ్యోల్బణం సంభవించడంతో ధరలు విపరీతంగా పెరిగాయి. పెట్టుబడిదారీ విధానాన్ని పెంచి పోషించే విధానాలను పాలకులు అనుసరించడంతో శ్రామిక ప్రజానీకం తీవ్రమైన కష్టనష్టాలకు గురయ్యారు. దీంతో, కార్మికవర్గం దేశవ్యాప్తంగా శక్తివంతమైన ప్రతిఘటన సాగించింది.

ఈ పోరాటాల్లో ఎఐటియుసి అగ్రభాగాన నిలవడంతో ఆ సంస్థపై, దాని అనుబంధ సంస్థలపై భయంకరమైన దాడులకు ప్రభుత్వం పూనుకుంది. పలుచోట్ల యూనియన్ కార్యాలయాలకు సీలు వేయడంతోపాటు ప్రముఖ నాయకులందరినీ నిర్బంధించడంతో అనేకమంది అజ్ఞాత వాసానికి వెళ్లవలసి వచ్చింది. కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, కార్యకర్తలపై వేధింపులకు పూనుకుంది. మిలిటెంట్ సభ్యులనేక మందిని అమానుషంగా హింసించడమో, హత్య చేయడమో జరిగింది. మొక్కవోని ధైర్య సాహసాలతో, స్వార్థరహిత బుద్ధితో కార్మికుల, ప్రజల పక్షాన సిపిఐ, ఎఐటియుసి నిలిచాయి. శ్రామికవర్గ ప్రయోజనాల విషయంలో రాజీలేని వైఖరిని అనుసరించాయి.

అనేక చీలికల మూలంగా బలహీనపడిన ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి పదవికి ఎన్ఎం జోషి 1948 అక్టోబర్‌లో రాజీనామా చేశారు. దాదాపు నిషేధానికి గురైన పరిస్థితుల్లో ఆ సంస్థ 23వ మహాసభ 1949 చివరిలో బొంబాయిలో జరుపుకుని, కొత్త అధ్యక్షునిగా చక్రయ్య చెట్టియార్‌ను ఎన్నుకుంది. సిపిఐపై అప్రకటిత నిషేధం, తీవ్ర అణచివేత కొనసాగుతున్నా కార్మికవర్గం సాగించిన నిర్ణయాత్మకమైన ఆర్థిక పోరాటాలు 1950 నాటికి తీవ్ర రూపం దాల్చాయి. స్వాతంత్య్రం వచ్చిన తరువాత అత్యధికంగా పనిదినాల నష్టం 1950లోనే జరిగింది.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

లేబర్‌కోడ్‌లు
అసత్య ప్రచారాలు ...వాస్తవాలు

ప్రచారం	వాస్తవం
గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ కార్మికులతో సహా అందరికి సామాజిక భద్రత	• స్థిర ప్రయోజనాలు లేవు. • నిధుల కేటాయింపు లేదు. • నిర్ణీత పనిగంటలు లేవు. • గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులకు • యజమాని, ఉద్యోగ సంబంధాల ప్రస్తావనే లేదు.

ఆకట్టుకుంటున్న ఫొటో ఎగ్జిబిషన్
విశాఖలో సిఐటియు 18వ అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలంటూ నగర వ్యాప్తంగా అన్ని జోన్లలో ఏర్పాటు చేస్తున్న ఫొటో ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంటోంది. అన్ని ప్రభుత్వరంగ సంస్థల వద్ద, ముఖ్యమైన కార్మిక కూడళ్ల వద్ద కార్మిక పోరాటాలను, ఉద్యమ ప్రస్థానాన్ని తెలియజేసే అనేక అంశాలను పొందుపరుస్తూ నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్లను విద్యార్థులు, యువతీ యువకులు ఎంతో ఆసక్తిగా తిలకిస్తున్నారు.

సంఘటితమైన మోటారు కార్మికులు

మోటారు కార్మికులు సంఘటితమై, సంఘాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా తమ హక్కులను సాధించుకునే ప్రక్రియ 1938, 1939 సంవత్సరాల్లో ఆంధ్ర రాష్ట్రంలో ప్రారంభమైంది. ప్రైవేటు రంగంలోనే బస్సులు నడుపుతున్న 1936-42 మధ్య కాలంలో మోటారు బస్సుల కార్మికులు అనేక ఇబ్బందులు పడేవారు.

మోటార్ సర్వీసులో పనిచేసే వారిపై యజమానుల దోపిడీ, పోలీసుల దౌర్జన్యం ఎక్కువగా ఉండేది. 1938 జనవరి నాటి సంఘటన అప్పటి దుస్థితిని తెలియజేస్తుంది. ఏలూరు నుంచి గుడివాడ వెళ్లే కెవిఎం రావు బ్రదర్స్ మోటార్ సర్వీస్‌కు చెందిన బస్సు స్టాండ్‌లో ఉంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గారికి నాలుగు టిక్కెట్లు కావాలని రైటర్ వచ్చి, కండక్టర్‌ని అడగ్గా ఒక టిక్కెట్ ఫ్రీగా ఇస్తామని ఇచ్చాడు. ఆ తరువాత ఎస్ఐ రాగా, యజమాని పర్మిషన్ కావాలని కండక్టర్ చెప్పాడు. 'నిన్ను ఏం చేస్తానో చూడు రాస్కెల్, నీ లైసెన్స్ క్యాన్సిల్ చేయిస్తాను. ఉద్యోగం నుంచి తీయించేస్తాను' అంటూ నలుగురు ప్రయాణికుల్ని దింపేసి సిఐ గారింటికి బస్సు తీసుకెళ్లి వారి తాలూకా నలుగురిని ఎక్కించారు. జిల్లా కలెక్టర్, సూపరింటెంట్‌లకు కండక్టర్ పిటిషన్ పెట్టారు. విచారణ జరిపి డ్రైవర్ వద్ద స్టేట్‌మెంట్ తీసుకున్నారు. స్థానిక ఎస్ఐ దౌర్జన్యాలను 1939 మార్చి 3న తెనాలి తాలూకా మోటారు కారు డ్రైవర్ల సంఘం ఖండించింది. చట్టాన్ని ఉల్లంఘించి, బస్సుల్ని పోలీసు అధికారుల ఇళ్లకు, స్టేషన్లకు తీసుకెళ్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని, డ్రైవర్ లైసెన్స్ రెన్యువల్ రుసుం రూ.3 నుంచి రూ.2కు తగ్గించాలని కోరింది.



కార్మికుల విజయం

తెనాలి - గుంటూరు బస్ సర్వీసులో 12 మంది డ్రైవర్లు 1938 డిసెంబర్‌లో సంఘం ఏర్పాటు చేసుకుని, రిజిస్టర్ చేయించుకున్నారు. ఆ తరువాత చీటికీ మాటికీ తీసివేయడాలు, జరిమానాలు విధించడాలు తగ్గిపోయాయి. జీతం రూ.25 నుంచి రూ.30కు పెరిగింది. నాలుగు రూపాయల బేటా, నెలకు ఒకరోజు సెలవు లభించాయి. సూపర్‌వైజర్ ఆపమన్నచోట బస్సు ఆపలేదంటూ డ్రైవర్ వాసిరెడ్డి వెంకటాద్రిని తొలగించేందుకు ప్రయత్నించగా, కాంగ్రెస్ జోక్యం చేసుకుంది. తాము విచారిస్తామని, అప్పటి వరకూ అతని జీతం నుంచి రూ.2 మినహాయించుకోవాలని చెప్పింది.

ఓవర్‌లోడ్ చేయరాదంటూ మోటారు పనివారు ఏలూరులో సంఘం ఏర్పాటుచేసుకున్నారు. ఆ తరువాత పశ్చిమ గోదావరి జిల్లా మోటారు సంఘం ఏర్పడింది. ఆ తరువాత ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ జిల్లా సంఘాలు, డివిజన్ సంఘాలు సమావేశమై రాష్ట్ర మోటారు ఫెడరేషన్ సమావేశాలు జరపాలని నిర్ణయించారు.

తూర్పుగోదావరి జిల్లా మోటారు బస్సు డ్రైవర్ల ప్రథమ మహాసభ 1938 జులై 23న రాజమండ్రిలో జరిగింది. కాంగ్రెస్ మంత్రులు అధికారంలోకి వచ్చాకా 70 సమ్మెలు జరిగాయని, 69 జయప్రదంగా పరిష్కారమయ్యాయని వక్తలు అన్నారు.

రోడ్లు త్వరగా బాగుచేయాలని, లైసెన్సు మొత్తాన్ని తగ్గించాలని, సాక్ష్యం లేకుండా కేసులు పెట్టకూడదని, పర్మిట్ విషయంలో సస్పెండ్ చేసే అధికారం కలెక్టర్‌కే ఉండాలని, వేగంగా నడుపుతున్నారని పెట్టిన కేసులు ఎత్తివేయాలని, బస్టాండ్‌లోనే కార్యాలయాలను ఏర్పాటు చేయాలని ఈ మహాసభలో తీర్మానించారు.

సింగరాయకొండ బస్ సర్వీస్‌కు చెందిన డ్రైవర్లు, కండక్టర్లు, క్లీనర్లు 40 మంది సమ్మె చేశారు. జీతాల తగ్గింపు, జీతాల్లో పక్షపాత ధోరణి, వేర్వేరు సెక్షన్లకు వర్కర్లను మార్చి ఇబ్బంది పెట్టడం తదితర అంశాలను పరిశీలించి, న్యాయం చేస్తామని మేనేజ్‌మెంట్ హామీ ఇవ్వడంతో కార్మికులు సమ్మె విరమించారు.. ఉత్తర విశాఖజిల్లా బస్సు పనివారు 1939 ఏప్రిల్ 30న శ్రీకాకుళంలో సమావేశమై సంఘాన్ని ఏర్పరిచారు.

సాంకేతిక ప్రగతి

పోరాటం ఫలితమే
ఎనిమిది పనిగంటలు
కార్పొరేట్ కామందుల
కడుపులోన మంటలు
కృత్రిమ మేథ అడుగులు
వూడుతున్న కొలువులు
సాంకేతిక ప్రగతి జ్యోతి
అట్టడుగున నీడలు

మేడ... గుడిసె

యంత్రాలను తిప్పినం
ఉత్పత్తులను పెంచినం
మా శక్తే విద్యుత్‌గా
ఫ్యాక్టరీలు నడిపినం
మేడెవడిదిరో
గుడిసెవడిదిరో..

విద్వేషం కాదు; సామరస్యం కావాలి!

సినిమాల్లో విద్వేష భావజాలం విచ్ఛిన్నతా, విధ్వంసం వైపునకు దారితీస్తుంది. సమాజ గమనం పురోగతి వైపునకు కాకుండా తిరోగమనం వైపునకు తీసుకెళ్లేలా ఉంటుంది. అన్ని భావాలను కలుపుకొని పోవటం ఒక్కటే సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది. దేశంలో మతతత్వ శక్తులు పాలనలోకి వచ్చిన తర్వాత అశాస్త్రీయ భావాలను సినిమాల ద్వారా విద్వేషంగా వ్యాప్తి చేస్తున్నాయి. అభ్యుదయ భావాలను వ్యతిరేకిస్తూ, చరిత్రను వక్రీకరిస్తూ దేశ చరిత్ర స్థానే మూఢభావాలను జొప్పిస్తున్నాయి. వ్యతిరేకించే, ప్రశ్నించే వారినీ, అభ్యుదయకాముకులపై దేశద్రోహులుగా ముద్రవేస్తోంది. టాలీవుడ్‌లో ఇటీవల కాలంలో వచ్చిన హరి హర వీరమల్లు, అఖండ 2 సినిమాలు ఆ కోవకు చెందుతాయి. సనాతన ధర్మం పేరుతో చరిత్రను వక్రీకరించటంతోపాటుగా ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టేలా ఆయా సినిమాల్లో డైలాగులు సాగుతాయి. హిందూత్వ భావజాలాన్ని పెంచే సినిమాలకే ప్రాధాన్యత ఇస్తుండటంతో దేశవ్యాప్తంగా ఈ తరహా కంటెంట్‌తో సినిమాలు వస్తున్నాయి. బిజెపి అనుకూల ప్రచారాన్ని చేయటానికి హిందీతోపాటుగా తెలుగులోనూ కొందరు నిర్మాతలు, దర్శకులు తహతహలాడుతున్నారు. 'స్వతంత్ర వీర సావర్కర్', 'జెఎన్‌యు', 'గోద్రా', 'ఆర్టికల్ 370', 'మై అటల్ హూన్', 'బెంగాల్ 1947' వంటివి తెర మీదికి వచ్చాయి. తెలంగాణా బిజెపి నాయకుడి నిర్మాణంలో 'రజాకార్' అనే సినిమా ఈ తరహాలోనే సాగింది. 2022లో రూపొందించిన 'కాశ్మీర్ ఫైల్స్' చిత్రం అనేక భాషల్లోకి డబ్ అయ్యింది. పూర్తి అబద్ధాలతో 'కేరళ స్టోరీ'ని దర్శక నిర్మాతలు తెరకెక్కించారు. కాశ్మీర్‌ఫైల్స్, కేరళ స్టోరీ ఎలాంటి ఆదరణకు నోచుకోక హిందీ రాష్ట్రాల్లోనూ పరాభవాన్ని చూశాయి. గొప్ప వీరుడిగా సావర్కర్‌ని కీర్తిస్తూ, అతడి జీవిత చరిత్ర ఆధారంగా తీసిన 'స్వతంత్ర వీర్ సావర్కర్' సినిమా కూడా ఆదరణకు నోచుకోలేదు. స్వాతంత్య్ర సమరంలో పాల్గొనని బిజెపి సైద్ధాంతిక సంస్థ ఆర్ఎస్ఎస్. ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జెఎన్‌యు) విశ్వవిద్యాలయాన్ని అభాసుపాలు చేయటానికి వచ్చిన సినిమా 'జెఎన్‌యు - జహంగీర్ నేషనల్ యూనివర్సిటీ'. బిజెపితో చాలా దగ్గర సంబంధాలు ఉన్న వ్యాపార సంస్థ మహాకాల్ మూవీస్ ప్రయివేటు లిమిటెడ్ దీనిని నిర్మించింది. మాదక ద్రవ్యాల సరఫరా ఆరోపణలు ఎదుర్కొంటూ, బిజెపికి అనుకూలంగా సందీప్ సింగ్ 'మై అటల్ హూన్' సినిమా తీశాడు. గతంలో 'పిఎం మోడీ' పేరుతో ఆయనే నిర్మాతగా సినిమా తీశారు. 'గోద్రా' సినిమాలో నటించిన కనోడియా గతంలో బిజెపి ఎమ్మెల్యే. బిజెపికి గట్టి మద్దతుగా నిలిచే నిర్మాణ సంస్థే ఈ సినిమాను నిర్మించింది. దేశ విభజన సమయంలో బెంగాల్‌లో జరిగిన హింసపై రూపొందించిన సినిమా 'బెంగాల్ 1947'. ఆ సందర్భంలో మతోన్మాదులు రాజేసిన గొడవల్లో ఎన్నో హిందూ, ముస్లిం కుటుంబాలు బలయ్యాయి. గాంధీ స్వాతంత్య్ర సంబరాల్లో కూడా పాల్గొనకుండా బెంగాల్‌లో ఆ కల్లోలిత ప్రాంతాల్లో పర్యటిస్తూ, సామరస్యం కోసం ప్రయత్నం చేశాడు. ఈ సినిమాలో ఈ చారిత్రిక వాస్తవాలకు చోటివ్వలేదు. ముస్లిములు మొత్తం హిందువులకు శత్రువులు అన్నట్టుగా అవాస్తవాలు తెరకెక్కించారు.

తెలంగాణా బిజెపి నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి పూర్తి అసత్యాలతో 'రజాకార్' చిత్రాన్ని రూపొందించాడు. తమకు అనుకూలమైన సినిమాలు అయినప్పుడు సాక్షాత్తూ ప్రధాని మోడీ కూడా బహిరంగ వేదికల మీద నుంచి ఆ సినిమాలను చూడాల్సిందిగా ప్రజలకు పిలుపునివ్వడం అలవాటుగా మారిపోయింది. 'కాశ్మీర్ ఫైల్స్', 'కేరళ స్టోరీ', 'ఆర్టికల్ 370' వంటి వివాదాస్పద సినిమాలకు మోడీ ప్రచారం కల్పించారు. ఈ సినిమా కథల వెనుక ఉన్న కథ ప్రజలకు అర్థం అవుతోంది. చరిత్రను వక్రీకరించటం, విద్వేషాన్ని పెంచటం, మతం పేరిట యువతీ యువకుల్లో ఉన్మాదం ఎక్కించటం ఈ సినిమాల అజెండా. ప్రధాని నరేంద్రమోదీ బయోపిక్‌ను 'మా వందే' పేరుతో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తుండటం ఇదే కోవకే చెందుతుంది. టాలీవుడ్‌లో ఇదే తరహాలో వచ్చిన పవన్‌కళ్యాణ్ హరిహర వీరమల్లు బాక్సాఫీసు వద్ద పూర్తిగా బోల్తాపడింది. బాలకృష్ణ సినిమా అఖండ 2 ఓ మోస్తరు స్థాయిలో నడుస్తోంది. కేరళ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ప్రదర్శనకు వచ్చిన 19 సినిమాలపై నిషేధం విధించి, కేంద్ర బిజెపి సర్కారు తన అక్కసును, నిరంకుశత్వాన్ని

మరోసారి చాటుకున్న విషయం తెలిసిందే.

మతసామరస్యమే...

అల్లర్లు, మారణహోమాలతో దేశం అల్లకల్లోలంగా మారిన వేళ మత సామరస్యం వంటి అంశాలు తెరకెక్కించిన సాహస దర్శకులు ఉన్నారు. మూస ధోరణికి భిన్నంగా మణిరత్నం 'బొంబాయి' సినిమా తీశారు. అందమైన ప్రేమకథతో పాటు ఆనాటి సామాజిక పరిస్థితులకు తగ్గట్టుగా సినిమా కథ సాగుతుంది. 1995 మార్చి 10న ఈ సినిమా విడుదలైంది. 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత ఘటనను సినిమా కథలో జోడించారు. మతసామరస్యం ప్రతిబింబించే ఎన్నో సంఘటనల సమాహారంగా చిత్రం సాగుతుంది. దేశ ప్రజల్లో గొప్ప మతసామరస్యాన్ని ప్రజ్వలింపజేసిన చిత్రంగా 'బొంబాయి' ఎప్పటికీ నిలిచిపోతుంది. మత సామరస్యం చాలా సున్నితమైన అంశం. భావోద్వేగాల భరితం. 'నిప్పులాంటి మనిషి'లో హిందూ, ముస్లిం పాత్రల్లో సీనియర్ ఎన్‌టిఆర్, కైకాల సత్యనారాయణ నటించారు. వారి స్నేహానికి చిహ్నంగా 'స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం..' అంటూ సాగే పాట అప్పట్లో పెద్ద హిట్ సాంగ్‌గా నిలిచింది. తెలుగు సినిమా చరిత్రలో అటువంటి మతసామరస్య పాటలు అనేకం. అలాగే హిందూ, ముస్లిం యువతీ యువకుల మధ్య ప్రేమ చిగురించడం, రెండు వేరు వేరు మతాల యువకులు, యువతుల మధ్య స్నేహం, తమ మతం కాకపోయినా క్లిష్ట పరిస్థితిల్లో ఉన్న ఇతర మతాల కుటుంబాలను, పిల్లలను అక్కున చేర్చుకోవడం, మతాలతో సంబంధం లేకుండా మేమంతా ఒక్కటే అంటూ భిన్న మతాల వారంతా కలిసికట్టుగా ఉండడం వంటి సన్నివేశాలు 'ముఠా మేస్త్రీ', 'స్టాలిన్', 'సంపంగి', 'మళ్లీ మళ్లీ రాని రోజు' వంటి అనేక సినిమాల్లో కనిపిస్తాయి. మతం కంటే మానవత్వం ముఖ్యమని చాటిచెప్పిన సినిమాలు కూడా చాలానే ఉన్నాయి. హిందూ, ముస్లిం ఐక్యతను సూచిస్తూ టైటిల్స్ పెట్టడం కూడా అప్పుడప్పుడూ కనపడుతుంది. సాయికుమార్ నటించిన 'ఈశ్వర్ అల్లా'; కృష్ణ, రజినీకాంత్, చంద్రమోహన్ నటించిన 'రామ్ రహీమ్ రాబర్ట్', రవితేజ నటించిన 'అమర్ అక్బర్ ఆంటోని' వంటి చిత్రాలు ఆ కోవలోకి వస్తాయి. మతం కంటే ముందు మనమంతా మనుషులమని చాటిచెప్పే ఈ తరహా సినిమాలు ఇప్పుడు మచ్చుకు ఒక్కటీ కనిపించడం లేదు. దేశంలో ఎక్కడో ఓ చోట అల్లర్లు, ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. ఆ ప్రభావం దేశ ప్రజలందరి మధ్య చిచ్చుపెడుతోంది. చాపకింద నీరులా వ్యాపిస్తున్న ఈ ధోరణిలో మార్పు రావాలంటే సినిమా రచయితలు, దర్శకులు తమ కలాలకు పదును పెట్టాలి. దేశ ప్రజల ఐక్యతకు చిహ్నంగా వెండితెరపై మళ్లీ మత సామరస్య చిత్రాలను తెరకెక్కించాలి.

కుర్రాళ్లు చతికిల

• 191 పరుగుల తేడాతో ఓటమి
• టైటిల్ సొంతం చేసుకున్న పాకిస్తాన్
అండర్-19 ఆసియా కప్ 2025

దుబాయ్ : యువ భారత్ తడబడింది. అజేయ జోరుతో అంతిమ పోరుకు చేరుకున్న భారత కుర్రాళ్లు టైటిల్ పోరులో నిరుత్సాహపరిచారు. ఆదివారం దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో జరిగిన అండర్-19 ఆసియా కప్ (వన్డే) ఫైనల్లో భారత్ 191 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. తొలుత బ్యాట్‌తో, ఆ తర్వాత బంతితో రాణించిన పాకిస్తాన్ కుర్రాళ్లు ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకున్నారు. ఫైనల్లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 347 పరుగులు చేసింది. ఓపెనర్ సమీర్ మిన్హాస్ (171, 113 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్సులు) భారీ సెంచరీతో చెలరేగాడు. అహ్మద్ హుస్సేన్ (56, 72 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) అర్థ సెంచరీతో రాణించాడు. ఓ ఎండ్‌లో సమీర్ మిన్హాస్ కదం తొక్కటంతో ఏ దశలోనూ పాకిస్తాన్ ఇన్నింగ్స్ నెమ్మదించలేదు. భారత బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్ (3/83) మూడు వికెట్లు పడగొట్టినా.. యూత్ వన్డేల్లో అత్యధిక పరుగులు ఇచ్చిన భారత బౌలర్‌గా నిలిచాడు. హెనిల్ పటేల్ (2/62), ఖిలాన్ పటేల్ (2/44) రెండేసి వికెట్లు పడగొట్టినా పాక్ బ్యాటర్లను కట్టడి చేయటంలో ఇతర బౌలర్లు విఫలం అయ్యారు. బౌండరీల రూపంలోనే ఏకంగా 122 పరుగులు పిండుకున్న సమీర్ మిన్హాస్.. పాకిస్తాన్‌కు భారీ స్కోరు అందించాడు. టైటిల్ వేటలో రికార్డు ఛేదనకు దిగిన యువ భారత్ దారుణంగా తడబడింది. వైభవ్ సూర్యవంశీ (26), ఆయుశ్ మాత్రె (2), ఆరోన్ జార్జ్ (16), విహాన్ మల్హోత్ర (7), వేదాంత్ త్రివేది (9), అభిజ్ఞాన్ (13), కనిష్క్ చౌహాన్ (9) తేలిపోయారు. 68 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన యువ భారత్ మళ్లీ కోలుకోలేదు. పాకిస్తాన్ బౌలర్లలో అలీ రెజా (4/42), మహ్మద్ సయ్యమ్ (2/38), అబ్దుల్ సుభాన్ (2/29), హుజిఫా అషాన్ (2/12) వికెట్ల వేటలో ఆకట్టుకున్నారు. శతకంతో మెరిసిన సమీర్ మిన్హాస్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. పాకిస్తాన్ అండర్-19 యూత్ వన్డే ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలిచింది.

యాషెస్ ఆసీస్‌దే!

మూడో టెస్టులో 82 పరుగులతో గెలుపు
3-0తో సిరీస్ విజయం సొంతం

ఆడిలైడ్ (ఆస్ట్రేలియా) : ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా సొంతం చేసుకుంది. ఐదు టెస్టుల సిరీస్‌లో మరో రెండు మ్యాచ్‌లు ఉండగానే 3-0తో యాషెస్ సిరీస్ ట్రోఫీని గెల్చుకుంది. ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన ఆడిలైడ్ టెస్టులో ఆతిథ్య ఆస్ట్రేలియా 82 పరుగుల తేడాతో గెలుపొందింది. 435 పరుగుల భారీ ఛేదనలో ఇంగ్లాండ్ 102.5 ఓవర్లలో 352 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ జాక్ క్రాలీ (85, 151 బంతుల్లో 8 ఫోర్లు), జెమీ స్మిత్ (60, 83 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులు) అర్థ సెంచరీలు సహా విల్ జాక్స్ (47), జో రూట్ (39), బ్రైడన్ కార్స్ (39), హ్యారీ బ్రూక్ (30) మెరిసినా.. ఇంగ్లాండ్ ఓటమి నుంచి తప్పించుకోలేదు. బెన్ డకెట్ (4), ఒలీ పోప్ (17), బెన్ స్టోక్స్ (5) నిరాశపరిచారు. ఐదు రోజు లంచ్ తర్వాత ఇంగ్లాండ్ కథ ముగియగా ఆస్ట్రేలియా సిరీస్ సంబురాల్లో మునిగింది. అలెక్స్ కేరీ (106), ఉస్మాన్ ఖవాజా (82), మిచెల్ స్టార్క్ (54) రాణించగా తొలి ఇన్నింగ్స్‌లో 371 పరుగులు చేసిన ఆస్ట్రేలియా... రెండో ఇన్నింగ్స్‌లో 349 పరుగులు సాధించింది. ట్రావిశ్ హెడ్ (170), అలెక్స కేరీ (72) రాణించారు. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 286 పరుగు లకు ఆలౌట్ కాగా.. బెన్ స్టోక్స్ (83), జోఫ్రా ఆర్చర్ (51), హ్యారీ బ్రూక్ (45) ఆదుకున్నారు. ఆస్ట్రేలియా వికెట్ కీపర్, బ్యాటర్ అలెక్స్ కేరీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా బాక్సింగ్ డే టెస్టు 26 నుంచి మెల్‌బోర్న్‌లో జరుగుతుంది.

ఛాంపియన్ యంగ్

వరల్డ్ టూర్ ఫైనల్స్

హాంగ్జౌ (చైనా) : దక్షిణ కొరియా షట్లర్, వరల్డ్ నం.1 అన్‌సె యంగ్ చరిత్ర సృష్టించింది. బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో మహిళల సింగిల్స్ టైటిల్ పోరులో చైనా షట్లర్ వాంగ్ జి హిపై 2-13, 18-2, 21-10తో గెలుపొందిన యంగ్ సీజన్లో 11వ టైటిల్ సొంతం చేసుకుంది. ఈ విజయంతో యంగ్ ఈ ఏడాదిలో రికార్డు రూ.10 కోట్ల ప్రైజ్‌మనీ సాధించింది. ఓ సీజన్‌లో జపాన్ దిగ్గజం కెంటో మెమోట 11 టైటిల్స్ రికార్డును యంగ్ సమం చేసింది. పురుషుల సింగిల్స్‌లో క్రిస్టో పొపొవ్ (ఫ్రాన్స్) 21-19, 21-9తో షి యుకి (చైనా)పై గెలుపొంది విజేతగా నిలిచాడు.



వెలువడినది
విజయనగరం జిల్లా అమరవీరుల చరిత్ర
రూ. 275/-

ఉత్తరాంధ్రలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు రావడంలో ఆశ్చర్యం లేదు. 19వ శతాబ్దంలోనే గిరిజన తిరుగుబాట్లు ప్రారంభమయ్యాయి. స్వాతంత్ర్యానంతరం కమ్యూనిస్టుల నాయకత్వాన శ్రీకాకుళం గిరిజన ప్రాంతాలలో జరిగిన పోరాటాలు ఈ నాటికీ ఉత్తేజానిస్తాయి. ఈ పోరాటంలో ప్రాణాలర్పించిన అనేకమంది కార్యకర్తలు, నాయకుల గురించి ఈ పుస్తకంలో జూడవచ్చు.

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68